శనివారం 14-1-2023

సత్యమేవ జయతే


సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 15

సంచిక: 294




'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి '

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


పాడి పంటలతో, పశుసంపదతో, భోగభాగ్యాలతో
ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో అందరూ బాగుండాలని
నిత్యం తపించే, శ్రమించే మా నాయకునికి
సంక్రాంతి శుభాకాంక్షలు
Chevi Reddy Mohith Reddy M.S.
MPP, Tirupati Rural

శనివారం 14-1-2023


'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండగ రోజు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 15
సంచిక: 294

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ఆందోళన వద్దు.. ఆస్వాదిస్తూ తినండి...

రకరకాల వంటకాల ఘుమఘుమలు ఇల్లంతా పరుచుకోకపోతే పండుగ పరిపూర్ణం కాదని భావించని వారు ఉండరు. జీవితంలో జిహ్వకు ఉన్న ప్రాధాన్యం ఏమిటో తెలిసొచ్చేది సరిగ్గా ఇప్పుడే. మరిప్పుడు తెలుగువారికి ముఖ్యమైన సంక్రాంతి పండగ వచ్చేసింది. ఇవ్వాళ భోగి. పండగని పురస్కరించుకుని అరిసెలు, జంతికలు, బూరెలు, గారెలు వంటి పిండివంటలను ఇరుగు పొరుగుతో కలిసి పెద్ద ఎత్తున చేసుకుని పరస్పరం పంచుకోవడం సర్వసాధారణం.

ఇల్లలకగానే పండగ కాదని వెనకటి సామెత. అలాగే పండగ వచ్చిందంటే రకరకాల పిండివంటలు వండుకోవడం పరిపాటి. అయితే నలభైలు కూడా పూర్తిగా నిండక ముందే బీపీ, షుగర్, కొలెస్టరాల్ వంటి వాటితో బాధపడుతున్న వారు జిహ్వను చంపుకోలేక నచ్చిన వాటన్నిటినీ ఆరగించేస్తే, ఆ తర్వాత ఎదురు కాబోయే పరిణామాలకు పెద్ద మొత్తంలో హాస్పిటల్ బిల్లు, అది చూసి గుండె గుభిల్లు అనడం ఖాయం. అలాగని పండగ పూట కూడా పథ్యపు తిండి తిననక్కరలేదు. కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే బీపీ, షుగర్, కొలెస్టరాల్, హార్ట్ పేషంట్లు కూడా తీపిలోని మాధుర్యాన్ని, కారంలోని కరుకుదనాన్ని ఆస్వాదించవచ్చు.

ఎక్కువ వైవిధ్యం... తక్కువ పరిమాణం

అరిసెలు, బూరెలు, గారెలు, సకినాలు, కజ్జికాయలు...ఇంకా మరెన్నో ఇష్టమైన వంటకాలను చేస్తే నియంత్రించుకోవడం కష్టం. కాబట్టి వీలున్నంత వరకు తక్కువ పరిమాణంలో వండుకోవడం మంచిది. పిండి వంటల్ని పండుగకు ఒక్కసారే చేసుకుని కొన్నిరోజుల పాటు నిల్వ ఉంచడం సహజంగా చేస్తుంటారు. అలా ఉంచే సమయంలో వాటిని సరైన చోట, సరైన విధంగా నిల్వ చేయాలి. అలాగే కొన్ని రోజుల పాటు పాడవకుండా ఉండాలన్నా, కొంచెం ఎక్కువ పరిమాణంలో తీసుకున్నా అనారోగ్యం కలుగకుండా ఉండాలన్నా.. వండేటప్పుడు నాణ్యమైన, తాజాగా ఉన్న దినుసులనే ఉపయోగించడం ముఖ్యం. అదేవిధంగా ఇంచుమించు అన్నీ ఆయిల్ వంటకాలే ఉంటాయి కాబట్టి, సరైన నూనెలు ఉపయోగించడం తప్పనిసరి.

పిల్లల ముందు రకరకాల తినుబండారాలు ఉంచి, తినవద్దంటే ఎంత ఇబ్బంది పడతారో, మధుమేహం ఉన్నవారికి కూడా ఇంట్లో స్వీట్లు చేసినప్పుడు జిహ్వను చంపుకోలేకపోవడం అంతే మరి! ఇలాంటప్పుడు ఏమి చేయాలంటే.. అందరిలా స్వీట్లను ప్లేటులో వడ్డించుకోకూడదు. ఆ మాటకొస్తే కారాలు కూడా! ఒక్కొక్క వెరయిటీనే ఆస్వాదిస్తూ కొద్ది కొద్దిగా తీసుకోవాలి.

స్వీటు తిన్నప్పుడు దానికి తగ్గ శారీరక శ్రమ చేయడమో లేదంటే అన్నం తక్కువ తినడం ఉత్తమం. అలా కాకుండా అన్నం మామూలుగానే తినేసి, దానికితోడు స్వీట్లు కూడా లాగించేస్తే కోరి కోరి ప్రమాదాన్ని కొని తెచ్చుకున్నట్లే! పంచదార కన్న బెల్లంతో చేసినవి, బెల్లం పాకంతో కాకుండా ఆర్గానిక్ బెల్లం పొడితో తయారు చేసినవి కొంత మెరుగు.

తీపి బదులు డ్రై ఫ్రూట్స్ బెటర్: తీపి తక్కువగా తినవలసిన అవసరం ఉన్నవారు ఖర్జూర పండు, తేనెతో, డ్రైఫ్రూట్స్‌తో లడ్డూ తయారు చేసుకుని తినవచ్చు.

సాధారణ ఉప్పు కన్నా... బీపీ ఉన్న వారు సాధారణ టేబుల్ సాల్ట్ బదులు రాక్‌సాల్ట్ లేదా సైంధవ లవణం వాడటం కొంత మెరుగు.

ఇంటిలోనే పిండివంటలు చేసుకునే ఓపిక లేనివారు షాప్స్‌లో కొనుగోలు చేసే సమయంలో మొహమాట పడకుండా ఆయా పదార్థాల తయారీకి వాళ్లు వినియోగించిన నూనెల గురించి అడిగి తెలుసుకోవడం అవసరం.

ఇప్పుడు దాదాపు అన్ని ప్రధాన బ్రాండ్స్ వాళ్లు ఆరోగ్య అవగాహనను దృష్టిలో పెట్టుకుని నాణ్యతాపరంగా తాము పాటిస్తున్న ప్రమాణాలను వెల్లడిస్తున్నారు.

బీపీ ఉన్న వారు ఆహార పదార్థాలలో పులుపు తక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే పులుపు పెరిగిన కొద్దీ ఆ మేరకు ఉప్పు, కారం వేసే పాళ్లు కూడా పెరుగుతాయని గుర్తుంచుకుని మరీ చప్పిడివి తినడం కన్నా కొద్దిగా మెరుగ్గా తింటున్నామని సంతోషించాలి.

జాగ్రత్తలు పాటిస్తూ పిండివంటలు పరిమితంగా ఆస్వాదిస్తూ తగినంత వ్యాయామం కూడా చేయాలి. శరీరానికి ఒక్కసారిగా అధికంగా అందిన కేలరీలు ఖర్చయేందుకు శారీరక శ్రమ తప్పనిసరి.

చివరగా ఒక్క మాట... పండుగలు ప్రతి సంవత్సరం వస్తాయి... ఆరోగ్యం కోల్పోతే తిరిగి తెచ్చుకోవడం అంత సులభం కాదని, మితమే హితమని గుర్తుంచుకోవాలి.

పిల్లల ఎముకలు దృఢంగా ఉండాలంటే...

గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి, కండరాలను బలోపేతం చేయడానికి, ఎముకలను అభివృద్ధి చేయడానికి కాల్షియం అవసరమన్న సంగతి అందరికీ తెలుసు. పాలు, జున్ను, పెరుగుతో సహా అన్ని పాల ఉత్పత్తుల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పిల్లల ఎముకల ఎదుగుదలకి ఏం చేయాలో తెలుసుకుందాం....



తల్లిదండ్రులు.. పిల్లలు రోజుకు కనీసం 2 గ్లాసుల పాలను తాగేట్టు చూడాలి. అలాగే మీ పిల్లల ఆహారంలో బచ్చలి కూర, బెండకాయ, పాలకూర వంటి ఆకుపచ్చ కూరగాయలు ఉండేట్టు చూడండి. అలాగే రోజుకు ఒక సారైనా పెరుగును తినేట్టు చూడాలి. సోయా పాలు, సోయా పెరుగు వంటి సోయాబీన్ ఉత్పత్తుల్లో కూడా కాల్షియం పుష్కలంగా ఉంటుంది. అన్నింటికీ మించి నువ్వులలో క్యాల్షియం చాలా అధికమొత్తంలో ఉంటుంది కాబట్టి పిల్లలు రోజూ ఒక స్పూను నువ్వులు తినేలా చూస్తే చాలు...

తప్పకుండా ఉండాలండి

కాల్షియం శోషణ విటమిన్ డి సహాయపడుతుంది. దీనికే విటమిన్ డి 3 అని కూడా పేరు. మన దేశంలో విటమిన్ డికి ఎలాంటి కొదవ లేకున్నా.. చాలా మంది డి విటమిన్ లోపంతో బాధపడుతున్నారు. విటమిన్ డి సూర్యరశ్మి ద్వారా, కొన్ని రకాల ఆహారాల ద్వారా పొందవచ్చు. పిల్లల ఆహారంలో తగినంత విటమిన్ డి లేకపోతే విటమిన్ డి సప్లిమెంట్ ను తీసుకోవాలి. ఎందుకంటే విటమిన్ డి ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది.

నవజాత శిశువులకు కూడా విటమిన్ డి అవసరం. అందుకోసం వారి ఒంటికి నువ్వుల నూనె రాసి, లేలేత సూర్యకిరణాలు తగిలేలా చూస్తే సరిపోతుంది. ఆ తర్వాత మృదువుగా మర్దనా చేస్తూ స్నానం చేయించాలి.

ఈ విటమిన్లు కూడా ఉండాలి

శరీరంలో విటమిన్ కె, మెగ్నీషియం స్థాయులు ఎక్కువగా ఉంటే విటమిన్ డి సమృద్ధిగా ఉన్నట్లే. అలాగే రికెట్స్, బోలు ఎముకల వ్యాధితో సహా ఎన్నో ఎముకల సమస్యలను తగ్గించడానికి ఇవి సహాయపడతాయి. కాల్షియంతో పాటుగా ఈ విటమిన్లు కూడా పిల్లల ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి.

క్యాబేజీ, ఆకుపచ్చ మొలకలు వంటి ఆకుపచ్చ కూరగాయల్లో విటమిన్ కె, మెగ్నీషియం ఉంటాయి.

శీతలపానీయాలు వద్దే వద్దు...

పిల్లలు ఎంత మారాం చేసినా వారిని శీతల పానీయాలు తాగనివ్వకూడదు. ఎప్పుడో ఒకసారి అయితే ఫరవాలేదు కానీ తరచు శీతల పానీయాలు తాగడం పిల్లల ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. ఎందుకంటే వీటిలో సాధారణంగా కొన్ని ఫాస్ఫోరిక్ ఆమ్లాలు ఉంటాయి. ఇది శరీరం కాల్షియాన్ని గ్రహించకుండా నిరోధిస్తుంది. ఈ ఆమ్లం ఎముకల ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. కార్బోనేటెడ్ పానీయాలకు బదులుగా నారింజ రసం వంటి హెల్తీ పానీయాలను తాగించండి.

దీనివల్ల పిల్లల ఎముకలు దృఢంగా ఉంటాయి. పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల బాగుంటుంది.

■ హెల్త్ టిప్స్

కడుపు ఉబ్బరం.. అజీర్తికి

కడుపు ఉబ్బరాన్ని నివారించడంలో వ్యాయామం అతిముఖ్యమైంది. బ్రిస్క్‌వాక్ రోజు 40 నిమిషాలు ఉదయం, లేక సాయంత్రం చేయాలి. నీళ్లు బాగా తాగాలి. స్విమ్మింగ్ లేక తాడుతో గెంతడం (స్కిప్పింగ్) చేయాలి. అన్నం తిన్న వెంటనే కొద్ది దూరం ఇంట్లోనే నడవాలి. గ్యాస్ ఎక్కువ చేసే పదార్థాలు తగ్గించాలి. ముఖ్యంగా మద్యం సేవించకూడదు. మసాలా దినుసులు తగ్గించాలి. వేళకు మితంగా భోజనం చేయాలి. ఊబకాయం తగ్గించుకోవాలి.

గ్లాస్ నీటిలో కొద్దిగా అల్లం ముక్కలు వేసి ఆ నీటిని బాగా మరిగించి వేడిగా ఉండగానే తాగేయాలి. ఇలా చేయడం వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది.

అల్లం ముక్కలను దంచి రసం తీసి ఆ రసాన్ని తాగినా అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది.

చిటికెడు వాములో ఉప్పు వేసి నలిపి ఆ మిశ్రమాన్ని తిని, నీరు తాగినా చాలు.

గ్లాస్ నీళ్లలో కొన్ని సోంపు గింజలను వేసి మరిగించి.. ఆ నీటిని వడకట్టి వేడిగా ఉండగానే తాగితే ఆహారం త్వరగా జీర్ణమవుతుంది.



■ మీకు తెలుసా?

ఎసిడిటీ మందులు దీర్ఘకాలం వాడితే...

అజీర్ణం, త్రేన్పులు, ఛాతీలో మంట వంటి వాటి నుంచి తప్పించుకోవటానికి చాలా మంది ఒమెప్రాజోల్ వంటి మాత్రలు వేసుకుంటూ ఉంటారు. డాక్టర్లు సిఫారసు చేయకపోయినా సొంతంగా కొనుక్కొని వాడేవాళ్లూ లేకపోలేదు. అయితే వీటిని దీర్ఘకాలం వాడటం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దీంతో ఎముకల పటిష్ఠత తగ్గి.. తుంటి ఎముకలు విరిగే ప్రమాదం పెరుగుతోందని హెచ్చరిస్తున్నారు.

బోస్టన్‌లోని మసాచుసెట్స్ జనరల్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ హమీద్ ఖలీల్ బృందం ఇటీవల ఒక అధ్యయనం చేసింది. నెలసరి నిలిచిపోయిన 80 వేల మంది మహిళలను పరిశీలించింది. ఈ అధ్యయనంలో.. పీపీఐలు వాడేవారిలో తుంటిఎముక విరిగే ముప్పు 35 శాతం పెరిగినట్టు గుర్తించారు.

ఈ మందులను ఆపేస్తే ఎముక విరిగే ముప్పు రెండేళ్లలోనే మామూలు స్థాయికి చేరుకుంటోంది కూడా. అందువల్ల అసిడిటీ మందులు మోతాదు మించి వాడకుండా ఉండటం మంచిది.



సినిమా


నాని
కీర్తి సురేష్

దసరా పూర్తి

గోదావరి ఖని ప్రాంతంలోని సింగరేణి కోల్ మైన్స్‌లో ఉన్న ఓ గ్రామంలో జరిగే కథతో రూపొందిన చిత్రం 'దసరా'. నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కీర్తీ సురేష్ హీరోయిన్. ఈ పాన్ ఇండియా మూవీ షూటింగ్ పూర్తయింది. ఇందులో నాని, కీర్తీ సురేష్ లుక్స్ విభిన్నంగా ఉంటాయి. ''ఇప్పటికే విడుదల చేసిన లుక్స్‌కి, 'ధూమ్ ధామ్..' పాటకు అద్భుతమైన స్పందన లభించింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. మార్చి 30న చిత్రాన్ని రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. సముద్రఖని, సాయి కుమార్, జరీనా వహాబ్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి కెమెరా: సత్యన్ సూర్యన్, సంగీతం: సంతోష్ నారాయణన్.


శ్రుతీహాసన్

నేనెక్కడ ఉన్నానో తెలియదు!

''నేను ఎవర్ని మోసం చేశానో చెప్పడానికి నేనెక్కడ ఉన్నానో నాకు తెలియదు. నేనొక అనామక గూఢచారిని'' అనే వాక్యాలతో ఒక వ్యక్తి పోలీసు దుస్తుల్లో ముఖానికి ముసుగు ధరించి ఉన్న పోస్టర్‌తో విజయ్ దేవరకొండ కొత్త సినిమా ప్రకటన వెలువడింది. హీరోగా విజయ్‌కి ఇది 12వ సినిమా. కాగా, తమ సంస్థలో 'జెర్సీ' వంటి హిట్ ఇచ్చిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించనున్నారు. ''యువ సంచలనం విజయ్ దేవరకొండ, ప్రతిభ గల దర్శకుడు గౌతమ్‌తో రూపొందించే ఈ సినిమాపై భారీ అంచనాలు ఉంటాయి. ఆ అంచనాలను అధిగమించే సినిమాని ఇవ్వడానికి కృషి చేస్తాం'' అన్నారు నిర్మాతలు. ''విజయ్ దేవరకొండలోని కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తాను'' అన్నారు గౌతమ్ తిన్ననూరి. ''ఈ కథ, ప్రాజెక్ట్ గురించి విన్నప్పుడు నా గుండె లయ తప్పినట్లనిపించింది'' అన్నారు విజయ్ దేవరకొండ. త్వరలో ఈ సినిమా షూటింగ్ ఆరంభం కానుంది.


విజయ్ దేవరకొండ

మళ్లీ జోడీగా...

హీరో నితిన్, హీరోయిన్ రష్మికా మందన్నా మరోసారి జోడీగా నటించనున్నారా? అంటే అవుననే అంటున్నాయి ఫిల్మ్‌నగర్ వర్గాలు. వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్, రష్మిక జంటగా నటించిన 'భీష్మ' చిత్రం 2020 ఫిబ్రవరి 21న విడుదలై మంచి హిట్ అందుకుంది. కాగా మరోసారి 'భీష్మ' కాంబినేషన్ రిపీట్ కానుందని టాక్. 'ఛలో, భీష్మ' చిత్రాలతో వరుస హిట్లు అందుకున్న వెంకీ కుడుముల మూడో చిత్రాన్ని చిరంజీవితో తీయనున్నారనే వార్తలొచ్చాయి. అయితే ఆ ప్రాజెక్టుపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. కాగా తన తర్వాతి చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్‌లో చేయనున్నారు వెంకీ కుడుముల. ప్రస్తుతం ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో హీరో హీరోయిన్లుగా నితిన్, రష్మిక నటిస్తారని భోగట్టా. 'భీష్మ'లో వీరి జోడీకి మంచి మార్కులే పడటంతో మరోసారి రిపీట్ చేసేందుకు వెంకీ ఆసక్తి చూపుతున్నారట. ఈ ఏడాది చివర్లో ఈ సినిమా సెట్స్‌పైకి వెళుతుందని టాక్.


నితిన్


రష్మిక

మా నమ్మకం నిజమైంది

- గోపీచంద్ మలినేని



''వీరసింహారెడ్డి' చిత్రాన్ని ఒక అవకాశంగా కంటే ఒక బాధ్యతగా చూశాను. 'అఖండ' మూవీ హిట్, అన్‌స్టాపబుల్ షోతో అందరికీ కనెక్ట్ అయ్యారు బాలకృష్ణ గారు.. ఇప్పుడు అందరి హీరోల ఫ్యాన్స్ బాలయ్య బాబు అభిమానులే. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఈ సినిమా చేశాను'' అని డైరెక్టర్ గోపీచంద్ మలినేని అన్నారు. బాలకృష్ణ, శ్రుతీహాసన్ జంటగా నటించిన చిత్రం 'వీరసింహారెడ్డి'. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా గురువారం విడుదలైంది. ఈ సందర్భంగా గోపీచంద్ మలినేని మాట్లాడుతూ– ''బాలకృష్ణగారి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ 'సమరసింహా రెడ్డి, నరసింహ నాయుడు' చిత్రాల్లో ఫ్యామిలీ ఎమోషన్ ఉంటుంది. 'వీరసింహారెడ్డి'లోనూ ఉంది. ఇందులో ఉన్న సిస్టర్ సెంటిమెంట్ కనెక్ట్ అయింది. ఫస్ట్ హాఫ్ అయ్యాక ఫ్యాన్స్ అందరూ ఇరగదీశారని కాంప్లిమెంట్ ఇచ్చారు. సెకండ్ హాఫ్‌లో ఫ్యామిలీ ఎమోషన్ ఇంకా గొప్పగా కనెక్ట్ అయ్యింది.. దాంతో విజయంపై మా నమ్మకం నిజమైంది. ఈ చిత్రాన్ని ఫస్ట్ హాఫ్ బాలయ్యబాబు ఫ్యాన్ బాయ్‌గా, సెకండాఫ్ డైరెక్టర్‌గా చేశాను. రామ్–లక్ష్మణ్‌లు ఫైట్స్‌ని అద్భుతంగా డిజైన్ చేశారు. తమన్ మంచి సంగీతం ఇచ్చాడు. నా కెరీర్‌లో బెస్ట్ ప్రొడ్యూసర్స్ మైత్రీ మూవీ మేకర్స్.. వాళ్లతో సినిమాలు చేస్తూనే ఉంటాను'' అన్నారు.

అప్పుడు ఆ ఆలోచనలు లేవు

- ప్రియా భవాని

''కళ్యాణం కమనీయం' చిత్రంలో నేను చేసిన శ్రుతి పాత్రకి, నిజజీవితంలో నాకు దాదాపు 90శాతం పోలికలున్నాయి. అందుకే ఆ పాత్ర చేయడం నాకు పెద్దగా కష్టం అనిపించలేదు. తమిళ్‌లో నా మొదటి చిత్రం విడుదలప్పుడు నాకు పెద్దగా ఆలోచనలు లేవు.. కానీ తెలుగు ప్రేక్షకులు నన్ను ఎలా ఆదరిస్తారో అనే ఎగ్జయిట్‌మెంట్ ఉంది'' అని హీరోయిన్ ప్రియా భవానీశంకర్ అన్నారు. సంతోష్ శోభన్ హీరోగా అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కళ్యాణం కమనీయం'. యూవీ కాన్సెప్ట్ నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రకథానాయిక భవానీశంకర్ మాట్లాడుతూ– ''తమిళ్‌లో చాలా మంచి చిత్రాలు చేశాను. యూవీ లాంటి పెద్ద బ్యానర్‌లో తెలుగులో పరిచయం కావడం సంతోషంగా ఉంది. ఉద్యోగం లేని భర్త శివ, జాబ్‌కి వెళ్లే భార్య శ్రుతి. వారు సంతోషంగానే ఉన్నా చుట్టూ ఉన్న వాళ్ల మాటలు, అభిప్రాయాల వల్ల వారిద్దరి మధ్య మొదలైన ఒక సమస్య ఎంత దూరం వెళ్లింది? అన్నదే ఈ చిత్రకథ. శ్రుతి పాత్రలో మహిళలు తమని తాము చూసుకుంటారు. ఇక నాగచైతన్యతో 'దూత' వెబ్ సిరీస్ చేస్తున్నాను. సత్యదేవ్‌తో ఓ సినిమాలో నటించనున్నాను'' అన్నారు.



డాక్టర్‌కి చూపించుకోండి!

'శ్రుతీహాసన్ మానసిక వ్యాధితో బాధపడుతోంది. చికిత్స కూడా చేయించుకుంటోందట' అనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న ఈ వార్తలకు సోషల్ మీడియా ద్వారానే కౌంటర్ ఇచ్చారు శ్రుతి. ''నేను మానసిక సమస్యలతో ఇబ్బంది పడటం లేదు.. కేవలం వైరల్ ఫీవర్‌తో మాత్రమే బాధపడుతున్నాను. రికవర్ అవుతున్నాను కూడా. అయితే మానసిక వ్యాధి అంటూ తప్పుడు ప్రచారం చేయడం వల్ల తమ మానసిక ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలని బయట పెట్టడానికి చాలామంది భయపడుతుంటారు. కానీ నేనలా కాదు. నా విషయంలో అది జరగదు. నేను ఎప్పుడూ ఒక మానసిక నిపుణురాలిగా వ్యవహరిస్తాను. అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ నన్ను నేను సంరక్షించుకుంటుంటాను'' అని శ్రుతి పేర్కొన్నారు. ''ఒకవేళ మీరు (ఆ వార్తలు రాసిన వారిని ఉద్దేశిస్తూ..) మానసిక సమస్యలతో ఇబ్బందిపడితే డాక్టర్‌కి చూపించుకోండి'' అని పోస్ట్ చేశారు శ్రుతీహాసన్.

మాకు ఇది స్పెషల్ సంక్రాంతి! - సుష్మిత

''బాబీగారు 'వాల్తేరు వీరయ్య' కథ చెప్పినప్పుడే వీరయ్య (చిరంజీవి పాత్ర పేరు) క్యారెక్టర్‌కి ఇలాంటి కాస్ట్యూమ్స్ అయితే బాగుంటుందనుకున్నాను. నా ఆలోచన, బాబీగారి ఐడియాలు చాలావరకూ మ్యాచ్ అయ్యాయి. నాన్నగారూ సలహాలు చెప్పారు'' అన్నారు సుష్మిత కొణిదెల. చిరంజీవి, శ్రుతీహాసన్ జంటగా బాబీ కొల్లి (కెఎస్ రవీంద్ర) దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. రవితేజ కీలక పాత్ర చేశారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలైంది. ఇందులో చిరంజీవికి కాస్ట్యూమ్ డిజైనర్‌గా చేసిన ఆయన కుమార్తె సుష్మిత చెప్పిన విశేషాలు.



● బాబీగారు 'వాల్తేరు వీరయ్య' కథ చెప్పినప్పుడు వింటేజ్ చిరంజీవిగారిని చూపించాలన్నారు. అంటే.. అప్పటి 'గ్యాంగ్ లీడర్' టైమ్ అన్నమాట. ఈ సినిమాలో ఆయనది ఫిషర్ మ్యాన్ క్యారెక్టర్. సో.. కథ విన్నప్పుడే కాస్ట్యూమ్స్‌ని ఊహించేశా. నాన్నగారి సినిమాలు చూస్తూ పెరిగాను కాబట్టి వింటేజ్ లుక్‌లో చూపించడానికి పెద్దగా కష్టపడలేదు. కానీ యూత్‌కి కూడా నచ్చాలి కాబట్టి ఇప్పటి ట్రెండ్‌ని కూడా దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేశాను. ● 'రంగస్థలం'లో నా తమ్ముడు రామ్‌చరణ్‌కి నేనే డిజైన్ చేశాను. ఇప్పుడు నాన్నగారివి కూడా అలాంటి డ్రెస్సులే. కానీ చరణ్‌కంటే నాన్నగారే ఈ మాస్ కాస్ట్యూమ్స్‌లో సూపర్. అయితే చరణ్‌ని కూడా మెచ్చుకోవాలి. ఎందుకంటే తను సిటీలో పెరిగాడు. అయినప్పటికీ 'రంగస్థలం'లో ఆ కాస్ట్యూమ్స్‌లో బాగా ఒదిగిపోయాడు. నాన్నగారి అభిమానులుగా మేం మిగతా అభిమానులతో పాటు ఈలలు వేస్తూ, గోల చేస్తూ శుక్రవారం ఉదయం నాలుగు గంటలకు థియేటర్లో 'వాల్తేరు వీరయ్య' టీమ్‌తో కలిసి సినిమా చూశాం. ● ప్రస్తుతం నాన్న 'భోళా శంకర్'కి డిజైన్ చేస్తున్నాను. ఇంకా రెండు వెబ్ సిరీస్‌లపై వర్క్ చేస్తున్నాం. మేం నిర్మించిన 'శ్రీదేవి శోభన్‌బాబు' సినిమా రిలీజ్‌కి రెడీగా ఉంది. మా గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌పై నాన్నగారితో సినిమా నిర్మించాలని ఉంది. అందరి నిర్మాతలకు చెప్పినట్లే ఆయన 'మంచి కథతో రా' అన్నారు. మేం కూడా ఆ వేటలోనే ఉన్నాం.


ఈ సంక్రాంతి స్పెషల్ అంటే.. మా తమ్ముడు తండ్రి కానుండటం. ఈ సమయం కోసం ఎప్పట్నుంచో ఎదురు చూస్తున్నాం. సో.. మాకిది స్పెషల్ సంక్రాంతి. ఉపాసనది డాక్టర్స్ ఫ్యామిలీ కాబట్టి ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి? ఏం ఆహారం తీసుకోవాలి? అనేది తనకు బాగా తెలుసు. మావైపు నుంచి మేం ఆమెను వీలైనంత హ్యాపీగా ఉంచుతున్నాం. పాప అయినా, బాబు అయినా మాకు ఓకే. కానీ నాకు, శ్రీజకు ఆడపిల్లలే. ఇంట్లో గర్ల్ పవర్ ఎక్కువైంది (నవ్వుతూ). అందుకే బాబు అయితే బాగుంటుందనుకుంటున్నాను.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+4 వెల: ₹ 5.50
సంపుటి: 15
సంచిక: 294
శనివారం 14-1-2023
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసి గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.'


భారత్ శుభారంభం
ప్రపంచకప్ హాకీ టోర్నీ తొలి మ్యాచ్‌లో స్పెయిన్‌పై 2-0తో విజయం -IVలో


టెన్నిస్‌కు సానియా గుడ్‌బై
వచ్చే నెలలో రిటైర్ కానున్నట్లు భారత స్టార్ క్రీడాకారిణి ప్రకటన -IVలో


మహారాష్ట్రలో ఘోర ప్రమాదం
షిర్డీకి వెళ్తున్న ప్రైవేట్ టూరిస్టు బస్సు ట్రక్కును ఢీకొన్న ఘటనలో 10 మంది మరణించారు. 22 మందికి తీవ్ర గాయాలయ్యాయి.
వివరాలు 6లో ▸


ప్రపంచ పటంపై మన పర్యాటకం
ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ ప్రయాణం సాగించే నదీ పర్యాటక నౌక 'ఎంవీ గంగా విలాస్'ను ప్రధాని మోదీ ప్రారంభించారు.
వివరాలు 6లో ▸

ఊరూరా సంక్రాంతి
రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు.. మంచి దిగుబడులు

- సొంతూళ్లకు వస్తున్న వారితో పల్లెలు కళకళ
- పట్టణాల్లో కిటకిటలాడుతున్న షాపింగ్ మాల్స్
- రెండేళ్లుగా సంక్రాంతి కొనుగోళ్లకు కోవిడ్ దెబ్బ
- గత నెలలో భారీగా జరిగిన పెళ్లిళ్లతో కలిసొచ్చిన కొనుగోళ్లు.. ఈసారి అమ్మకాల్లో హోమ్ థియేటర్స్, ఓఎల్ఈడీ టీవీలు, మొబైల్స్‌దే హవా
- ఎలక్ట్రానిక్ వస్తువుల అమ్మకాల్లో ఈ ఏడాది 20 శాతం వృద్ధి
- టూవీలర్స్ కంటే కార్ల కొనుగోళ్లలో జోరు
- పండుగ అమ్మకాల జోరుతో జీఎస్టీ ఆదాయంలో 25 శాతం వృద్ధి అంచనా

2 లో


రాజమహేంద్రవరం వీధుల్లో గంగిరెద్దులోళ్ల సందడి

ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలి
- మరింత ప్రగతితో కూడిన మార్పు తీసుకురావాలి
- ప్రజలకు సీఎం జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు

- వివరాలు 2లో

ప్రయాణికులకు పండుగే
అదనపు చార్జీల భారం లేదు
2 లో

31 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు
- వివరాలు 6లో

రాజకీయ రాద్ధాంతమే
- జీవో 1లో ఎక్కడా నిషేధం అన్న పదం లేదు.. ర్యాలీలు, రోడ్డు షోలు వద్దని చెప్పలేదు.. రోడ్లపై బహిరంగ సభలు మాత్రమే వద్దని ఉంది
- జీవో వచ్చిన తర్వాత కూడా సినిమా సభలు, సమావేశాలు జరిగాయి
- ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- గత సర్కారు హయాంలోనూ ఈ నిబంధనలు అమలులో ఉన్నాయి
- ఎపిక్ ఫోరం ఆధ్వర్యంలో విజయవాడలో పౌర హక్కులపై సదస్సు

9 లో

ఉన్నత విద్యలో 'షేరింగ్'
2 లో

ప్రజలకు గవర్నర్ సంక్రాంతి శుభాకాంక్షలు



సాక్షి, అమరావతి: సంక్రాంతి పండుగ శుభవేళ తెలుగు లోగిళ్లలో ఆనంద సిరులు వెల్లివిరియాలని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ గవర్నర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినట్లు రాజ్‌భవన్ శుక్రవారం ప్రకటన జారీ చేసింది. భోగి మంటలు, హరి దాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, ధాన్యపు సిరులు సంక్రాంతి శోభను తీసుకువచ్చాయని పేర్కొన్నారు. సంక్రాంతి మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే తెలుగు పండుగ అని అన్నారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పర్వ దినాలను ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలన్నారు.

ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లివిరియాలి

- మరింత ప్రగతితో కూడిన మార్పు తీసుకురావాలి
- ప్రజలకు సీఎం జగన్ సంక్రాంతి శుభాకాంక్షలు



సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 'సంక్రాంతి పల్లెల పండుగ.. రైతుల పండుగ.. మన అక్కచెల్లెమ్మల పండుగ.. మొత్తంగా మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ' అని అన్నారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో సంక్రాంతి శోభను తీసుకువచ్చాయని చెప్పారు. భోగి.. సంక్రాంతి.. కనుమ పండుగలను ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం సంతోషంగా జరుపుకోవాలని అభిలషించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ మకర సంక్రాంతి మరింత ప్రగతితో కూడిన మార్పు తీసుకురావాలని, పండుగ సంబరాలతో తెలుగు లోగిళ్లలో, ప్రతి ఇంటా ఆనందాల సిరులు వెల్లి విరియాలని ఆకాంక్షించారు.

నేడు సీఎం జగన్ ఇంట సంక్రాంతి సంబరాలు

- సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహణ
- తొలుత సీఎం దంపతుల గోపూజ
- ప్రభుత్వ విప్ చెవిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు



సాక్షి, అమరావతి: ముత్యాల ముగ్గులు, మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇంట సంక్రాంతి శోభ వెల్లివిరియనుంది. రైతులు, పల్లె ప్రజలతో కలిసి ఏటా సంక్రాంతి వేడుకలు నిర్వహించుకోవడం సీఎం జగన్‌కు ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించనున్నారు. వ్యవసాయ సామగ్రి, ఎడ్ల బండ్లు, గడ్డి వాములు, పశుసంపద, కుల వృత్తుల చిత్రాలతో పల్లె వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి.. నవరత్నాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలను అందించిన నేపథ్యంలో గ్రామ సచివాలయం, వైఎస్సార్ విలేజ్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు తదితర సేవల ద్వారా గ్రామ స్వరాజ్యాన్ని సాక్షాత్కారం చేసిన తీరును కళ్లకు కట్టనున్నారు. తొలుత సీఎం వైఎస్ జగన్, భారతమ్మ దంపతులు సంప్రదాయ దుస్తుల్లో గోపూజ నిర్వహణతో శనివారం పండుగ సంబరాలు ప్రారంభమవుతాయి. ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారుడు ఆనంద్ నేతృత్వంలో 'శ్రీనివాస కల్యాణం' ప్రదర్శిస్తారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో కొమ్మా ఉయ్యాల కోన జంపాల.. పాట పాడిన గాయని ప్రకృతి రెడ్డి, అదే సినిమాలో ఎత్తర జెండా.. పాట పాడిన హారిక నారాయణ్, ప్రముఖ జానపద గాయని కనకవ్వ తదితర కళాకారులు ఈ వేడుకల్లో పాలుపంచుకోనున్నారు. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి పర్యవేక్షణలో ఈ సంబరాలు నిర్వహిస్తున్నారు.







ఏపీ పరిశ్రమల్లో జపాన్ సాంకేతికత

- అందించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు టెరి డైరెక్టర్ వెల్లడి
- రాష్ట్రంలో 6 ఎంఎస్‌ఎంఈ క్లస్టర్లలో ఇంధన సామర్థ్యంపై అధ్యయనం
- ఇంధన సామర్థ్య సాంకేతికతల అమలుకు అపార అవకాశాలు
- ఏపీని దేశానికే రోల్‌మోడల్‌గా నిలుపుతామన్న గిరీశ్ సేథి

సాక్షి, అమరావతి: ఇంధన పొదుపులో ఏపీ పరిశ్రమలకి సాంకేతికతను అందించేందుకు తాము ఆసక్తిగా ఉన్నట్లు జపాన్‌కు చెందిన ది ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (టీఈఆర్ఐ – టెరి) డైరెక్టర్ గిరీశ్ సేథి చెప్పారు. ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా–జపాన్ ఎన్విరాన్‌మెంట్ వీక్' సదస్సులో భాగంగా దేశంలో పర్యావరణ మౌలిక సదుపాయాలు, సాంకేతికతల ద్వారా రెసిలెంట్ డీ కార్బనైజ్డ్ సొసైటీ నిర్మాణం అనే అంశంపై టీఈఆర్ఐ ఈ నెల 12, 13 తేదీల్లో సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా గిరీశ్ సేథి మాట్లాడుతూ జపాన్–ఇండియా టెక్నాలజీ మ్యాచ్ మేకింగ్ (జేటీఎం)లో భాగంగా ఇంధన సామర్థ్య సాంకేతికతల్లోను ఏపీని దేశానికే రోల్‌మోడల్‌గా నిలుపుతామని హామీ ఇచ్చారు. ఇందుకోసం కేంద్ర విద్యుత్‌శాఖ నేతృత్వంలోని బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ), ఇతర శాఖలతో సంప్రదింపులు జరిపి అవసరమైన అనుమతులు తీసుకున్న అనంతరం, జపాన్ ప్రభుత్వ సహకారంతో ఏపీలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్‌ఎంఈలకు) లో–కార్బన్ సాంకేతికతలను పరిచయం చేస్తామని చెప్పారు. ఏపీ పరిశ్రమల విభాగంలో ఇంధన వినియోగం దాదాపు 18,844 మిలియన్ యూనిట్లు (ఏపీఈఆర్‌సీ టారిఫ్ ఆర్డర్ 2022–23 ప్రకారం) ఉండగా, ఇందులో డిస్కంల డేటా ప్రకారం ఎంఎస్‌ఎంఈలు ఏటా 5 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తున్నాయని తెలిపారు. దీన్లో 10 శాతం విద్యుత్తును ఆదాచేసినా, ఏడాదికి రూ.300 కోట్ల విలువైన 500 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఆదా అవుతుందని చెప్పారు. ఏపీలోని ఫిషరీస్, రిఫ్రాక్టరీ, ఫౌండ్రీ, స్పిన్నింగ్, దాల్ ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజీ వంటి ఆరు ఎంఎస్‌ఎంఈ క్లస్టర్లలో తమ సంస్థ ఇంధన సామర్థ్య అధ్యయనం చేసిందని తెలిపారు. భీమవరంలోని సీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో సుమారు 65 మిలియన్ యూనిట్లు, ఫౌండ్రీ క్లస్టర్‌లో 12 మిలియన్ యూనిట్లు, తూర్పుగోదావరిలోని రిఫ్రాక్టరీ క్లస్టర్‌లో 2,400 మెట్రిక్ టన్నుల బొగ్గుకు సమానమైన థర్మల్ ఇంధనాన్ని ఆదాచేయవచ్చని అంచనా వేశామని వివరించారు. ఈ మూడు క్లస్టర్లలోనే ఏటా 65 వేల టన్నుల కర్బన ఉద్గారాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 30 స్టేట్ డిజిగ్నేటెడ్ ఏజెన్సీలు (ఎస్డీఏలు) పాల్గొన్న ఈ సదస్సులో మన రాష్ట్రం నుంచి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఏపీఎస్ఈసీఎం)కు మాత్రమే ప్రసంగించే అవకాశం లభించింది. రాష్ట్రంలోని ఎంఎస్‌ఎంఈలకు ఎనర్జీ ఎఫిషియెన్సీ ద్వారా చేకూరే ప్రయోజనాలపై టెరి తయారుచేసిన నివేదికను జపాన్‌కు చెందిన అంతర్జాతీయ పర్యావరణ వ్యూహాలసంస్థ (ఐజీఈఎస్) డైరెక్టర్ సతోషి కోజిమా, కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణమార్పుశాఖ మాజీ ప్రత్యేక కార్యదర్శి రజనీరంజన్ రష్మీ ఆవిష్కరించి ఏపీఎస్ఈసీఎం సీఈవో ఎ.చంద్రశేఖరరెడ్డికి అందజేశారు.



టెరీ నివేదికను చంద్రశేఖరరెడ్డికి అందిస్తున్న సతోషి కోజిమా, రజనీరంజన్ రష్మీ

ప్రయాణికులకు పండుగే

- అదనపు చార్జీల భారం లేదు
- సగటున కుటుంబానికి రూ.2 వేల నుంచి రూ.4 వేలు మిగులు
- గతంలో పండుగలు, వరుస సెలవుల్లో చార్జీల బాదుడు
- పేద, మధ్య తరగతి ప్రయాణికులకు జగన్ సర్కార్ ఊరట

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: పండుగ సమయాల్లో సామాన్య, పేద, మధ్య తరగతి ప్రయాణికులకు జగన్ సర్కార్ ఊరటనిచ్చింది. గతంలోలా అదనపు చార్జీల భారం మోపుతూ జేబులు గుల్ల చేయడం లేదు. ఇది వరకు ప్రతి పండుగ సమయంలో, వరుస సెలవులప్పుడు, దాదాపు రద్దీ సమయాల్లో ప్రయాణికుల నుంచి ఏపీఎస్‌ఆర్టీసీ సాధారణ చార్జీలకు మించి 50 శాతం వరకు అదనంగా వసూలు చేసేది. దూరాన్ని బట్టి సగటున ఒక్కో కుటుంబం రెండు వేల నుంచి నాలుగు వేల రూపాయల వరకు అదనంగా చెల్లించి ప్రయాణించాల్సి వచ్చేది. 'సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేది సామాన్య, పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారే. పండుగలు, ఇతర ప్రత్యేక సందర్భాల పేరిట వారి నుంచి అదనంగా టికెట్ వసూలు చేయడం తగదు. ఈ విషయంలో సహేతుక నిర్ణయాలు తీసుకోండి' అని చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సూచనల మేరకు 3000 సర్వీసుల్లోని 1.40 లక్షల సీట్లకు సంబంధించి అదనపు చార్జీల వసూళ్ల జోలికి వెళ్లడం లేదని ఆర్టీసీ చైర్మన్ ఎ.మల్లికార్జునరెడ్డి 'సాక్షి'కి చెప్పారు. గతంలో మనుగడ కోసం అంటూ ఆర్టీసీ పక్తు వ్యాపార ధోరణిలో కార్యకలాపాలను నిర్వర్తించేది. డిమాండ్ ఆధారంగా రెగ్యులర్ చార్జీలపై 10, 20 శాతం పెంచి వసూలు చేసేది. స్పెషల్ బస్సుల్లో 50 శాతం వరకు వసూలు చేసే వారు. ఉదాహరణకు హైదరాబాద్ నుంచి విశాఖకు సూపర్ లగ్జరీ బస్సులో నలుగురు సభ్యులున్న ఓ కుటుంబానికి సాధారణ టికెట్ రూ.4,440 అవుతుంది. 50 శాతం పెంపుతో రూ.6,520 అవుతుంది. ఈ లెక్కన అదనపు భారం రూ.2,080. అమరావతి ఏసీ బస్సులో అయితే రూ.3,200 అదనపు భారం పడుతుంది. సీఎం వైఎస్ జగన్ నిర్ణయం వల్ల ఇప్పుడు ఏ బస్సులోనూ ఇలా అదనపు భారం ఉండదు. ఈ నిర్ణయం వల్ల ఆర్టీసీకి రోజుకు రూ.2 కోట్ల అదనపు ఆదాయం ఉండక పోయినా, సీఎం ఆదేశాల మేరకు ప్రజలకు మేలు కలుగుతోందని ఏపీఎస్‌ఆర్టీసీ ఎండీ సీహెచ్.ద్వారకా తిరుమలరావు తెలిపారు.

4 టికెట్లపై రూ.3,600 మిగులు



గతంలో హైదరాబాద్ నుంచి అమలాపురం రావాలంటే టికెట్ రేట్లు చూసి భయపడేవాళ్లం. ప్రయివేటు ట్రావెల్స్ వారి తరహాలో ఆర్టీసీ కూడా అదనంగా వసూలు చేసేది. గతంతో పోలిస్తే ఇప్పుడు ఒక టికెట్‌పై రూ.450 వరకు అదనపు భారం లేదు. మా కుటుంబంలో నలుగురికి రానుపోను కలిపి ఇప్పుడు రూ.3,600 అదనపు భారం తప్పినట్లే. ఇది పండుగ ఖర్చుకు కలిసి వచ్చినట్లే.

– కోడూరి సత్య మణికంఠ, ప్రయాణికుడు, అమలాపురం

ఉన్నత విద్యలో 'షేరింగ్'

- విద్యా సంస్థల మధ్య ఇచ్చిపుచ్చుకునే విధానానికి శ్రీకారం
- నాలెడ్జ్ షేరింగ్, నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్‌కి వీలుగా నిర్ణయం
- యూజీ, పీజీ, పరిశోధన కోర్సుల్లో అమలు



సాక్షి, అమరావతి: సెంట్రల్ వర్సిటీలు సహా దేశంలోని అన్ని ఉన్నత విద్యాసంస్థల్లోని వనరులను సద్వినియోగం చేయడం, సమీపంలోని ఇతర ఉన్నత విద్యాసంస్థలు కూడా వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి వీలుగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) 'షేరింగ్' విధానానికి శ్రీకారం చుట్టింది. వివిధ సదుపాయాలతో పాటు అత్యున్నత ప్రమాణాలతో కూడిన బోధన ఇతర అంశాల్లో విద్యా సంస్థల మధ్య ఇచ్చిపుచ్చుకునే ధోరణికి తెరతీసింది. నాలెడ్జ్ షేరింగ్, నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్‌కి వీలుగా టెక్నాలజీని, ఇతర వనరులను ఆయా సంస్థలు ఉమ్మడిగా వినియోగించుకునేందుకు ఈ విధానం దోహదపడనుంది. సెంట్రల్ వర్సిటీలు సహా అన్ని ఉన్నత విద్యా సంస్థలకు యూజీసీ ఆదేశాలిచ్చింది. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్–గ్రాడ్యుయేట్ కోర్సులతో పాటు పరిశోధన కోర్సుల్లోనూ దీన్ని అమలుచేయాలని సూచించింది. వనరులు లేని విద్యాసంస్థలు వాటిని ఏర్పాటు చేసుకునేందుకు అదనపు పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేకుండా దగ్గర్లోని విద్యా సంస్థల వనరులను వినియోగిస్తూ తమ విద్యార్థులను ఆయా సంస్థలు తీర్చిదిద్దడానికి ఈ విధానంతో వీలుపడుతుంది.

రెట్టింపు ఫలితాలు

ఈ విధానంవల్ల రెట్టింపు ఫలితాలు వస్తాయని యూజీసీ భావిస్తోంది. అకడమిక్ అంశాలు సహా ఏదైనా అభివృద్ధి కార్యకలాపాలను సమగ్రంగా అమలుచేయాలంటే అదనపు సదుపాయాలు అవసరమవుతుంటాయి. ఇందుకోసం ఆయా సంస్థలు అదనపు పెట్టుబడి పెట్టాలి. అలా కాకుండా.. ఇప్పటికే ఉన్న వనరులను సమర్థంగా ఉపయోగించడంవల్ల రెట్టింపు ఫలితాలు వస్తాయి. ఉన్నత విద్యాసంస్థలు పరస్పర సహకారంతో విద్యాపరమైన మౌలిక వనరులను పంచుకోవడం వల్ల విద్యార్థులకు సమానమైన విద్య అందుతుంది. ప్రస్తుతం ల్యాబ్‌లు, లైబ్రరీలు, ఇతర వనరులున్న సంస్థల్లో చదివే వారికి ఆ వనరుల ద్వారా ఉత్తమ బోధన లభిస్తుంది. కానీ, అలాంటివిలేని సంస్థల విద్యార్థులకు ఉన్నత బోధన దూరమవుతోంది. వనరులను పంచుకునేలా ఆయా సంస్థల మధ్య జరిగే ఒప్పందాలతో విద్యార్థులందరికీ మేలు చేకూరుతుంది. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్–గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ కోర్సులన్నిటికీ ఈ విధానాన్ని అమలుచేయాలని యూజీసీ సూచించింది. ఆయా విద్యాసంస్థలన్నీ తమ సంస్థలోని తరగతి గదులు, ల్యాబ్‌లు ఇతర వనరుల సమాచారాన్ని సమీపంలోని ఇతర ఉన్నత విద్యాసంస్థలన్నిటికీ తెలిసేలా వెబ్‌సైట్ ద్వారా తక్షణమే అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. వీటిని వినియోగించుకోవాలనుకునే ఇతర ఉన్నత విద్యా సంస్థల నుంచి నిర్దిష్ట వనరులకు సాధారణ కనీస ఛార్జీలు నిర్ణయించి వసూలుచేయవచ్చని సూచించింది. ఆ కనీస ఛార్జీల వివరాలూ అందుబాటులో ఉంచాలని పేర్కొంది.

సంస్థల మధ్య ఒప్పందాలు

ఇక ఉన్నత విద్యా సంస్థల్లోని వనరులను పరస్పర భాగస్వామ్యంతో వినియోగించుకునేందుకు వీలుగా ఆయా సంస్థలు ఎంఓయూ కుదుర్చుకోవాలని యూజీసీ పేర్కొంది. ఏ సమయంలో ఏ సంస్థ విద్యార్థులు వనరులు వినియోగించుకోవాలో సమగ్ర టైమ్‌టేబుల్‌ను రూపొందించి ఆ ప్రకారం కార్యక్రమాలకు కమిటీలను ఏర్పాటుచేసుకోవాల్సి ఉంటుంది. తరగతి గదులు, ల్యాబ్‌లు, ఇతర వనరులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా సంస్థలు చర్యలు చేపట్టాలని, ఏ ఒక్క తరగతి ఖాళీగా ఉండకుండా చూసుకోవాలని యూజీసీ సూచించింది.

ఈ విధానంతో విద్యార్థులకు మేలు..

తరగతి గదులు, మౌలిక సదుపాయాలు పంచుకోవడం ద్వారా విద్యార్థులకు మేలు చేకూరుతుంది. క్రీడా మైదానాలు, స్టేడియం, సమావేశ మందిరాలను కూడా అవసరాలను అనుసరించి పంచుకోవచ్చు. సైన్సేతర అంశాలకు సంబంధించిన వనరుల విషయంలో కూడా సంస్థలు పూర్తిస్థాయిలో తమ వద్ద ఉన్న అన్ని సదుపాయాలను ఇతర సంస్థలకు అందుబాటులో ఉంచాలని యూజీసీ పేర్కొంది. పరికరాలు దెబ్బతినే విషయంలోనూ వాటిని తిరిగి ఏర్పాటుచేయడంపైనా ఒప్పందంలో పేర్కొనాలి. అకడమిక్ అంశాలకు సంబంధించి ఆన్‌లైన్ లెక్చర్‌లు, వీడియోలు, లెర్నింగ్ మెటీరియల్‌లు, లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ లలోనూ ఇచ్చిపుచ్చుకోవచ్చు. విద్యార్థుల నమోదు ప్రక్రియ మొత్తం ముందుగా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ద్వారా పూర్తిచేయాలి. ఉపాధ్యాయుల శిక్షణ, ఫ్యాకల్టీ అభివృద్ధి కార్యక్రమాలు కూడా నిర్వహించవచ్చు.

ఖర్చులపై ముందుగానే ప్రణాళిక

వనరులను పంచుకోవడానికి ముందు వ్యయ విశ్లేషణ, ఖర్చును నిర్ణయించే పద్ధతులపై ప్రణాళిక రూపొందించుకోవాలి. లాభనష్టాలకు తావులేని రీతిలో వనరుల వినియోగంపై ఛార్జీలు వసూలు చేయాలి. ప్రయోగాల వినియోగం ఆధారంగా, నిర్వహణ వ్యయం ప్రకారం పరికరాలు ఛార్జీలు నిర్ణయించాలి. ఉన్నత విద్యాసంస్థల మధ్యే కాకుండా కాలేజీలు, పరిశ్రమల మధ్య కూడా ఒప్పందాలు చేసుకోవాలని యూజీసీ సూచించింది.

యూజీసీ పేర్కొన్న ఇతర సూచనలివే..

- ఆయా విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీచేయాలి.
- తరగతి గది బోధకులు, ల్యాబ్ అసిస్టెంట్‌లు, సెక్యూరిటీ సిబ్బందికి అదనపు చెల్లింపులతో పాటు నిర్వహణ ఖర్చులలో ఆయా సంస్థలు భాగస్వామ్యం కోసం రూపొందించిన ఫార్ములాను అనుసరించాలి.
- ఒకే నగరం, పట్టణం లేదా సమీప ప్రాంతాల్లో ఉండే ఉన్నత విద్యాసంస్థల మధ్య ఈ పరస్పర సహకారం ఉండాలి.
- పరిశోధన స్థాయిలో వనరుల భాగస్వామ్యం అనేది ఆయా పరిశోధకుల స్థాయిలో ఉండాలి. పీజీ స్థాయిలో వనరుల షేరింగ్ విభాగాల వారీగా లేదా సంస్థాగత స్థాయిలో ఉండొచ్చు.
- అదే యూజీ స్థాయిలో వనరుల భాగస్వామ్యం సంస్థల మధ్యే ఉండాలి.
- సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సదుపాయం వంటి హైఎండ్ పరికరాల భాగస్వామ్యంలో లాభ నష్టాలు లేని విధంగా ఒప్పందాలు ఉండాలి.
- లైబ్రరీ, రీడింగ్ హాళ్ల ఆవరణ స్థలాలు తదితర వనరులనూ ఇదేరకంగా వినియోగించుకోవాలి.
- ఇ–బుక్స్, డేటాబేస్‌లు, ఆన్‌లైన్ వనరుల భాగస్వామ్యంలో కాపీరైట్ ఉల్లంఘనలకు తావులేకుండా, గోప్యతకు భంగం కలగని రీతిలో వ్యవహారాలు నడిచేలా సంస్థలు జాగ్రత్తలు తీసుకోవాలి. ఈ విషయంలో యాంటీ–ప్లాజియరిజం సాఫ్ట్‌వేర్‌తో సహా ఎలక్ట్రానిక్ వనరులను వినియోగించాలి.

సంక్రాంతి రైళ్లన్నీ రష్..!

- విజయవాడ రైల్వేస్టేషన్ కిటకిట

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుంచి సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులతో రైళ్లన్నీ రద్దీగా నడుస్తున్నాయి. ఇప్పటికే రెగ్యులర్ రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ భారీగా ఉంది. పండుగ రద్దీని దృష్టిలో పెట్టుకుని విజయవాడ మీదుగా వివిధ ప్రాంతాలకు 350కి పైగా ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే నడుపుతోంది. సికింద్రాబాద్ నుంచి విజయవాడ మీదుగా విశాఖపట్నం, భీమవరం, కాకినాడ టౌన్, తిరుపతి, మచిలీపట్నం, నర్సాపూర్ తదితర ముఖ్య ప్రాంతాలకు ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. రెగ్యులర్, ప్రత్యేక రైళ్లలో వచ్చి, వెళ్లే ప్రయాణికులతో విజయవాడ రైల్వేస్టేషన్‌లోని అన్ని ప్లాట్‌ఫాంలు కిటకిటలాడుతున్నాయి.



పట్నం... పల్లెబాట..

హైవే కార్ల బాట

సంక్రాంతి నేపథ్యంలో పట్టణ జనమంతా పల్లెలకు పయనమయ్యారు. హైదరాబాద్–విజయవాడ హైవేపై విపరీతమైన రద్దీ నెలకొంది. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి టోల్‌ప్లాజా వద్ద నిమిషం కూడా ఆగకుండా వెళ్తున్న వాహనాలతో హైవే ఎక్కడా ఖాళీ లేకుండా గొలుసు మాదిరిగా మారింది. – చౌటుప్పల్

ఊరూరా సంక్రాంతి

ఎక్కడెక్కడి నుంచో సొంతూళ్లకు విచ్చేస్తున్న ప్రజలు.. ధాన్య లక్ష్మి కరుణించడంతో ఆనందంలో అన్నదాతలు.. క్రయవిక్రయాలతో జోష్ నింపుకున్న వ్యాపారులు.. కొత్త దుస్తుల కొనుగోళ్లలో అక్క చెల్లెమ్మలు తలమునకలు.. కేరింతలు కొట్టేందుకు పందేల ఏర్పాట్లలో అన్నదమ్ములు.. రంగ వల్లులు, భోగి మంటలు.. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు.. గాలి పటాల సందళ్లు, బల ప్రదర్శనలు.. ఈ సన్నివేశాలను ఆనందంగా వీక్షించాలని పరితపిస్తున్న అవ్వాతాతలు.. వెరసి మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి సందడి ఊరూరా కనిపిస్తోంది. కొత్త దుస్తులు, కొత్త వస్తువులు, కొత్త బైక్‌లు, కొత్త కార్లు.. ఇలా కనీసం ఏదో ఒక్క దాంతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరుస్తోంది. సంక్రాంతి లక్ష్మికి సంబరాలతో స్వాగతం పలికేందుకు తెలుగు లోగిళ్లు సిద్ధమయ్యాయి.



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో సంక్రాంతి కళ ఉట్టిపడుతోంది. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండటంతో అన్నదాతల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. వివిధ రాష్ట్రాలు, పట్టణాల నుంచి సొంతూళ్ల బాట పట్టే వారితో బస్సులు, రైళ్లు, విమానాలు కిటకిటలాడుతున్నాయి. సొంత వాహనాలతో వచ్చే ప్రయాణికులతో టోల్‌గేట్ల వద్ద వాహనాలు బారులు తీరాయి. కొత్త దుస్తులు, కొత్త వస్తువుల కొనుగోలుదారులతో అన్ని షాపులు కళకళలాడుతున్నాయి. నూతన వస్త్రాల దగ్గర నుంచి కార్లు, బంగారం వరకు ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారు కొనుగోళ్లు చేస్తుండటంతో రెండేళ్ల తర్వాత మళ్లీ సంతోషకర వాతావరణం కనిపిస్తోందని వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లుగా కోవిడ్ వల్ల పండుగ వ్యాపారాలు అనుకున్నంతగా సాగలేదని, ఈ ఏడాది మంచి వాతావరణం ఉండటంతో వ్యాపారం పెంచుకోవడానికి వ్యాపార సంస్థలు పలు ఆఫర్లు, ప్రకటనలతో ఆకర్షిస్తున్నాయి. ముగ్గులు, వివిధ క్రీడా పోటీలు, బొమ్మల కొలువులతో గ్రామీణ ప్రాంతాల్లో సందడి నెలకొంది. కొన్ని చోట్ల పూర్వ విద్యార్థులంతా సమావేశాలు ఏర్పాటు చేసుకుని, నాటి రోజులను గుర్తు చేసుకుంటున్నారు. కోనసీమ గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా జరిగే ప్రభల తీర్థాలు, సంప్రదాయ కోడి పందాలను చూడటానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాలకు క్యూ కడుతున్నారు.

హోమ్ థియేటర్స్‌కు మంచి డిమాండ్

ఈ సారి సంక్రాంతి అమ్మకాల్లో ఎలక్ట్రానిక్స్ ఉపకరణాలదే అగ్రస్థానంగా ఉంది. ఎలక్ట్రానిక్ ఉపకరణాల అమ్మకాలు కోవిడ్ పూర్వ స్థాయిని అధిగమించాయని, గతేడాదితో పోలిస్తే సంక్రాంతి అమ్మకాల్లో 20 శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది అమ్ముడవుతున్న వాటిలో అత్యధికంగా మొబైల్ ఫోన్లు, ఓఎల్ఈడీ టీవీలు, రిఫ్రిజరేటర్లు, వాషింగ్ మెషీన్లు ఉన్నాయని చెబుతున్నారు. ఈ ఏడాది హోమ్ థియేటర్స్‌కు డిమాండ్ అధికంగా ఉందని సోనోవిజన్ మేనేజింగ్ పార్ట్‌నర్ పొట్లూరి భాస్కర మూర్తి 'సాక్షి'కి తెలిపారు. హోమ్ థియేటర్స్ ధరలు రూ.80,000 నుంచి రూ.8 లక్షల వరకు ఉన్నా, అత్యధికంగా హైఎండ్ స్థాయి వాటికే డిమాండ్ ఉందని తెలిపారు.

రెండు నెలల నుంచి వృద్ధి

గత రెండు నెలల నుంచి రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకున్న విషయాన్ని జీఎస్టీ వసూళ్లు స్పష్టం చేస్తున్నాయి. 2021 డిసెంబర్ నెలలో రాష్ట్ర జీఎస్టీ వసూళ్లు రూ.1,732 కోట్లు ఉండగా, అది 2022 డిసెంబర్ నాటికి రూ.2,400 కోట్లకు చేరింది. గతేడాది సంక్రాతి నెల అయిన జనవరిలో జీఎస్టీ వసూళ్లు రూ.2,000 కోట్లుగా నమోదయ్యాయని, ఈ ఏడాది ఈ సంఖ్య రూ.2,500 కోట్లు దాటుతుందని అంచనా వేస్తున్నట్లు వాణిజ్య పన్నుల శాఖ అధికారులు చెప్పారు. మొత్తం మీద గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపాల్లో 25 శాతంకుపైగా వృద్ధి నమోదవుతుందని అంచనా వేస్తున్నామన్నారు.

కొత్త అల్లుళ్లపై ఆశలు

రాష్ట్రంలో ద్విచక్ర వాహన అమ్మకందారులు ఈ సారి కొత్త అల్లుళ్లపై భారీ గానే ఆశలు పెట్టుకున్నారు. రెండేళ్ల విరామం తర్వాత ద్విచక్ర వాహన అమ్మకాల్లో పురోగతి నమోదవుతుందన్న ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు. గత నవంబర్, డిసెంబర్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్థాయిలో పెళ్లిళ్లు జరగడంతో వాహన విక్రయాలు పెరుగుతాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. ద్విచక్ర వాహన అమ్మకాలపై కోవిడ్ తీవ్ర ప్రభావాన్ని చూపింది. కోవిడ్‌కు ముందు ప్రతి నెలా దేశ వ్యాప్తంగా సగటున 18 లక్షల వాహనాలు అమ్ముడవుతుంటే కోవిడ్ సమయంలో అది 9 లక్షలకు పడిపోయిందని, ఇప్పుడు కొద్దిగా కోలుకుని 12 లక్షల స్థాయికి చేరుకుందని కుశలవ డైరెక్టర్ బి.వెంకట రెడ్డి పేర్కొన్నారు. కానీ దీనికి భిన్నంగా కార్ల అమ్మకాలు కోవిడ్ ముందు కంటే పెరిగాయన్నారు. కోవిడ్‌కు ముందు ప్రతి నెలా దేశ వ్యాప్తంగా 2.7 లక్షల కార్లు విక్రయం అవుతుంటే అది ఇప్పుడు 3.4 లక్షలకు చేరినట్లు తెలిపారు. గతేడాది సంక్రాంతి సీజన్‌లో 4 జిల్లాలు పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కలిపి 250 వరకు వాహనాలను విక్రయించామని, ఈ ఏడాది ఈ సంఖ్య 300 దాటుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కానీ ద్విచక్ర వాహనాల విక్రయాల్లో మాత్రం ఈ స్థాయి వృద్ధి రేటు కనిపించడం లేదన్నారు. గతేడాది సంక్రాంతి మూడు రోజుల్లో కృష్ణా జిల్లాలో 500 ద్విచక్ర వాహనాలను విక్రయించామని, ఈ ఏడాది కూడా ఇదే స్థాయిలో అమ్మకాలు ఉంటాయని అంచనా వేస్తున్నట్లు వరుణ్ బజాజ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

క్లుప్తంగా...

భృంగి వాహనంపై మల్లికార్జునుడు



స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

శ్రీశైలం టెంపుల్: ఇల కైలాసమైన శ్రీశైల మహా క్షేత్రంలో మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శుక్రవారం భ్రమరాంబ సమేత మల్లికార్జునుడు భృంగి వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం నందిమండపం, అక్కడి నుంచి బయలుదేరి వీరభద్రస్వామి ఆలయం వరకు గ్రామోత్సవం కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమాల్లో శ్రీశైల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్.లవన్న దంపతులు, ఏఈవో హరిదాసు పాల్గొన్నారు. మూడవ రోజు శనివారం స్వామి, అమ్మవార్లు రావణ వాహన సేవలో భక్తులకు దర్శనమిస్తారు. ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక భోగిపండ్ల కార్యక్రమం నిర్వహిస్తారు.

8 మంది అంతర్జాతీయ 'ఎర్ర' స్మగ్లర్ల అరెస్టు

- రూ.10 లక్షల విలువ చేసే ఎర్రచందనం స్వాధీనం
- నగరి డీఎస్పీ రవికుమార్



ఎర్రచందనం దొంగలతో డీఎస్పీ రవికుమార్

కార్వేటినగరం(చిత్తూరు జిల్లా): రూ.10 లక్షల విలువజేసే ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, 8 మంది అంతర్జాతీయ స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు నగరి డీఎస్పీ రవికుమార్ వెల్లడించారు. శుక్రవారం సీఐ కార్యాలయం ఆవరణలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట మండలం చింతలరాజుపల్లి గ్రామానికి చెందిన జీ శివశంకర్, మడమపల్లి గ్రామానికి చెందిన వినోద్‌కుమార్, తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లా ముట్టల్ గ్రామానికి చెందిన చిన్నదొరై, తిరువణ్ణామలై జిల్లా కీల్‌నగర్ గ్రామానికి చెందిన ధరణి, విల్లుపురం జిల్లా ఇంద్రానగర్ గ్రామానికి చెందిన గాన్డిబన్, సేలం జిల్లా వేపుడి పాలకాడి గ్రామానికి చెందిన మారిముత్తు, ముట్టల్ గ్రామానికి చెందిన జయరాజ్, తిరుపతి జిల్లా కేవీబీ పురం మండల ఆరే గ్రామానికి చెందిన జే కొట్టి కలసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. శేషాచలం అటవీ ప్రాంతంలో ఎర్రచందనం చెట్లను నరికి శుక్రవారం వేకువజామున మూడు వాహనాల్లో వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం మీదుగా తమిళనాడుకు తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్ఐ దస్తగిరి తమ సిబ్బందితో అమ్మపల్లి క్రాస్ వద్ద కాపుగాచి ఎర్రచందనం తరలిస్తున్న అంతర్జాతీయ దొంగల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 12 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుంది. అరెస్టుచేసిన వారిని తిరుపతి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు.

ఖేలో ఇండియాకు ప్రత్యేక శిక్షణ

ఈ నెల 30 నుంచి ఖేలో ఇండియా జాతీయ పోటీలు

- రాష్ట్రం నుంచి 13 క్రీడాంశాల్లో 87 మంది క్రీడాకారుల ప్రాతినిధ్యం
- వీరికి రెండు వారాల పాటు శాప్ ప్రత్యేక కోచింగ్



సాక్షి, అమరావతి: ఖేలో ఇండియా–2022 జాతీయ పోటీలకు ఏపీ క్రీడాకారుల బృందం సమాయత్తం అవుతోంది. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 11వ తేదీ వరకు అండర్–19 బాలబాలికల విభాగంలో దేశ వ్యాప్తంగా క్రీడాకారులు పోటీపడనున్నారు. ఇందులో 13 క్రీడాంశాల్లో ఏపీ బృందం అర్హత సాధించగా 87 మంది క్రీడాకారులు రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. చరిత్రలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఖేలో ఇండియాకు వెళ్తోన్న క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. రెండు వారాల పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని స్పెషల్ కోచ్‌లతో క్రీడాకారులకు శిక్షణ అందించనుంది.

ఇక్కడే ప్రత్యేక శిక్షణ

ఖేలో ఇండియా పోటీల్లో క్రీడాకారులు పతకాలు సాధించేలా శాప్ ప్రోత్సహిస్తోంది. 53 మంది బాలురు, 32 బాలికల క్రీడాకారులతో ప్రత్యేక శిక్షణ క్యాంప్‌నకు శ్రీకారం చుట్టింది. అథ్లెటిక్స్ (ఏఎన్‌యూ), షూటింగ్, వెయిట్ లిఫ్టింగ్ (కాకినాడ డీఎస్ఏ), స్విమ్మింగ్ (ఈడుపుగల్లు), జూడో (అనకాపల్లి డీఎస్ఏ), బాక్సింగ్ (విజయనగరం డీఎస్ఏ), బ్యాడ్మింటన్, కానోయింగ్ అండ్ కయాకింగ్, ఆర్చరీ (విజయవాడ), ఖోఖో, జిమ్నాస్టిక్స్ (బీఆర్ స్టేడియం గుంటూరు), మల్లఖంబ (భీమవరం), గటక్ (రేణిగుంట)లో ఈ నెల 17 నుంచి కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించనుంది.

క్రీడాకారులకు డీఏ

ఖేలో ఇండియా–2022 జాతీయ పోటీలు మధ్యప్రదేశ్‌లోని భోపాల్, ఇండోర్, గ్వాలియర్, ఉజ్జయిని, జబల్‌పూర్, మండల, బాలాఘాట్, ఖర్గోన్ వేదికగా జరగనున్నాయి. భారత క్రీడా ప్రాధికార సంస్థ క్రీడాకారులకు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుండగా ఏపీ ప్రభుత్వం ప్రతి ఒక్క క్రీడాకారుడికి నేరుగా డీఏను అందించనుంది. ఖేలో ఇండియాకు అత్యధికంగా బాక్సింగ్‌లో 10 మంది, మల్లఖంబలో 12 మంది, వెయిట్ లిఫ్టింగ్‌లో 19 మంది క్రీడాకారులు ఏపీ నుంచి అర్హత సాధించడం విశేషం.

పతకాలు నెగ్గేలా తర్ఫీదు

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. జాతీయ స్థాయిలో జరిగే ప్రతి మీట్‌లో పతకాలు సాధించేలా తర్ఫీదును అందిస్తున్నాం. ఈ సారి ఖేలో ఇండియా పోటీల్లో అర్హత సాధించిన క్రీడాంశాలతో పాటు వయిల్‌కార్డ్ ద్వారా పాల్గొన్న క్రీడాకారులు కూడా కచ్చితంగా పతకం నెగ్గేలా ప్రణాళిక రూపొందించాం. అందుకే రాష్ట్రంలోని నిపుణులైన కోచ్‌లతో ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశాం.

– ఆర్కే రోజా, పర్యాటక, క్రీడా శాఖ మంత్రి

● భారత రక్షణ శాఖ సలహాదారు సతీష్ రెడ్డి శుక్రవారం కుటుంబ సమేతంగా తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

6 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం

టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి వెల్లడి

తిరుమల: శ్రీవారి ఆలయంలో ఈ నెల 2 నుంచి 11 వరకు 6.06 లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించినట్లు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఈవో భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. సంక్రాంతి సందర్భంగా ఈ నెల 15న తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో ఉన్న మైదానంలో గోదా కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుమల నాద నీరాజన వేదికపై ఫిబ్రవరి 2 నుంచి గరుడ పురాణం ప్రవచనాలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. జనవరి 15 నుంచి సుప్రభాత సేవ పునఃప్రారంభం కానుందన్నారు. 2022లో శ్రీవారిని మొత్తం 2.37 కోట్ల మంది దర్శించుకోగా.. హుండీలో రూ.1,450.41 కోట్లు కానుకల రూపంలో లభించినట్లు వివరించారు. 11.54 కోట్ల లడ్డూలను విక్రయించినట్లు చెప్పారు.



ఆలయం వెలుపల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమలలో క్యూ కాంప్లెక్స్‌లో 10 కంపార్ట్‌మెంట్‌లు నిండి ఉన్నాయి. గురువారం అర్ధ రాత్రి వరకు 68,354 మంది స్వామివారిని దర్శించుకున్నారు. హుండీలో రూ.3.59 కోట్లు సమర్పించారు. టికెట్లు లేనివారికి 12 గంటలు, టైంస్లాట్ టికెట్లు ఉన్నవారికి సకాలంలో, ప్రత్యేక ప్రవేశం టికెట్ కలిగిన వారికి 2 గంటలు దర్శన సమయం పడుతోంది.

శ్రీవారి సేవలో ప్రముఖులు

శ్రీవారిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటేశ్వర రెడ్డి, ఐవోబీ ఎండీ అజయ్ కుమార్ శ్రీవాత్సవ ఉన్నారు.

హోంమంత్రి, కలెక్టర్ వంటలక్కలైన వేళ..

వారిద్దరూ ఉన్నత విద్యావంతులు. రాజ్యాంగంలో ప్రధాన వ్యవస్థలైన చట్టసభల్లో ఒకరు, కార్యనిర్వాహక వ్యవస్థలో మరొకరు కీలక బాధ్యతలు చూస్తున్నారు. నిత్యం ప్రజా సేవలో క్షణం తీరికలేకుండా గడిపే వీరు జగనన్న సంక్రాంతి సంబరాల్లో వంటలక్క అవతారం ఎత్తారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయంలో భాగమైన పిండి వంటలు చేసి అక్కడి వారి నోరు తీపి చేశారు. వారే రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత. ఈ ఆసక్తికరమైన సన్నివేశానికి వేదికగా నిలిచింది తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని మున్సిపల్ స్టేడియం. –రాజమహేంద్రవరం రూరల్



పిండి వంటలు చేస్తున్న హోం మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ మాధవీలత, చిత్రంలో మంత్రి శ్రీనివాస వేణుగోపాల కృష్ణ, ఎంపీ భరత్‌రామ్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తదితరులు

శ్రీనివాస్ గౌడ్‌కు ఉద్యోగ సంఘాల సన్మానం

సాక్షి, అమరావతి : కనకదుర్గ అమ్మవారి దర్శనానికి వచ్చిన తెలంగాణ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను రెవెన్యూ భవన్‌లో రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉద్యోగ సంఘాల నాయకులు సన్మానించారు. మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇతర నాయకులతో కలిసి అనేక సంవత్సరాలు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కలసి పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఏపీ ఉద్యోగులందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కనకదుర్గ అమ్మవారి దర్శనానికి వచ్చిన సందర్భంగా తన చిరకాల మిత్రుడు బొప్పరాజు ఆహ్వానంతో ఇక్కడకు వచ్చానని చెప్పారు. బొప్పరాజు వెంకటేశ్వర్లు, ఏపీ జేఏసీ అమరావతి సెక్రటరీ జనరల్ వైవీ రావు, ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, జనరల్ సెక్రెటరీ కేవి శివారెడ్డి ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాత్కాలికమైన సుఖదుఃఖాలు వేసవి, శీతాకాలాల లాగా వచ్చిపోయే అశాశ్వతమైనవి. కాబట్టి ఇంద్రియానుభవం వలన కలిగే అటువంటి మార్పులకు కలత చెందక సహించడం నేర్చుకొనాలి.
– హైందవ ధర్మం

సాక్షి
శనివారం, జనవరి, 14

కాటేస్తున్న 'రహస్యాలు'!

అమెరికాలో మొన్న నవంబర్ మధ్యంతర ఎన్నికలు డెమోక్రాటిక్ పార్టీకి అంచనాలకు మించిన విజయాలనందించాయి. ఇప్పుడిప్పుడే ద్రవ్యోల్బణం సద్దుమణిగిన జాడలు కనిపిస్తున్నాయి. ఆర్థిక రంగం అంతో ఇంతో పుంజుకుంటున్నదని కూడా అంటున్నారు. ఈ విజయోత్సాహంతోనే కావొచ్చు... రెండోసారి సైతం తానే డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థినని అధ్యక్షుడు జో బైడెన్ ఢంకా బజాయిస్తున్నారు. ఇంతటి శుభ తరుణంలో ఉరుము లేని పిడుగులా 'రహస్యపత్రాలు' బయటికొస్తూ బైడెన్‌ను ఇరుకున పడేస్తున్నాయి. ఎన్నో వివాదాలకు కేంద్ర బిందువై రెండేళ్లక్రితం అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిపాలై నిష్క్రమించిన డోనాల్డ్ ట్రంప్ పోతూ పోతూ అత్యంత రహస్యమైన ఫైళ్లను సంగ్రహించారన్న ఆరోపణలు ఏడాదిన్నర క్రితం గుప్పుమన్నాయి. ఆ వ్యవహారంపై విచారణ సాగుతోంది. ట్రంప్ ఎస్టేట్‌లో, ఆయన కార్యాలయాల్లో అటువంటి రహస్యపత్రాలు దొరికాయి కూడా. ఆ మరకను ఎలా వదుల్చుకోవాలో తెలియక రిపబ్లికన్‌లు కకావికలవుతున్న తరుణంలో బైడెన్ సైతం ఆ తానులోని ముక్కేనని వెల్లడికావటం డెమొక్రాట్లకు సహజంగానే దుర్వార్త. ప్రజలిచ్చిన అధికారాన్ని బాధ్యతగా భావించక స్వప్రయోజనాలు నెరవేర్చుకునే సాధనంగా పరిగణించేవారే చట్టాలను బేఖాతరు చేస్తారు. నిబంధనలు అతిక్రమించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారు. ట్రంప్, బైడెన్‌లిద్దరూ ఆ పనే చేశారా అన్నది ఇప్పుడు తేలాల్సిన ప్రశ్న. వాషింగ్టన్‌లోని బైడెన్ కార్యాలయంలో నిరుడు నవంబర్ 2న కొన్ని రహస్యపత్రాలు దొరికాయని గత వారం ఆయన న్యాయవాదులు ప్రకటించారు. 2017లో ఒబామా హయాంలో బైడెన్ ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పటి పత్రాలివి. దానిపై రిపబ్లికన్‌లు రచ్చ చేస్తుండగానే విల్మింగ్టన్‌లోని బైడెన్ సొంతింట్లో గురువారం ఆ కాలానికి సంబంధించినవే మరికొన్ని రహస్యపత్రాలు ప్రత్యక్షమయ్యాయి.

ట్రంప్ పుణ్యమా అని అమెరికా సమాజం నిట్టనిలువునా చీలింది. ట్రంప్ ఓటమిని జీర్ణించుకోలేని ఆయన మద్దతుదార్లు ఫలితాలు వెల్లడైనరోజు విధ్వంసానికి తెగించారు. దౌర్జన్యాలకు దిగారు. ఆ ఉదంతంపై విచారణ సాగుతున్న కాలంలోనే ట్రంప్ చేతివాటం బయటికొచ్చింది. అధ్యక్షుడిగా తన పరిశీలనకు వచ్చిన అత్యంత రహస్యమైన పత్రాలను ఆయన కట్టలకొద్దీ పోగేసుకున్నారని వెల్లడైంది. ఈ విషయంలో ట్రంప్‌పై అనర్హత వేటు పడే ప్రమాదమున్నదని కూడా అక్కడి మీడియా కథనాలు చెబుతున్నాయి. ఇప్పుడు బైడెన్‌కూ అలాంటి ప్రారబ్ధమే చుట్టుకుంటుందా? ఎన్ని లోటుపాట్లున్నా ఇప్పటికీ ప్రపంచంలో అగ్రరాజ్యంగానే కొనసాగుతున్న అమెరికాను గత దశాబ్దకాలంగా 'రహస్యపత్రాలు' అడపా దడపా కాటేస్తూనే ఉన్నాయి. అమెరికా రక్షణ విభాగంలో పనిచేస్తున్న చెల్సియా ఎలిజబెత్ మానింగ్ తొలిసారి 2010లో వికీలీక్స్‌కు అత్యంత కీలకమైన రహస్య ఫైళ్లు అందజేశారు. అందులో ఇరాక్, అఫ్ఘానిస్తాన్‌లలో అమెరికా సైన్యం సాగించిన దురాగతాలకు సంబంధించిన వీడియోలు, అధికారిక పత్రాలు, ఉన్నతస్థాయిలో సాగిన సంభాషణలు వగైరాలున్నాయి. ప్రస్తుతం రష్యాలో తలదాచుకుంటున్న ఎడ్వర్డ్ స్నోడెన్ సైతం అప్పట్లో వివిధ దేశాధినేతలపై అమెరికా రాయబారులు తమ అధ్యక్షుడికి పంపిన కేబుల్స్ లీక్ చేసి ఆ దేశం పరువును పాతాళానికి నెట్టారు. వారి మాదిరిగా ట్రంప్, బైడెన్‌లు రహస్య ఫైళ్లలోని అంశాలు బయటపెట్టి ఉండకపోవచ్చు. కానీ అధికారం వెలగబెట్టినవారు చెల్సియా, స్నోడెన్ మాదిరే సొంతానికి ఫైళ్లు పట్టుకెళ్లారని వెల్లడికావటం అమెరికాను ప్రపంచంలో నవ్వులపాలు చేయదా? ఇప్పుడు డెమొక్రాట్లకు వచ్చిపడిన సమస్యేమంటే... ట్రంప్ చౌర్యం బయటికొచ్చినప్పుడు వారు కాలరెగరేశారు. ఘనమైన రాజకీయ అనుభవం, పాలనకు కావలసిన సమర్థత, జాతీయ భద్రత అంశంలో రాజీపడని తత్వం తమ సొంతమని దండోరా వేశారు. కానీ బైడెన్ 'రహస్యపత్రాల' వ్యవహారం కాస్తా వారి గాలి తీసేసింది.

ట్రంప్ ఎస్టేట్‌లో ఎఫ్‌బీఐ విభాగం రహస్యపత్రాలు పట్టుకున్నప్పుడు 'ఒక దేశాధ్యక్షుడు ఇంత బాధ్యతారహితంగా ఎలా ఉంటార'ని బైడెన్ బోలెడు ఆశ్చర్యపోయారు. ఇప్పుడాయనే ఇరకాటంలో పడ్డారు. రెండుచోట్లా రహస్యపత్రాలే దొరికినా ఇద్దరినీ ఒకేగాటన కట్టొచ్చా? దొరకడంలో సారూప్యత ఉన్నా దొరికిన పత్రాల తీవ్రతలో తేడాలుండొచ్చు. ఆ సంగతి పత్రాల పరిశీలన పూర్తయితే గానీ తేలదు. అలాగే అవి ఎవరెవరి కంటపడ్డాయో కూడా తెలియవలసి ఉంది. ట్రంప్ దగ్గర 33 బాక్సుల్లోపట్టేన్ని పత్రాలు దొరికితే అందులో అనేకపత్రాలు 'టాప్ సీక్రెట్'కు సంబంధించినవి. బైడెన్ దగ్గర సంఖ్యారీత్యా ఇంతవరకూ దొరికినవి తక్కువ. పైగా 'మీ హయాంలోని రహస్యపత్రాలు తీసుకుపోయారట. వాటిని తక్షణం మాకు అప్పగించండ'ని జాతీయ పత్రాల భాండాగారం ఏడాదిగా కోరుతున్నా ట్రంప్ బేఖాతరు చేశారు. న్యాయశాఖను కూడా ఆయన లెక్క చేయలేదు. అందుకే ఎఫ్‌బీఐను ఉరికించాల్సివచ్చింది. ఇక బైడెన్ న్యాయవాదులు స్వచ్ఛందంగానే పత్రాలు అప్పగించినా వారి వ్యవహారశైలిలో దోషముంది. రెండునెలలపాటు వాటి సంగతి దాచి ఉంచారు. గత నెల 20న న్యాయశాఖకు చెప్పినా ఆ శాఖ సైతం మూగనోము పాటించింది. చివరకు గత సోమవారం బయటపెట్టింది. ట్రంప్‌ను ఎలాగైనా శిక్షింపజేయాలని చూస్తున్న అటార్నీ జనరల్ మెరిక్ గార్లాండ్‌కు తాజా పరిణామం మింగుడుపడనిదే. ఇప్పుడు రాబర్ట్ కె. హర్ నేతృత్వంలో సాగబోయే విచారణ బైడెన్ భవితనూ, డెమొక్రాట్ల రాతనూ నిర్ణయిస్తుంది. చేసుకున్నవారికి చేసుకున్నంత!

కులగణనే సమస్యలకు పరిష్కారం

విశ్లేషణ



డా॥ కత్తి పద్మారావు

భారతదేశ సామాజిక, ఆర్థిక వ్యవస్థలు నిచ్చెన మెట్ల కుల వ్యవస్థపై ఆధారపడి నిర్మితమయ్యాయి. భూమి మీద ఎవరికైతే హక్కు ఉందో వారే రాజ్యాధికారాన్నీ అనుభవించే పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది. అయితే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వంటి పై మూడు ఆధిపత్య కులాలవారితో పాటూ శూద్రులైన కొన్ని కులాల వారూ సంపదనూ, రాజ్యాధికారాన్నీ అనుభవించ గలుగుతున్నారు. అయితే రాజ్యాధికారంతో పాటూ దేశ సంపదను కులాల దామాషా ప్రకారం ఎవరికి దక్కాల్సింది వారికి దక్కినప్పుడే... రాజ్యాంగం ఇచ్చిన సమానత్వ హక్కుకు సార్థకత్వం చేకూరుతుంది. ఇందుకు దేశంలో ఏ కులంవారు ఎంత మంది ఉన్నారనే లెక్కలు అవసరం. అందుకే కుల గణనను ప్రభుత్వం తక్షణం చేపట్టాలి.

భారతదేశంలో సాంఘిక అసమానతలు తగ్గాలంటే కుల గణనతో పాటు కుల సంపద గణన కూడా జరగాల్సి ఉంది. బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఈ కులగణనకు పూనుకోవడం అందుకు 500 కోట్లు కేటాయించడం ఒక సామాజిక పరిణామానికి తప్పక దోహదం చేస్తుంది.

అంబేడ్కర్, లోహియాలు ఇరువురూ ఈ కులగణన విషయంలో గట్టిగా పట్టుపట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరూ హిందువులే అనే వాదనలో బ్రాహ్మణవాదం ఉంది అని వీరు పసిగట్టారు. అది ఒక సందర్భంలో ఎస్సీలను హరిజనులు లేదా దేవుని బిడ్డలు అని చెప్పినప్పుడు అంబేడ్కర్ అంటరానివారు దేవుని బిడ్డలు అయితే మరి మిగిలిన వారందరూ దెయ్యం బిడ్డలా అని ప్రశ్నించాడు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ఇప్పటికైనా భారతదేశాన్ని మనం మార్చుకోవాలి. సామాజిక న్యాయాన్ని పాలనలో తీసుకురావాలంటే తప్పకుండా కులగణన జరగాలి.

అందరికీ భూమి హక్కు వచ్చినప్పుడే సమానత చేకూరుతుంది. వ్యవసాయం ప్రభుత్వ పరిశ్రమగా ఉండాలి. ప్రభుత్వాధీనంలోకి దేశంలోని భూమిని తీసుకురావాలి. అప్పుడే భూస్వామి, భూమిలేని పేద వ్యవసాయ కూలీ, కౌలుదారు అనే భేదాలు తొలగి పోతాయన్నాడు అంబేడ్కర్. హిందూ మత భావన జాతి వ్యతిరేకమైనదని ఆయన ప్రకటించాడు. సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యానికి మనుగడ లేదు అని ప్రకటించాడు. దేన్నైనా అమ్ముకోండి గానీ ఆత్మాభిమానాన్ని మాత్రం అమ్ముకోవద్దని శూద్రులకు, అతిశూద్రులకు చాటి చెప్పాడు.

నిజానికి బిహార్ బౌద్ధ భూమి. అక్కడ బీసీలుగా చెప్పబడుతున్న అనేక కులాల వారు కొన్ని శతాబ్దాలు బౌద్ధులే. భారతదేశంలో ఉన్న శిల్పాలన్నీ దళితులు, బౌద్ధులు చెక్కారు. నిజానికి భారతదేశంలో దళితులు, బహుజనులు కొన్ని శతాబ్దాలు బౌద్ధంలోనే ఉన్నారు. పైగా వారు బౌద్ధ కవులుగా, బౌద్ధ తాత్వికులుగా, బౌద్ధ శిల్పులుగా, బౌద్ధ భిక్షువులుగా జీవించారు. బీసీలు హిందువులుగా మారింది క్రీ.శ. 6వ శతాబ్దం తరువాతే. క్రీ.శ. 6వ శతాబ్దం ప్రాంతంలో భాగవతాన్ని సృష్టించారు. అందులో కృష్ణుని పాత్ర సృష్టించారు. కృష్ణుడు యాదవుడని బహు భార్యాత్వాన్ని ఆయనకి ఆపాదించారు. భగవద్గీతను కూడా ఆయన చేత చెప్పించారు. అప్పటి నుండే యాదవులు హిందువులుగా మారడం ప్రారంభించారు. భగవద్గీత బుద్ధుని పరిణామ వాదానికీ, ప్రకృతివాదానికీ భిన్నంగా చెప్పబడింది. బుద్ధుడు ఏదీ నిత్యం కాదనీ, మిశ్రతమైనదేదీ శాశ్వతం కాదని చెప్పాడు.

ఆ అంశాన్ని వివరిస్తూ అంబేడ్కర్ దీనికి అసంగుని వివరణ ఇలా ఇచ్చారు. ''ఒక దాని ఆధారంగా మరొకటి ఏర్పడిన మిశ్రమంలో ఏ ఒక్కటీ స్వయం శక్తి కలిగి ఉండజాలదు. మిశ్రమం విడిపోయినప్పుడు అందలి ధాతువులు సహితం నాశనమైపోవడం అనివార్యం అవుతుంది.'' మన్ను, నీరు, నిప్పు, వాయువుల మిశ్రమమే జీవి. ఈ నాలుగు ధాతువులు విడిపోయినప్పుడు జీవి విగతమౌతుందనీ, దానినే మిశ్రమ పదార్థ అనిత్యతత్వం అంటారనీ, 'ఒక వ్యక్తి శాశ్వతమెలా అవుతాడన్నది'' ఈ శాస్త్రం వివరిస్తుందని అంబేడ్కర్ శాస్త్రీయంగా క్రోడీకరించాడు.



నిజానికి యాదవులు వ్యవసాయ కులం గొర్రెల కాపరులుగా ఉన్నారు. భగవద్గీత వచ్చాక వారిలో భూస్వామ్య ఆధిపత్యం వచ్చింది. బౌద్ధ భావం తగ్గింది. నిజానికి కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి వారంతా శాతవాహనులుగా, రజకులుగా, నాయీ బ్రాహ్మణులుగా తమనుతాము ఆర్యీకరించుకోవడం, బ్రాహ్మణీకరించుకోవడం; భాగవత, రామాయణ, భారతాల కథలు బుర్రలకు ఎక్కించుకొన్నాకే జరిగింది. అలా బీసీ కులాల వారు హిందువులుగా మారారు. జ్యోతిరావు పూలే బీసీలు హిందువులు కాదని చెప్పడం గమనార్హం.

భూమిపై ఆధిపత్యం ఉన్నవారు ఆధిపత్య కులాలుగా అవతరించారు. వారే అధికారాన్ని చేపట్టగలుగుతున్నారు. బ్రాహణ, క్షత్రియ, వైశ్య కులాలవారితో పాటూ కొందరు శూద్రకులాలలో ఆధిపత్య కులాల స్థాయికి చేరినవారూ (తెలుగు రాష్ట్రాల్లో కమ్మ, రెడ్డి; బిహార్‌లో యాదవ) అధికార పీఠం ఎక్కగలుగుతున్నారు. వీరిదగ్గరే సంపద పోగుపడిపోతున్నది. కూలినాలీ చేసుకొనే వారికి 40 కోట్ల మందికి ఇళ్లే లేవు. ఆధిపత్య కులాలవారి సంపద తేలితేనే సమ సమాజ రూపకల్పనకు ప్రణాళిక రూపొందించుకునే వీలుంది. అయితే భూమి పంచడానికీ, ఇతర సంపద పంచడానికీ ఆధిపత్య కులాలు సిద్ధంగా లేవు. కాగా నామమాత్రపు రిజర్వేషన్లకు ఈర్ష్య పడుతున్నారు.

బిహార్ జనాభా పన్నెండు కోట్ల 70 లక్షల మంది. 16 శాతం ఎస్సీలు, 48 శాతం ఓబీసీలు, 17 శాతం ముస్లింలు, 1.28 శాతం ఎస్టీలు జీవిస్తున్నారు. తాజా జనగణన తర్వాత కులాల శాతాలు కూడా బయటకు వస్తాయి. భారతదేశంలో 1871లోనే బ్రిటిష్ ప్రభుత్వం ఎందుకు కులగణన చేపట్టింది? బ్రిటిష్‌వాళ్లకు భారతీయ కులవ్యవస్థపై ఒక అవగాహన వస్తే కానీ వారు ఇక్కడ మనలేరు. బహుశా అందుకే కులగణన చేసి ఉంటారు. ఈ కుల గణన వల్ల శూద్రులకు, అతి శూద్రులకు సామాజిక స్పృహ వస్తుందని మహాత్మా పూలే నడిపిన సత్యశోధక్ సమాజ్ పేర్కొంది.

అంబేడ్కర్ ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్, బీజేపీ అంతర్యాన్ని కనిపెట్టాడు. రాముడు వర్ణాశ్రమ ధర్మాన్ని రక్షించడం కోసం శంబూకుణ్ణి చంపాడు కాబట్టి అన్ని విశ్వవిద్యాలయాల్లో శూద్ర, అతి శూద్ర, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయి. తామే చదువుకోవాలి, ఇంకొకరు చదువుకోకూడదు. తమకే భూములుండాలి, మరొకరికి ఉండకూడదు; తమకే రాజ్యాధిపత్యం ఉండాలి, వేరే వారికి ఉండకూడదు అనే మనువాద భావాలను బాగా నమ్ముతున్నారు కనుక ఇటువంటి దాడులకు వారు తెగబడుతున్నారు ఆధిపత్య కులాల వారు. ఈ భావాలు ఏ కులం వారికి ఉన్నా అవి రాజ్యాంగ విరుద్ధమైనవే. రాజ్యాంగానికి వ్యతిరేకంగా జీవిస్తున్న అగ్రవర్ణ ఆధిపత్య బ్రాహ్మణవాదులు నిషేధిత సంస్థల నుండి ఆవిర్భవించినవారే వీరంతా. వారెప్పుడూ రాజ్యాంగానికి బాధ్యులుగా లేరు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించే మార్గంలో వారు నడుస్తున్నారు. మాట్లాడే స్వేచ్ఛను రాజ్యాంగం ఇచ్చిందని వారికి తెలియదు.

ఈ మనువాదానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉండే బౌద్ధాన్ని అంబేడ్కర్, లోహియా, మహాత్మాపూలే, పెరియార్ రామస్వామి నాయకర్ అనుసరించారు. ఇప్పుడు మనం బౌద్ధ భారతాన్ని నిర్మించుకోవాలి. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలు ఉత్పత్తి శక్తులు. వారిని పేదరికంలో ఉంచి, వారిని దుఃఖంలో ఉంచి ఎవరైనా రాజ్యాంగేతరులుగా పరిపాలించాలని అనుకుంటే అది వట్టి భ్రమే. రాజ్యాంగంలోని 15వ ఆర్టికల్ ఈ విధంగా చెబుతుంది. కుల, మత, లింగ, పుట్టిన ప్రదేశం కారణాలుగా వివక్షకు తావులేదు.1) కేవలం మతం, జాతి, కులం, లింగం, పుట్టిన ప్రదేశం లేక వాటిలో కొన్నింటి ప్రాతిపదికపై ఏ వ్యక్తినీ ప్రభుత్వం వివక్షకు గురి చేయరాదు. 2) కేవలం, మతం, జాతి, కులం, లింగం పుట్టిన ప్రదేశం లేక వాటిలో కొన్నింటి ప్రాతిపదికపై పౌరులెవరికీ హక్కులను నిరాకరించటం, నియంత్రించటం, అర్హత లేకుండా చేయడం గాని చేయరాదు.

భారతదేశ పునర్నిర్మాణానికి భారత రాజ్యాంగమే గీటురాయి. మతతత్వవాదులు తప్పక ఓడిపోతారు. ఒక మతం భారతదేశాన్ని ఎప్పటికీ పరిపాలించలేదు. ఒక కులం భారతదేశాన్ని ఎప్పటికీ పరిపాలించలేదు. భారతదేశం అంతర్గతంగా తీవ్రమైన సామాజిక, సాంస్కృతిక, సాంకేతిక విద్యాపరమైన మార్పుకు గురవుతూ వస్తుంది. దళిత బహుజన మైనార్టీలు లౌకికవాదులు ఏకమై సమ సమాజ నిర్మాణానికి పోరాడాల్సిన యుగమిది. కులగణనే కాదు కులసంపద గణన కూడా జరగాల్సిందే. భారతదేశంలో ప్రజలందరూ సమానంగా బతికే రోజు కోసం పోరాడాల్సిందే. అదే అంబేడ్కర్, పూలే మార్గం.

వ్యాసకర్త దళిత ఉద్యమ నేత । 98497 41695

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

బాగా పనికొస్తుంది



గత ఎనిమిదేళ్లలో సుప్రీంకోర్టు ట్రాక్ రికార్డు తనను నిరాశ పరిచిందని ఆ అత్యున్నత న్యాయస్థానం మాజీ న్యాయమూర్తి గోపాల గౌడ అన్నారు. జ్ఞానవాపి, తదితర మసీదులపై దావా వేయడానికి అయోధ్య తీర్పు.. 'తగినవిధంగా ప్రతిస్పందించే శక్తులకు' మరింత బలం చేకూర్చిందని కూడా ఆయన అభిప్రాయపడ్డారు.

– రాణా అయూబ్, జర్నలిస్ట్

వర్ణ వివక్షా?! మీకెంత ధైర్యం!



అరబ్బులు అధికంగా నివసించే ఇజ్రాయిల్ పట్టణం నెగెవ్‌లో ఒక అరబ్ కనుక ఇల్లు కొనడానికి ప్రయత్నిస్తే, ఆ అమ్మకాన్ని నిలిపివేస్తానని నెగెవ్ మేయర్ అంటున్నారు! ఇజ్రాయిల్‌లోని పాలస్తీనా పౌరులను ఆయన లోపలి నుంచి తినేసే చెదపురుగుల్లా చూస్తున్నారు!

– ముహమ్మద్ పెదాదా, యూరో కామన్ రైట్స్ చీఫ్

అంత 'ఫాస్ట్' వద్దు



మంచి ఆహారం పొలాల నుంచి వస్తుంది. వంటగదుల్లో తయారౌతుంది. వండేందుకు సమయం పడుతుంది. సరైన రీతిలో నిల్వ చేయక పోతే చెడిపోతుంది. ఇంత పని ఉంటుంది. కేవలం రెండు నిమిషాల్లో రెడీ అయ్యేది వ్యక్తులకు మంచిది కాదు, గ్రహానికీ మేలు కాదు. పిల్లల్ని ఆరోగ్యకరంగా పెంచాలనుకుంటున్నారా? అయితే వారికి వంట చేయడం నేర్పండి.

– రుజుతా దివేకర్, న్యూట్రిషనిస్ట్

అంతుచిక్కడం లేదు



వాస్తవ నియంత్రణ రేఖ వెంబడి ఉద్రిక్తతల ప్రస్తుతస్థితిపై భారత ఆర్మీ చీఫ్.. "నిలకడగా ఉంది, నియంత్రణలో ఉంది. కానీ అనూహ్యంగా ఉంది. భారత–చైనా సరిహద్దుల్లో ఎలాంటి ఆకస్మిక పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు ఉన్నత ప్రమాణాలతో కూడిన సన్నాహాలతో సిద్ధంగా ఉన్నాం.." అన్నారు! ఏమిటి దీనర్థం!

– సనా హాష్మీ, పోస్ట్ డాక్టొరల్ ఫెలో

సారాంశం

నరికొండ చలపతి

రుణ... పురాణం!



ఇండియన్ 'లోన్'

మోదీకి ముందున్న 14 మంది ప్రధానులు చేసిన అప్పు రూ. 56 లక్షల కోట్లయితే, మోదీ ఎనిమిదిన్నరేళ్లలో రూ. 100 లక్షల కోట్లు అప్పు చేశారు. పుట్టబోయే ప్రతి బిడ్డపై 1.25 లక్షల రూపాయల రుణభారం మోపారు. – **కేటీఆర్ కామెంట్**

....

కౌంటర్.. 'స్టేట్'మెంట్

తెలంగాణ అప్పు రూ. 3.12 లక్షల కోట్లయ్యింది. రెండేళ్లలోనే బీఆర్‌ఎస్ సర్కారు రూ. 87 వేల కోట్ల అప్పును చేసింది. బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చారు. మన పిల్లలకు అప్పు మిగులుస్తున్నారు. సరాసరి తలసరి రూ. 94 వేల అప్పును మోపుతున్నారు

– **బండి సంజయ్, కిషన్‌రెడ్డి విమర్శలు**

....

అప్పుల 'మధ్య'తరగతి..

''కాళ్లు తడవకుండా సముద్రాన్ని దాటవచ్చేమో గానీ, కళ్లు తడవకుండా జీవితాన్ని దాటలేం..'' అంటారు..

కళ్ల తడి కామన్ కానీ, ఈ రోజుల్లో అసలు అప్పు చేయకుండా జీవితం దాటనేలేం. కుటుంబాలన్నీ అప్పుల కుప్పలే.

'ఈఎంఐ'.. అని రుణాల పేరు పోష్‌గా మారిందంతే. వాయిదాల్లేకుండా బతికేదెవ్వరు.. ఇంటికి, బండికి, చదువుకు, పెళ్లికి.. చిట్‌లు.. ఒక్కటేమిటి ముఖ్యంగా మధ్యతరగతి బతుకంటేనే అప్పులు కదా...!

చిన్నప్పుడు 'తీసివేతలు' నేర్పుతున్నప్పుడు లెక్కల మాస్టారు 'ఒకటి అప్పు తీసుకోరా ..' అని ఎప్పటి నుంచి చెప్పారో, అప్పటినుంచి బతుకు లెక్కంతా అప్పులే. రుణాలు తీసుకుంటూనే ఉన్నాం. వడ్డీలు, కిస్తులు కడుతూనే ఉన్నాం.

అప్పు గొప్పే...

రిచ్ క్లాస్‌లో ఇదేం నామోషీ కాదు. అంబానీ నుంచి అదానీ దాకా అపరకుబేరులైనా అప్పు చేయాల్సిందే. నిజానికి ఇలాంటి వారికే ఎక్కువ అప్పులిస్తారు కూడా. ఈ రేంజ్‌లో ఉన్న వారికి రెడ్ కార్పెట్ వేసి అప్పులిచ్చి గౌరవించడం, ఎగ్గొడితే ఫ్లయిట్లలో విదేశాలకు పంపడం కూడా మనకు తెలిసిందే కదా..

అప్పుకు మారుపేరైన.. 'ఈఎంఐ'ల్లో పుట్టి (హాస్పిటల్ చార్జీలు కూడా ఈఎంఐలో కట్టేంతగా ఉంటాయి), ఈఎంఐల్లో పెరిగి, ఈఎంఐలతో చదువుకుని, ఈఎంఐల్లో పోవడమే మధ్య, పేద తరగతి జీవితం.

కానీ, అప్పుల్లోనూ అంత ఖదర్‌గా బతికే బిజినెస్, రిచ్ క్లాసూ ఉంది.

రుణ.. పురాణం

నిజానికి ఈ అప్పు లొల్లి, అప్పుల్లోనూ పేద ధనిక తారతమ్యం పురాణాల కాలం నుంచీ ఉన్నట్టుంది.

బూడిద పూసుకుని , కనీసం ఒంటిపై బ్రాండెడ్ బట్టల్లేకుండా పులి చర్మాలు, నారచీరలు ధరించి శ్మశానాల్లో తిరుగుతూ ఉండే 'శంకరుడి'కి కుబేరుడెప్పుడయినా లోన్ ఆఫర్ చేసిన సందర్భాలు కనిపిస్తాయా..? గడ్డ కట్టుకుపోయే చలిలో హిమాలయాల్లో నివసించే శివుడు కనీసం 'హోమ్‌లోన్'కు అప్లయి చేసుకున్న దాఖలాలూ లేవు. యుగాల తరబడి అదే నందీశ్వరుడిని యూజ్ చేశాడే కానీ, ఎవరైనా శివుడికి 'వెహికల్ లోన్' అరేంజ్ చేశారా..? పుష్పక విమానంలో తిరిగే కుబేరుడు ఆఫర్ చేశాడా.. ఎందుకంటే ఆయన పేద దేవుడు. పైగా ఎవరేం అడిగినా ఇచ్చేసే భోళా శంకరుడాయే.. 'కొల్లాటరల్ సెక్యూరిటీ' చూపే శక్తి లేదు. ప్రధానుల, ముఖ్యమంత్రుల రికమండేషన్ కూడా లేనట్టుంది.

... ఇప్పటి మన రైతులు, పేదోళ్ల పరిస్థితిలాగా!

అదే, విష్ణుమూర్తిని చూడండి. ఆయన మ్యారేజీకి కుబేరుడు ఎంత డబ్బిచ్చాడు! తిరుపతి వెంకన్న ఇంకా కిస్తులు కడుతూనే ఉన్నాడు. ఆయనకు ఆ అప్పెలా వచ్చింది. ఆ అప్పు ఎందుకు తప్పు కాలేదు..? ఎందుకంటే ఆయన బాగా రిచ్చి. స్వయంగా లక్ష్మీదేవియే అర్ధాంగి. దేవుళ్లలో బాగా పలుకుబడి ఉన్నవాడు. ఘనంగా అల వైకుంఠ పురంలో ఆ మూల సౌధాల్లో నివసిస్తాడు. పెద్దోళ్లందరికీ కావలసినవాడు. ఇంకేం ఎంతైనా అప్పు పుట్టుద్ది... **మన రిచ్ పీపుల్ లాగా.**

– ఇక మన ఆర్థిక మంత్రి సీతారామన్ లాంటి వాళ్లెవరైనా ఉంటే దేవుళ్లలో ఇప్పటికే వెంకన్న రుణం అంతా 'రైటాఫ్ ' అయిపోయేది.

అప్పు.. సంపన్నం

ఇది చూడండి.. మనం ఆరాధనగా చూసే అమెరికా, సింగపూర్ తలసరి అప్పులు ఎక్కువే. అక్కడ సింగపూర్‌లో ఒక్కొక్కరిపై 97.46 లక్షల రూపాయల అప్పులు ఉన్నాయి. జపాన్ , కెనడా, బెల్జియం వంటి సంపన్న దేశాల వారి తలసరి అప్పులు ఎక్కువ. రిచ్‌నెస్ అలా ఉంటది మరి.

అప్పుల్లోనూ.. పూర్

ఆఫ్గానిస్థాన్, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, బురుండి, మడగాస్కర్, లైబీరియా వంటి చిన్న దేశాల్లో తలసరి అప్పు తక్కువే. విదేశాల నుంచి అప్పులు దొరకడం కష్టం. ఆదాయమే సరిగ్గా లేని వాళ్లకు అప్పులెలా ఇస్తారు.. అదీ సంగతి

....

..ఇంతకీ బీఆర్‌ఎస్‌కైనా, బీజేపీకైనా చెప్పొచ్చేదేమంటే.. **ఎంత అప్పుంటే అంత దర్జా.. ఎంత దర్జా ఉంటే అంత అప్పు...** కనుక 'పకోడు చేసే అప్పులు..' పెరుగుతున్నాయని చింతించవలదు.

డబ్బున్నోడికి అప్పు ఈజీ కదా.. అంటే అప్పుంటే డబ్బు, దర్పం ఉన్నట్టే కదా! అంటే మనం బాగానే ఉన్నాం అనుకుంటే సరి.

....

కానీ, '...మన మీద పడే అప్పులపై ' చింతించే మిడిల్ క్లాస్ ఒకటి ఉందండోయ్..

దేశాలు..
తలసరి అప్పులు (రూ.లలో)

జపాన్	84.4 లక్షలు
గ్రీస్	33.24 లక్షలు
సింగపూర్	97.46 లక్షలు
ఇటలీ	43.91 లక్షలు
అమెరికా	72.46 లక్షలు
కెనడా	47.96 లక్షలు
యూకే	37.01 లక్షలు
ఆఫ్గానిస్థాన్	3 వేలు
దక్షిణ సూడాన్	11 వేలు
కాంగో	7 వేలు
బురుండి	14 వేలు
సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్	20 వేలు
మడగాస్కర్	21 వేలు
నైగర్, సాలొమన్ ఐలాండ్స్	24 వేలు

'ఇప్పటికే ఏళ్ల తరబడి ఇంటిలోన్ కడుతున్నాను, ఈ మధ్యే పిల్లాణ్ణి స్కూల్లో వేయడానికి ఓ లక్ష అప్పు చేశాను, కరోనా మింగిన నాలుగు లక్షల తాలూకు అప్పు, వడ్డీ అలాగే ఉన్నాయి. రెండో అమ్మాయి స్కూల్లో చేరడానికి రెడీ అవుతోంది. ఈ ఖర్చులిలా ఉండగా మన 'డబుల్ ఇంజన్ సర్కార్లు' వాళ్లు చేసిన అప్పులన్నీ మన తోనే కట్టిస్తారు.. వాళ్ల జేబు లోంచి కట్టరుగా... అని మా ఆవిడ భయంగా అడుగుతోంది..'

– కేటీఆర్, సంజయ్ పోటాపోటీ 'అప్పుల' విమర్శలు చూసి ఓ నెటిజన్ పోస్టు ఇది.

ఆలోచించదగ్గ ఆందోళనే. అక్కడిదాకా రాకుండా చూడండి. ఇప్పటికే అప్పులు కట్టలేక చస్తున్నాం.

గోదాస్తుతి

ధనుర్మాసం (మార్గళి) వచ్చీ రాగానే శ్రీవైష్ణవుల ఇళ్ళల్లో శ్రీఆండాళ్ అని ప్రేమగా పిలుచుకొనే గోదాదేవి కొలుపులు భక్తితత్పరతతో ప్రారంభమౌతాయి. గోదాదేవి భూదేవి అవతారం. ఆమె రూపవిలాసంలో భూదేవి, గుణవైభవంలో శ్రీదేవి.

గోదాస్తుతిలోని మొదటి నాలుగు శ్లోకాలలో తీయని పలుకులను (పద మాధుర్యాన్ని) అనుగ్రహించమని దేశికులు ఆమెను వేడుకున్నారు. కరుణ, ఓరిమి అనే రెండు సల్లక్షణాల వల్ల గోదాదేవిని స్తుతించకుండా ఏ భక్తుడూ నిలువలేడు.

స్తుతించటానికి గోదామాత అనుమతి తీసుకొన్న తరువాత ఆమెను మూడం చెలలో దేశికులు స్తుతించారు. భగవానులు రంగనాథునితో ఆమె వివాహం జరగటానికి ముందు ఆమె గుణాలను ఐదవ శ్లోకం నుండి పన్నెండవ శ్లోకం వరకు వర్ణించారు. ఐదవ శ్లోకంలో అప్పటివరకూ గోదా అని పిలిచిన దేశికులు ఆమెను దేవి అని సంబోధిస్తారు. భగవానుని కొరకు ఉద్దేశించిన మాలను తాను ధరించిన భగవతిని వర్ణించినట్లుగా దీనిని పండితులు భావిస్తారు.



'రెండు సూత్రాలు' భగవానుని గోదాదేవి బంధించే గుణాలు. మొదటి సూత్రం ఆమె భగవానుని కొరకు ఉద్దేశించి తాను ధరించిన పూలమాలలో ఒదిగి ఉండే దారం. అది భగవానుని శిరస్సును అలంకరించింది. రెండవది ఆ మాలను కూర్చేటప్పుడు అమ్మ పాడిన మధురమైన 'పాశుర'మాల. ఇది ఆయన హృదయాన్నే అలంకరిం చింది. ఇందువల్ల అద్భుత ఫలితం ఒనగూడిందని దేశికులు మురిసి పోతారు. 'మానవులు యుగయుగాలుగా పాపాలు చేస్తూనే ఉన్నారు (అపకృతౌ చిరదీక్షితానామ్). అందుచేత భగవంతుడు వారి వైపు తలతిప్పి చూడటానికి ఇష్టపడటం లేదు. కానీ నీవు ధరించిన పూమాలను స్వీకరించి తాను ధరించగానే, నీవు పాడిన పాశురాలు వినగానే, అమ్మా! ఆయన దృక్కోణం మారింది. మాకు ముక్తి ప్రసాదించారు. ఇది కేవలం నీ సూత్ర నియంత్రణ మాహాత్మ్యమే సుమా!'

ఆరవ శ్లోకం బహు సుందరమైనది. ఇందులో దేశికులు ఎన్నో పవిత్ర నదులను పేర్కొంటారు. ఆయా నదుల విశిష్ట గుణాలను గోదాదేవిలో ఆపాదించి చూపుతారు. ఏడవ శ్లోకంలో వాల్మీకి కవితా మాహాత్మ్యాన్ని వర్ణించారు. ఆ తరువాతి ఎనిమిది శ్లోకాలలో తన తండ్రి పెరియాళ్వారుతో పాటుగా ఇతర ఆళ్వారులపై గోదాదేవి చూపిన ప్రభావాన్ని వర్ణించారు. అటుపై గోదాదేవి, రంగనాథుల వివాహ వైభవ వర్ణన కొనసాగింది. గోదామాత రంగనాథుని భర్తగా వలచినది మొదలు ఆయన శరీర వర్ణాన్నే మార్చివేస్తూ, ఆయనలో లీనమయ్యే వరకు ఆ వర్ణన సాగింది.

స్త్రీగా గోదాదేవి అనుభవించిన ప్రేమోద్వేగాన్ని ఇతర ఆళ్వారులు, అనగా ఆమె తండ్రి పెరియాళ్వారు, నమ్మాళ్వారు, తిరుమంగై ఆళ్వారులు అనుసరించారు. తమను తాము భగవానుని సంగమం కోరు ప్రియురాళ్లుగా ఊహించుకొని విరహపీడితులై పాశురాలు రచించారు. మరొక విధంగా చెప్పాలంటే వారు రంగనాథుని సంగమ కాంక్షలో ఆమెతో పోటీ పడ్డారు. ఈ విధమైన విరహావిష్కరణ గోదాదేవి అడుగుజాడలను అనుసరించటం వల్లనే సాధ్యపడింది. అలా ఆమెను అనుకరించటం అంటే ఆమెను స్తుతించటమే కదా!

– శ్రీదేవీ మురళీధర్

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్‌నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు, పుష్యమాసం, తిథి: బ.సప్తమి ప.2.30 వరకు, తదుపరి అష్టమి, నక్షత్రం: హస్త ప.2.11 వరకు, తదుపరి చిత్త, వర్జ్యం: రా.10.21 నుండి 11.58 వరకు, దుర్ముహూర్తం: ఉ.6.39 నుండి 8.07 వరకు, అమృతఘడియలు: ఉ.7.52 నుండి 9.31 వరకు, భోగి పండగ; **రాహుకాలం:** ఉ.9.00 నుండి 10.30 వరకు, **యమగండం:** ప.1.30 నుండి 3.00 వరకు, **సూర్యోదయం:** 6.38, **సూర్యాస్తమయం:** 5.39

● రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్ పోస్టులకు కర్నూలు, శ్రీకాకుళం జిల్లాల నుంచి ఎక్కువమంది దరఖాస్తు చేశారు. మొత్తం 6,100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియను రాష్ట్ర పోలీసు నియామక మండలి చేపట్టింది. వీటిలో సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 3,580, ఏపీఎస్పీ కానిస్టేబుల్ పోస్టులు 2,520 ఉన్నాయి. ఈ పోస్టులకు మొత్తం 5,03,486 మంది దరఖాస్తు చేశారు.

రూ.580 కోట్ల జయలక్ష్మి కుంభకోణంలో నిందితుడికి బెయిల్ తిరస్కరణ

- తీవ్రమైన కేసుగా అభివర్ణించిన హైకోర్టు
- నిందితులపై 18 కేసులున్నాయి.. దర్యాప్తు కీలక దశలో ఉంది
- అందువల్ల బెయిల్ సాధ్యం కాదు
- తేల్చి చెప్పిన జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి

సాక్షి, అమరావతి: జయలక్ష్మి మ్యూచువల్లీ ఎయిడెడ్ మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌లో రూ.580 కోట్ల కుంభకోణం కేసును తీవ్రమైన కేసుగా హైకోర్టు అభివర్ణించింది. ఈ కేసు తీవ్రత దృష్ట్యా 13వ నిందితునిగా ఉన్న మంగళపల్లి వెంకట సుబ్రహ్మణ్య కుమార్‌కు బెయిల్ నిరాకరించింది. ఈ కుంభకోణంలో పిటిషనర్‌తో పాటు మరికొందరిపై దాదాపు 18 కేసులు నమోదవడంతో పాటు దర్యాప్తు కీలక దశలో ఉందని హైకోర్టు తెలిపింది. అంతేకాక పిటిషనర్‌ను సీఐడీ కస్టడీకి అప్పగిస్తూ కింది కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేసింది. వీటన్నింటి దృష్ట్యా ప్రస్తుత దశలో బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని తేల్చి చెప్పింది. బెయిల్ కోసం సుబ్రహ్మణ్య కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి ఇటీవల తీర్పునిచ్చారు.కాకినాడ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న జయలక్ష్మి మ్యూచువల్లీ ఎయిడెడ్ మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్ రాయవరపు సీతారామాంజనేయులు, వైస్ చైర్మన్ రాయవరపు బద్రీ విశాలాక్షి, ఇతర డైరెక్టర్లు పలు ప్రాంతాలకు చెందిన దాదాపు 19 వేల మంది నుంచి దాదాపు రూ.580 కోట్లు డిపాజిట్ల రూపంలో సేకరించారు. విశాలాక్షితో పాటు ఇతర డైరెక్టర్లు, వారి బంధువులు పెద్ద మొత్తంలో సొసైటీ నుంచి రుణాల రూపంలో డబ్బు తీసుకుని తిరిగి చెల్లించలేదు. సొసైటీ డబ్బుతో భారీగా ఆస్తులు కొన్నారు. డిపాజిట్ల గడువు ముగిసినా బాండ్లకు చెల్లింపులు చేయలేదు. ఆడిట్‌లో అక్రమాలు వెలుగులోకి రావడంతో సీఐడీ కేసు నమోదు చేసి, పలువురిని అరెస్ట్ చేసింది. వీరిలో మంగళపల్లి వెంకట సుబ్రహ్మణ్య కుమార్ బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై జస్టిస్ శ్రీనివాసరెడ్డి విచారణ జరిపారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది సీవీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. సీఐడీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎస్.శ్రీరామ్, వై.శివకల్పనా రెడ్డి వాదనలు వినిపిస్తూ.. నిందితులు అమాయక ప్రజలకు అధిక వడ్డీ ఆశ చూపి వందల కోట్ల రూపాయలు వసూలు చేసి, ఆ మొత్తాలను దారి మళ్లించారని తెలిపారు. ఇందులో సుబ్రహ్మణ్య కుమార్ పాత్ర కూడా ఉందన్నారు. పిటిషనర్ నిధుల మళ్లింపు కోసం కొన్ని షెల్ కంపెనీలు సృష్టించారని తెలిపారు. ఎంకే ఫిలిం ప్రొడక్షన్స్ పేరుతో కంపెనీ స్థాపించి ఓ సినిమా కూడా తీశారని తెలిపారు.

దేవాంగ సమాజానికి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి

- ఏపీ వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ డిమాండ్

సాక్షి, అమరావతి: దేవాంగ కులాన్ని హేళన చేసి, కించపరిచేలా మాట్లాడటం సినీ హీరో, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు తగదని ఏపీ వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ పేర్కొంది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో బాలకృష్ణ మాట్లాడుతూ..దేవబ్రాహ్మణులకు గురువు దేవళ మహర్షి అని, వారికి నాయకుడు రావణాసురుడని చరిత్ర వక్రీకరించి మాట్లాడారని పేర్కొన్నారు. దేవాంగ కులాన్ని ఉద్దేశించి హేళనగా లకలకలకలక అని వికటాట్టహాసంతో నవ్వి సన్నివేశాన్ని వివరించడం దారుణమన్నారు. బాలకృష్ణ అసందర్భ ప్రేలాపనలతో దేవాంగుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. దేవాంగుల కుల గురువు దేవళ మహర్షని, కులదైవం చౌడేశ్వరి మాతని, దేవాంగుల చరిత్ర బ్రహ్మాండ పురాణంలో రాయబడిందని, మనుచరిత్ర, ఇతిహాసాలతో ముడిపడిన దేవాంగుల జాతి ఖ్యాతి గురించి తెలియకుండా హేళన చేయడం బాలకృష్ణకు తగదని హితవు పలికారు. తక్షణమే తన మాటలను వెనక్కి తీసుకొని దేవాంగ సమాజానికి క్షమాపణ చెప్పాలని బాలకృష్ణను డిమాండ్ చేశారు.

23న డిప్లొమా ఇన్ ఫార్మసీ సీట్ల కేటాయింపు

- సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ నాగరాణి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లు, ఫార్మసీ విద్యా సంస్థల్లో డిప్లొమా ఇన్ ఫార్మసీ కోర్సు ప్రవేశాల షెడ్యూల్‌ను సాంకేతిక విద్య కమిషనర్, ప్రవేశాల కన్వీనర్ చదలవాడ నాగరాణి శుక్రవారం విడుదల చేశారు. షెడ్యూల్ ప్రకారం.. ఈ నెల 18, 19 తేదీల్లో ఆన్‌లైన్‌లో విద్యార్థులు ప్రాసెసింగ్ ఫీజును చెల్లించాలి. సర్టిఫికెట్ల పరిశీలన 19, 20 తేదీల్లో ఉంటుంది. కళాశాలల ఎంపికను 19 నుంచి 21వ తేదీలోపు ఎంచుకోవాలి. 23న సీట్ల కేటాయింపు ఉంటుంది. 24 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం సాంకేతిక విద్య, శిక్షణ మండలి జారీ చేసిన డీఫార్మసీ సెట్-2022 ర్యాంక్ కార్డ్, ఇంటర్ మార్కుల జాబితా, పదో తరగతి లేదా దానికి సమానమైన మార్కుల మెమో, ఆరు నుంచి ఇంటర్ వరకు స్టడీ సర్టిఫికెట్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిమిత్తం తెల్లరేషన్ కార్డు, తాజా ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు అవసరం. అలాగే క్రీడా అభ్యర్థులు, దివ్యాంగులతోపాటు భారత సైన్యం సంతతి సంబంధిత సర్టిఫికెట్లు సిద్ధంగా ఉంచుకోవాలి. దివ్యాంగులు, ఎన్‌సీసీ, క్రీడా కోటాకు అర్హులైనవారు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఈ నెల 19న విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇతరులు 19, 20 తేదీల్లో విజయవాడతో సహా విశాఖపట్నం ప్రభుత్వ పాలిటెక్నిక్, కడప ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలల్లోని హెల్ప్‌లైన్ సెంటర్లలో ఉదయం 9 గంటలకు సిద్ధంగా ఉండాలి. 1వ ర్యాంకు నుంచి చివరి ర్యాంక్ వరకు అందరికీ ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని నాగరాణి తెలిపారు.

ఫొటో షూట్‌లకు యమా క్రేజ్!

- ప్రీ వెడ్డింగ్, పోస్ట్ వెడ్డింగ్ షూట్‌లకు పెరిగిన ఆసక్తి
- వాటి కోసం ఎంత ఖర్చుకైనా వెనుకాడని యువత
- కళకళలాడుతున్న పర్యాటక ప్రాంతాలు
- ఆకర్షణీయ సెట్టింగ్‌లతో ప్రత్యేకంగా స్టూడియోలు కూడా ఏర్పాటు.. పెరిగిన ఉపాధి



సాక్షి, అమరావతి: ఒకప్పుడు పెళ్లి అంటే పందిళ్లు, తప్పెట్లు, తాళాలు, తలంబ్రాలు, మూడు ముళ్లు, ఏడు అడుగులతో పాటు రుచికరమైన భోజనం, గుర్తుంచుకునేలా కొన్ని ఫొటోలు. కానీ ఇప్పుడు వాటన్నింటితో పాటు కళ్లు చెదిరే లొకేషన్లలో ప్రీ, పోస్ట్ వెడ్డింగ్ షూట్‌లు కూడా కలిపితేనే 'అసలైన పెళ్లి' అని యువ జంటలు అంటున్నాయి. పెళ్లికి ముందు(ప్రీ వెడ్డింగ్), ఆ తర్వాత(పోస్ట్ వెడ్డింగ్) తీసే ఫొటోలు, వీడియోల కోసం ఎంత దూరమైనా, ఎంత ఖర్చుకైనా వెనకాడటం లేదు. ఇప్పుడు ఎక్కడ చూసే ఇదే క్రేజ్. ఇందులో కూడా ఎప్పటికప్పుడు ట్రెండ్ సెట్ చేస్తున్నారు. పెళ్లి అనే కాదు.. పుట్టినరోజుతో పాటు శుభకార్యక్రమం ఏదైనా సరే.. ఫొటో, వీడియో షూట్‌లకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. అందమైన ప్రాంతాలను ఎంపిక చేసుకుని.. ఫొటో షూట్‌లకు వెళ్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలోని సముద్ర తీరాలు, నదులు, రిసార్టులు, పార్కులు ప్రస్తుతం ఫొటో షూట్‌లతో కళకళలాడుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలోని లంబసింగి, అరకు, పాడేరు, చింతపల్లి, మారేడుమిల్లి, రంపచోడవరంతో పాటు నల్లమల, శేషాచలం అటవీ ప్రాంతాలు కూడా యువ జంటల ఫొటో షూట్‌లకు అడ్డాలుగా మారిపోయాయి. మరికొందరైతే ఈ షూట్‌ల కోసం ఫొటోగ్రాఫర్లను వెంటబెట్టుకొని దేశ, విదేశాలకు కూడా వెళ్లివస్తున్నారు. ట్రెండ్‌కు తగ్గట్లు సినీ పాటలకు స్టెప్పులు వేస్తూ.. తమ ప్రేమను, అనుబంధాన్ని వ్యక్తం చేసేలా ఫొటోలు తీయించుకుంటూ మురిసిపోతున్నారు.

షూట్‌ల కోసం ప్రత్యేక స్టూడియోలు..

సినిమాలను తలపించేలా తీస్తున్న ఈ ఫొటో, వీడియో షూట్‌ల కోసం రాష్ట్రంలోని చాలా చోట్ల ప్రత్యేకంగా స్టూడియోలు కూడా ఏర్పాటయ్యాయి. వివిధ దేశాలు, రాష్ట్రాల్లోని అందమైన ప్రదేశాలు, భవనాలను పోలిన నిర్మాణాలను ఈ స్టూడియోల్లో ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ ఈ స్టూడియోలు వెలిశాయంటే.. ఫొటో షూట్‌లకు ఉన్న క్రేజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇటీవల భీమవరంలో మూడు, పాలకొల్లులో రెండు, కాకినాడలో మూడు స్టూడియోలు ఏర్పాటయ్యాయి. ఇంకా పలు చోట్ల స్టూడియోలు నిర్మాణంలో ఉన్నాయి. దూర ప్రాంతాలకు వెళ్లలేని వారు.. ఈ స్టూడియోలకు వెళ్లి ఫొటోలు, వీడియోలు తీయించుకుంటున్నారు.

ఖర్చుకు వెనుకాడడం లేదు..

ప్రస్తుతం ప్రీ వెడ్డింగ్ షూట్‌లకు భారీ క్రేజ్ ఉంది. 90 శాతం జంటలు పెళ్లితో పాటు ప్రీ వెడ్డింగ్, పోస్ట్ వెడ్డింగ్ షూట్‌లను కోరుకుంటున్నారు. ఇందుకోసం రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు పైగా ఖర్చు చేస్తున్నారు. వారి ఆసక్తికి తగినట్లే అందమైన లొకేషన్లలో ఫొటోలు, వీడియోలు తీసి.. ట్రైలర్లు(చిన్న వీడియోలు)గా మార్చి.. శుభ కార్యక్రమానికి ముందే అందిస్తున్నాం. దీంతో వాటిని సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసి.. ఆహ్వానాలుగా ఉపయోగిస్తున్నారు.

– షేక్ గౌస్‌బాషా, ఫొటోగ్రాఫర్

కరోనాను అడ్డుకునే స్ప్రే

వాషింగ్టన్: కరోనా వైరస్ ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించకుండా అడ్డుకునే కొత్త రకం అణువులను అమెరికాలోని జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ ఇంజనీర్లు అభివృద్ధి చేశారు. సన్నగా, పోగుల మాదిరిగా ఉండే వీటిని సుప్రా మాలిక్యులార్ ఫిలమెంట్స్‌గా (ఎస్ఎంఎఫ్) పిలుస్తున్నారు. వీటిని ముక్కులోకి స్ప్రే చేయడం ద్వారా కరోనాతో పాటు సార్స్ తదితర వైరస్‌లను కూడా సమర్థంగా అడ్డుకోవచ్చని వారు చెబుతున్నారు. ''కరోనా శ్వాస ద్వారానే సోకుతుందన్నది తెలిసిందే. ఎస్ఎంఎఫ్ స్పాంజ్ మాదిరిగా కరోనా వంటి వైరస్‌లను పీల్చుకుంటుంది. తద్వారా అవి ఊపిరితిత్తుల్లోని కణాలతో కలిసిపోయి వ్యాధి కారకాలుగా మారకుండా చూస్తుంది'' అని వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ హాంగాంగ్ కుయ్ వివరించారు. వీటిని ఇప్పటికే ఎలుకలపై విజయవంతంగా ప్రయోగించి చూశారట. కరోనా వైరస్ సాధారణంగా ఊపిరితిత్తుల్లోని కణాల్లో ఉండే ఏస్2గా పిలిచే రిసెప్టర్‌లోకి తొలుత చొచ్చుకుపోతుంది. తద్వారా కణంలోకి ప్రవేశించి వృద్ధి చెందుతుంది. తాజాగా అభివృద్ధి చేసిన ఎస్ఎంఎఫ్‌ల్లో ఫిలమెంట్లలోనూ ఇలాంటి సూడో రిసెప్టర్లుంటాయి. కరోనా వైరస్ లోనికి తమవైపు ఆకర్షించి అక్కడే నిలువరిస్తాయి. కరోనా తాలూకు అన్ని వేరియంట్లనూ ఇది సమర్థంగా అడ్డుకుంటుందని పరిశోధకులు చెబుతున్నారు.

క్లుప్తంగా...

చైనాలో కరోనా కేసులు ఏకంగా 90 కోట్లు!

బీజింగ్: చైనాలో ఈ నెల 11వ తేదీ నాటికి అక్షరాలా 90 కోట్ల మంది కోవిడ్–19 వైరస్ బారిన పడ్డారు. పెకింగ్ యూనివర్సిటీ నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం బయటపడింది. ఈ మేరకు వర్సిటీ ఒక నివేదికను విడుదల చేసింది. దేశ జనాభాలో 64 శాతం మందికి వైరస్ సోకిందని వెల్లడించింది. అత్యధికంగా గాన్సూ ప్రావిన్స్‌లో 91 శాతం మందికి కరోనా సోకింది. యునాన్ ప్రావిన్స్‌లో 84 శాతం మంది, కింఘాయ్ ప్రావిన్స్‌లో 80 శాతం మంది వైరస్ ప్రభావానికి గురయ్యారు. చైనాలో కొత్త సంవత్సరం ఈ నెల 23న ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో లక్షలాది మంది జనం పట్టణాల నుంచి సొంత గ్రామాలకు తరలి వెళ్తున్నారు. ఇకపై గ్రామీణ ప్రాంతాల్లో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉన్నట్లు అంటువ్యాధుల నిపుణుడొకరు హెచ్చరించారు. కరోనా కొత్త వేవ్ ఉధృతి రెండు నుంచి మూడు నెలలపాటు కొనసాగే అవకాశం ఉందని చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ మాజీ అధిపతి జెంగ్ గువాంగ్ తెలిపారు.

ఢిల్లీ కారు ప్రమాద ఘటన.. 11 మంది పోలీసులపై వేటు

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో అత్యంత అమానుషంగా 12 కి.మీ. కారు కింద ఈడ్చుకెళ్లి ఒక యువతి నిండు ప్రాణాలు బలైన ఘటనలో 11 మంది పోలీసులపై సస్పెన్షన్ వేటు పడింది. కారు ప్రయాణించిన మార్గంలో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది అందరినీ సస్పెండ్ చేయాలని కేంద్ర హోం శాఖ ఆదేశించింది. దాంతో మూడు పీసీఆర్ వ్యాన్లలో గస్తీ తిరుగుతున్న ఆరుగురు పోలీసులు, రెండు పికెట్ల దగ్గరున్న అయిదుగురిని సస్పెండ్ చేశారు

5 సెం.మీ. కుంగిన జోషీమఠ్

న్యూఢిల్లీ: ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్ పట్టణం కేవలం 12 రోజుల్లో 5.4 సెంటీమీటర్ల మేర కుంగిపోయినట్లు ఇస్రో పేర్కొంది. 2022 ఏప్రిల్ నుంచి నవంబర్ దాకా 8.9 సెంటీమీటర్లు కుంగినట్లు ఇస్రో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్ఆర్ఎస్సీ) ప్రాథమిక అధ్యయనంలో తేలింది. 2022 డిసెంబర్ 27 నుంచి 2023 జనవరి 8 మధ్య 5.4 సెంటీమీటర్లు కుంగినట్లు పేర్కొంది. కార్టోశాట్–2ఎస్ శాటిలైట్ చిత్రీకరించిన ఫొటోల ద్వారా దీన్ని నిర్ధారించారు.

మహారాష్ట్రలో రోడ్డు ప్రమాదం.. 10 మంది దుర్మరణం


ముంబై/నాసిక్: మహారాష్ట్రలో షిర్డీకి వెళ్తున్న ప్రైవేట్ టూరిస్ట్ నాసిక్ జిల్లా పథారె శివార్ గ్రామం వద్ద శుక్రవారం ట్రక్కును ఢీకొనడంతో 10 మంది దుర్మరణం పాలయ్యారు. 22 మంది గాయపడ్డారు. ప్రమాద తీవ్రతకు ట్రక్కు, బస్సు పూర్తిగా నుజ్జయ్యాయి. బస్సు అతివేగం వల్లే ప్రమాదం జరిగినట్లు ఒక ప్రయాణికుడు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రధాని సహాయ నిధి నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున సాయం అందజేస్తామని మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే అన్నారు.

ఎల్విస్ ప్రెస్లీ కూతురు లీసా మేరీ మృతి



లాస్‌ఏంజెలెస్: లెజెండరీ గాయకుడు ఎల్విస్ ప్రెస్లీ ఏకైక కూతురు లీసా మేరీ ప్రెస్లీ(54) గురువారం చనిపోయారు. అస్వస్థతకు గురైన తన కూతురు లాస్‌ఏంజెలెస్‌లోని ఓ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారని ఆమె తల్లి నటి, ప్రిసిల్లా ప్రెస్లీ వెల్లడించారు. తండ్రి రూపురేఖలు, గళంతో వృత్తిపరంగా ఆయన అడుగుజాడల్లోనే నడిచిన లీసా మేరీ..2000 సంవత్సరాల్లో తన సొంత రాక్ ఆల్బమ్‌లను విడుదల చేశారు. ఇన్ ది ఘెట్టో, డోన్ట్ క్రై డాడీ వంటి రికార్డుల్లో తండ్రి ఎల్విస్‌తోపాటు ఆమె పాడారు. మైకేల్ జాక్సన్, నికొలస్ కేజ్‌లతో పాటు నలుగురిని పెళ్లాడి, కొంతకాలానికే విడిపోయారు. ఈమెకు నలుగురు సంతానం కలిగారు.

మీనమేషాలే లెక్కిస్తున్నారు



ఇంకా పట్టాలెక్కని జనగణన

- కరోనా పేరుతో రెండేళ్ల ఆలస్యం
- ఉధృతి తగ్గినా పట్టించుకోని కేంద్రం

ఎస్.రాజమహేంద్రారెడ్డి

'అనుకున్నవి అనుకున్నట్టు జరిగితే దేశం ఎప్పుడో బాగుపడేది'
– కామారెడ్డి టౌన్‌ప్లానింగ్ కేసులో తెలంగాణ హైకోర్టు వ్యాఖ్య

అవును కదా! తరచి తరచి ఆలోచిస్తే న్యాయస్థానం వ్యాఖ్యతో ఏకీభవించక తప్పదు. వ్యక్తుల నుంచి రాజ్యం దాకా ఇదే తాత్సారం. ఏదో అనుకోవడం. ఇంకేదో అవుతుందని వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ పోవడమే కాకుండా, వాటికి కారణాలు వెతకడం అలవాటైపోయింది. ఒక దేశం సుభిక్షంగా ఉండాలంటే ఆ దేశంలోని ప్రజలు కనీస స్థాయిలోనైనా సంతోషంగా ఉండాలి. వంద కోట్ల పైగా జనాభా ఉన్న భారత్ లాంటి దేశంలో అంత మంది ప్రజల స్థితిగతులు, ఆర్థిక హెచ్చుతగ్గులు, ఉపాధి తీరుతెన్నులూ క్షుణ్నంగా తెలిసి ఉండాలి. ఒక మనిషి అతి సాధారణ జీవితం గడపాలన్నా కూడూ గూడూ కనీసావసరాలు. ఇలాంటి వివరాలు, గణాంకాలు చేతిలో ఉంటేనే ఏ ప్రభుత్వమైనా సంక్షేమ ఫలాలు ఎవరికి అత్యవసరమో, అవసరమో, అవసరం లేదో ఇదమిత్థంగా తేల్చుకోగలుగుతుంది. సరైన దిశలో సరైన చర్యలు చేపట్టగలుగుతుంది. దీనికి లెక్కలు కావాలి. అవే జనాభా లెక్కలు. ఈ లెక్కలు చేతిలో ఉంటే ప్రజల బతుకు లెక్కలు సరిచేసే వీలు చిక్కుతుంది. ఏడాది తిరిగేసరికి గ్రామాలకు గ్రామాలు వలసలతో వెలవెలబోతున్నాయి. ఆ బరువుతో పట్టణాలు ఇరుకైపోతున్నాయి. ఉపాధి వేటలో కష్టాలు తరుముకొస్తున్నాయి. గ్రామాల, పట్టణాల ముఖచిత్రాలు ఇంత వేగంగా మారుతుంటే జనగణన మరింత వేగంగా సాగాలి కదా! కానీ దేశంలో చివరిసారిగా ఈ కసరత్తు జరిగింది 2011లో. అంటే 11 ఏళ్ల కిందట! 2019లో జనగణనకు కేంద్రం ప్రణాళికలు వేసింది. 2021కల్లా ముగించాలని నిర్ణయించింది. ఇప్పుడు మనం 2023లో ఉన్నాం. కానీ ఆ దిశగా తొలి అడుగు కూడా పడలేదు. అనుకున్నది అనుకున్నట్టు జరిగితే ఈసరికి ఆ అనుకున్నదేదో పూర్తయిపోయి ఉండేది. ఎందుకలా జరగలేదు? ఒకసారి చూద్దాం...

అంతా సిద్ధంగానే ఉన్నా...

నిజానికి 2021లోగా జనభా గణన పూర్తి చేయాలని కేంద్రం 2019లోనే నిర్ణయించడమే గాక రూ.8,754.23 కోట్లు కేటాయించింది కూడా. ఈ కసరత్తుకు 33 లక్షల మంది అవసరమని అంచనా వేసింది. వారిని ఏయే రంగాల నుంచి సమీకరించాలో కూడా నిర్ణయానికి వచ్చింది. మొత్తం ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రణాళికలు వేసింది. 2020 ఆగస్టు నుంచి సెప్టెంబర్ దాకా తొలి దశ, 2021 ఫిబ్రవరిలో రెండో దశ పూర్తి చేయాలన్నది ఆలోచన. ప్రణాళికలన్నీ కాగితం మీద భేషుగ్గా కుదిరాయి. కానీ అనూహ్యంగా కరోనా మహమ్మారి విరుచుకుపడటంతో జన గణనను వాయిదా వేయాల్సి వచ్చింది. 2020లో కరోనా తొలి వేవ్, 2021లో రెండో వేవ్ వల్ల కార్యక్రమం అటకెక్కింది. నిజానికి కరోనా కల్లోలం నడుమే చైనా, అమెరికా, బ్రిటన్ వంటి చాలా దేశాలు 2020లోనే జనాభా లెక్కల ప్రక్రియను ముగించాయి! మన దగ్గర కనీసం 2022లో అయినా ఆ మహా కార్యాన్ని పూర్తి చేసి ఉంటే బాగుండేది. కరోనా నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదన్న సాకుతో తప్పించుకోవడం కుదరదు. ఎందుకంటే గతేడాది ఉత్తరప్రదేశ్ వంటి అతి పెద్ద రాష్ట్రంతో పాటు గుజరాత్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవాల్లో శాసనసభ ఎన్నికలు దిగ్విజయంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఎన్నికలకు అడ్డురాని కరోనా భయం జన గణనకు మాత్రమే ఎలా అడ్డంకి అయింది? సూక్ష్మంగా చెప్పాలంటే ఎన్నికలు అనుకున్నట్టు జరిగాయి. జనాభా గణన అనుకున్నట్టు జరగలేదు. దీనిపై కేంద్రం ఈ రోజుకూ కిమ్మనకుండానే ఉంది. అంటే ఇప్పట్లో ఆ ఊసే లేదని కూడా స్పష్టమవుతోంది. వచ్చే ఏడాది (2024) సాధారణ ఎన్నికలుండటంతో ఆ ఏడాదీ జన గణన లేనట్టే. ఒకవైపు బిహార్లో కుల గణనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నడుం బిగించిన సంగతి తెలిసిందే. మరి

పదేళ్లకోసారి...

పదేళ్లకోసారి జనగణన చేయడం ఆనవాయితీగా వస్తోంది. మన దేశంలో తొలిసారిగా 1872లో జనాభా లెక్కలకు శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత క్రమం తప్పకుండా పదేళ్లకోసారి నిర్వహిస్తూనే ఉన్నారు. 1941 (రెండో ప్రపంచ యుద్ధం), 1961 (చైనా యుద్ధం), 1971 (బంగ్లాదేశ్ విమోచన యుద్ధం)ల్లో కొన్ని ఇబ్బందులు ఎదరైనా పదేళ్ల ఆనవాయితీ తప్పలేదు. ఈసారి లెక్క తప్పింది. ఇంకోసారి తప్పదన్న గ్యారెంటీ లేదు! అయినా అనుకున్నది అనుకున్నట్టు జరిగి ఉంటే ఈసారికి గణాంకాలన్నీ మన చేతిలో ఉండేవి.

అలాంటి చొరవ కేంద్రం ఎందుకు తీసుకోలేకపోతోంది? ఈ ఏడాది మరో 9 రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలున్నాయి. ఇలా ఎన్నికల నిర్వహణలో చూపించే చొరవ జనాభా సేకరణలో ఎందుకు చూపించలేక పోతున్నారనేదే మిలియన్ డాలర్ల ప్రశ్న. దేశ ప్రజల స్థితిగతులపై ఎన్నికలకు ముందే కొత్త లెక్కలు బహిర్గతమైతే ఎన్నికల్లో సమీకరణలు మారిపోతాయనా? ప్రతిపక్షాలకు చేజేతులా గణాంకాల అస్త్రం అందించినట్టు అవుతుందనా?

అంత ఈజీ కాదు...

పోనీ, కేంద్రం తక్షణ కర్తవ్యంగా ఇప్పటికిప్పుడు రంగంలోకి దిగి వచ్చే ఏడాదే జనాభా గణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నా అదంత సులువు కాదు. ఎందుకంటే జన గణనకు ఏడాది ముందే గృహాల జాబితా తయారు చేయాల్సి ఉంటుంది. 2011 ఫిబ్రవరిలో జనాభా సేకరణ జరగడానికి ముందే, అంటే 2010లో ఆవాసాల గుర్తింపును కేంద్రం పూర్తి చేసింది. నిజానికి గృహాలను గుర్తించడమే పెద్ద సమస్య. అయితే నేటి డిజిటల్ యుగంలో ఈ ప్రక్రియ కొంత వేగంగా జరగడానికి ఆస్కారముంది. ఆయా రాష్ట్రాలు తమ పరిపాలనా పరిధులకు జూన్ 30లోగా తుది రూపు ఇవ్వాలని భారత రిజిస్ట్రార్ జనరల్, సెన్సెస్ కమిషనర్ ఆదేశించినట్టు సమాచారం. అంటే గృహాలను గుర్తించే కార్యక్రమానికి జూన్ తర్వాతే వీలుపడుతుంది. ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించడం కన్నా మొబైల్ యాప్ ద్వారా ఈ పనిని సులువుగా చేయవచ్చు. కచ్చితమైన సమాచారాన్ని రాబట్టేలా ప్రశ్నావళి రూపొందించాల్సి ఉంటుంది. జనాభా లెక్కల సేకరణలో భాగంగా 1951లో 13 ప్రశ్నలుండేవి. ఇప్పుడవి 31కి పెరిగాయి. హైటెక్ హంగులను ఉపయోగించుకుని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా జనాభా గణన చేపడితే సంక్షేమ ఫలాలకు అర్హులైన ప్రజలందరికీ మేలు చేసినట్టవుతుంది.

ఆ పని నేను చేయలేదు

- 'ఎయిరిండియా' నిందితుడు మిశ్రా
- బాధితురాలి పనే కావచ్చని వాదన



న్యూఢిల్లీ: ఎయిరిండియా విమానంలో మహిళా ప్రయాణికురాలిపై మూత్రం పోసిన ఘటనలో నిందితుడు శంకర్ మిశ్రా అడ్డం తిరిగాడు. ''నేనా నేరమే చేయలేదు. మూత్రం పోయలేదు. బహుశా ఆమే పోసుకుని ఉంటుంది'' అని కోర్టుకు తెలిపాడు. మిశ్రా కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు నిరాకరిస్తూ మెట్రోపాలిటన్ మేజిస్టీరియల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలంటూ పోలీసులు వేసిన పిటిషన్‌పై శుక్రవారం అడిషనల్ సెషన్స్ కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. మిశ్రా తరఫున సీనియర్ లాయర్ రమేశ్ గుప్తా వాదించారు. 'శంకర్ మిశ్రా నిందితుడు కాదు. మరెవరో ఆ నేరం చేసి ఉంటారు. లేదా బాధితురాలే మూత్రం పోసుకుని ఉంటుంది. కొందరు డ్యాన్సర్లకు మాదిరిగానే ఆమెకు కూడా ఈ బలహీనత ఉండి ఉంటుంది. సీట్ల అమరికను బట్టి మామూలుగా ఆమె సీటు వద్దకు వెళ్లి మూత్రం పోసే వీలు కూడా ఉండదు. బాధితురాలు కూడా ఇందుకు సంబంధించి ఫిర్యాదు చేయలేదు. కానీ, పోలీసులు, మీడియా కలిసి ఈ కేసును జోక్‌లాగా మార్చారు. పరారీలో ఉన్నాడంటూ బెంగళూరు వెళ్లి అరెస్ట్ చేయడానికి ఇదేమన్నా మర్డర్ కేసా?' అంటూ వాదించారు. అయితే, 'శంకర్ మిశ్రా, అతడి కుటుంబంతో మాట్లాడేందుకు ఎంతగానో ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అతడు ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నాడు. అతడు విమానంలోకి రావడానికి ముందే ఏమైనా తాగాడా? ఎలా తాగాడు? ఘటన తర్వాత ఎక్కడ దాక్కున్నాడు? అతడికి సహకరించిన వారెవరు?' వంటి వివరాలు తెలుసుకునేందుకు అతడిని విచారించాల్సి ఉంది. విచారణ సమయంలో అతడిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించం' అని పోలీసులు కోర్టుకు తెలిపారు. మిశ్రా ఈ విషయాలను మేజిస్ట్రేట్ కోర్టులో చెప్పలేదని అడిషనల్ సెషన్స్ జడ్జి హర్‌జ్యోత్ సింగ్ భల్లా అన్నారు. కాబట్టి మరోసారి ఆ కోర్టును ఆశ్రయించాలని సూచించారు. నవంబర్ 26వ తేదీన న్యూయార్క్–న్యూఢిల్లీ విమానంలో మద్యం మత్తులో ఉన్న శంకర్ మిశ్రా సహ ప్రయాణికురాలిపై మూత్రం పోసినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఆ ఘటనపై కొందరు తోటి ప్రయాణికులు మిశ్రాను వేలెత్తి చూపడంతోపాటు బాధితురాలితో నిందితుడు వాట్సాప్ చాట్ కూడా చేశాడు. దీంతో, ఆ రోజు జరిగింది వాస్తవమేనని తేలింది. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు జనవరి 4న ఢిల్లీ పోలీసులు మిశ్రాపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

'పార్లమెంటును నిర్దేశించలేం'

న్యూఢిల్లీ: ఫలానా చట్టం చేయాలంటూ పార్లమెంటుకు నిర్దేశాలు జారీ చేయలేమని సుప్రీంకోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. చట్టాలు చేయడం పూర్తిగా శాసన వ్యవస్థ పరిధిలోని అంశమేనని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్.నరసింహ ధర్మాసనం స్పష్టం చేసింది. లా కమిషన్‌ను చట్టబద్ధమైన సంస్థగా ప్రకటించడంతో పాటు తక్షణం చైర్మన్, సభ్యులను నియమించేలా కేంద్రాన్ని ఆదేశించాలంటూ దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు నిరాకరించింది. 22వ లా కమిషన్‌ను ఇప్పటికే ఏర్పాటు చేసినట్టు అటార్నీ జనరల్ నివేదించారని గుర్తు చేసింది.

సమాజాన్ని చీలుస్తున్నాయి

చానళ్ల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

- టీఆర్పీయే పరమావధిగా మారింది
- ప్రతిదాన్నీ సంచలనం చేస్తున్నాయి
- వాటిపై నియంత్రణలేమి శోచనీయం
- స్వేచ్ఛాయుత మీడియా తక్షణావసరం
- పెను సమస్యగా విద్వేష వ్యాఖ్యలు
- వ్యాప్తి చేసే చానళ్లపై కఠిన చర్యలు
- కేంద్రానికి ధర్మాసనం ఆదేశం



న్యూఢిల్లీ: వార్తల ప్రసారంలో పలు చానళ్ల తీరును ఆక్షేపిస్తూ సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాధ్యతారాహిత్యంతో అవి సమాజాన్ని చీలుస్తున్నాయంటూ ఆగ్రహించింది. విద్వేష ప్రసంగాలకు అడ్డుకట్ట వేసేలా చూడటంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై న్యాయమూర్తులు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ బి.వి.నాగరత్నలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. విద్వేష ప్రసంగాలు సమాజం పాలిట పెను బెడదగా పరిణమించాయంటూ ఈ సందర్భంగా మండిపడింది. వీటికి ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకట్ట వేయాల్సిందేనని స్పష్టం చేసింది. బాధ్యతారాహిత ప్రసారాలతో సమాజంలో సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి విఘాతం కలిగించే చానళ్లపై చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. ''మనకు కావాల్సింది సంతులనంతో కూడిన స్వేచ్ఛాయుతమైన మీడియా. కానీ హెచ్చు టీఆర్పీ రేటింగులు సాధించడమే ఈ రోజుల్లో వార్తల కవరేజీకి పరమావధిగా మారింది. అందుకోసం చానళ్లు తమలో తాము పోటీ పడుతూ ప్రతిదాన్నీ సంచలనాత్మంగా మారుస్తున్నాయి. చాలాసార్లు టీవీల్లో లైవ్ చర్చల్లో యాంకర్లు తామే సమస్యలో భాగంగా మారిపోతున్నారు. ప్యానల్లోని వ్యక్తులు మాట్లాడుతుండగానే ఇష్టారాజ్యంగా మ్యూట్ చేస్తున్నారు. వారికి తమ వాదన విన్పించే అవకాశమే ఇవ్వడం లేదు. టీవీ దృశ్య మాద్యమం కావడంతో పత్రికల కంటే చాలా శక్తిమంతమైనది. వీక్షకులను ఎంతో ప్రభావితం చేయగలుగుతుంది. దురదృష్టవశాత్తూ ప్రేక్షకుల్లో చాలామంది పరిణతి ఉన్నవాళ్లు కాదు. టీవీలు చూపించే దృశ్యాలను చూసి రెచ్చిపోకుండా ఉండటం కష్టం. ఈ నేపథ్యంలో పత్రికలకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాదిరిగా టీవీ ప్రసారాల విషయంలో ఎలాంటి నియంత్రణ వ్యవస్థా లేకపోవడం శోచనీయం'' అంటూ జస్టిస్ జోసెఫ్ ఆందోళన వెలిబుచ్చారు. విద్వేష వ్యాఖ్యల వ్యాప్తి ద్వారా సమస్యలో భాగంగా మారుతున్న టీవీ న్యూస్ యాంకర్లను ప్రసారం నుంచి ఎందుకు తప్పించకూడదని ప్రశ్నించారు. చానళ్ల తీర్పరులుగా మారి విచారణ కూడా జరుపుతున్నాయంటూ ఆక్షేపించారు. ''ఎయిరిండియా విమానంలో తోటి ప్రయాణికురాలిపై మూత్రం పోశాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశాయి. అతనింకా విచారణ ఎదుర్కొంటున్నాడు. ప్రతివారికీ పరువు ప్రతిష్ఠలుంటాయి'' అన్నారు.

పోలీసును పొడిచేసినా పట్టించుకోరా!

ఢిల్లీలో ఇటీవల ఒక పోలీసు అధికారిని చైన్‌స్నాచర్ పట్టపగలు అందరి ముందే పొడిచేసినా ఎవరూ పట్టించుకోలేదని ఒక్కరూ అడ్డుకోలేదని జస్టిస్ నాగరత్న ఆవేదన వెలిబుచ్చారు. ''కానీ చానళ్లలో, బయటా మాత్రం ఎవరు ఏమైనా మాట్లాడే పరిస్థితి నెలకొంది. వార్తా చానళ్లు వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా మన దేశంలో వాటిపై ఇప్పటికీ ఎలాంటి నియంత్రణలూ లేవు. భావ ప్రకటన స్వేచ్ఛ గొప్ప బాధ్యతతో కూడుకుని ఉంటుంది. టీవీ చానళ్లు విద్వేష ప్రసంగాల వ్యాప్తికి పాల్పడి కార్యక్రమాల నియమావళిని ఉల్లంఘిస్తే వాటి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవచ్చు'' అని స్పష్టం చేశారు. ఒకరిపై అలాంటి చర్యలు తీసుకుంటేనే మిగతా వాళ్లంతా దారికొస్తారని జస్టిస్ జోసెఫ్ అభిప్రాయపడ్డారు. గత ఏడాది కాలంలో ఇలాంటి వేలాది ఫిర్యాదులొచ్చాయని, సదరు చానళ్లపై చర్యలు కూడా తీసుకున్నామని న్యూస్ బ్రాడ్‌కాస్టర్స్ అసోసియేషన్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. భావ ప్రకటన స్వేచ్ఛ చాలా సున్నితమైన అంశమని ధర్మాసనం పేర్కొంది. దానికి భంగం కలగని రీతిలో చానళ్ల కట్టడికి చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఈ సమస్య ఇప్పటికే కేంద్రం దృష్టిలో ఉందని అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం.నటరాజ్ బదులిచ్చారు. విద్వేష ప్రసంగాలకు చెక్ పెట్టేందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌కు సవరణలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు చెప్పారు.

సమస్యగా మారొద్దు

''ప్రత్యక్ష ప్రసారాల్లో చర్చలు సజావుగా జరిగేలా చూడాల్సిన బాధ్యత యాంకర్‌దే. యాంకరే సరిగా వ్యవహరించకపోతే భిన్నాభిప్రాయాలను అనుమతించరు. అవతలి వక్తను మ్యూట్ చేయడమో, వారిని అసలు ప్రశ్నలే అడగకపోవడమో చేస్తారు. ఇది పక్షపాతమే. ఇలాంటి సందర్భాల్లో యాంకర్లపై ఎన్నిసార్లు చర్యలు తీసుకున్నారు? సమాజంపై ఎంతో ప్రభావం చూపగల అత్యంత బాధ్యతాయుత స్థానాల్లో ఉన్నామని మీడియాలోని వ్యక్తులు అర్థం చేసుకోవాలి. సమస్యలో భాగంగా మారి మనసుకు ఏది తోస్తే అది మాట్లాడొద్దు'' అంటూ ధర్మాసనం హితవు పలికింది.



మాఘ మేళా కోసం యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణీ సంగమం వద్ద వేలాదిగా ఏర్పాటు చేసిన టెంట్లు. ఈ నెల 6న మొదలైన మేళా 45 రోజులపాటు సాగుతుంది.

కన్సాస్ సెనేటర్‌గా ఉషా రెడ్డి



హూస్టన్: అమెరికాలోని కన్సాస్ రాష్ట్ర సెనేటర్‌గా భారతీయ అమెరికన్, విద్యావేత్త ఉషా రెడ్డి (57)బాధ్యతలు చేపట్టారు. డెమోక్రాటిక్ పార్టీ తరఫున బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందంటూ ట్వీట్ చేశారు. ఆమె 2013 నుంచి మన్‌హటన్ సిటీ కమిషన్‌గా కొనసాగుతున్నారు. మేయర్‌గా రెండుసార్లు ఎన్నికయ్యారు. నేషనల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ చాప్టర్ ప్రెసిడెంట్‌గానూ ఉన్నారు. ఉషారెడ్డి 8 ఏళ్లప్పుడు ఆమె కుటుంబం ఏపీలోని రాజమహేంద్రవరం నుంచి అమెరికా వెళ్లింది.

31 నుంచి బడ్జెట్ సమావేశాలు

ఫిబ్రవరి ఒకటిన కేంద్ర బడ్జెట్

సాక్షి, న్యూఢిల్లీ: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. సమావేశాలు జనవరి 31 నుంచి ఏప్రిల్ 6 దాకా కొనసాగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి శుక్రవారం తెలిపారు. తొలి విడత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 14 దాకా, రెండో విడత మార్చి 13 నుంచి ఏప్రిల్ 6 దాకా జరుగుతాయని వివరించారు. 66 రోజుల వ్యవధిలో మొత్తం 27 రోజుల పని దినాల్లో బడ్జెట్ సమావేశాలుంటాయని తెలిపారు. ఆనవాయితీ ప్రకారం మొదటి రోజున పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తొలి ప్రసంగం చేయనున్నారు. ఫిబ్రవరి ఒకటిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ భేటీల్లో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చతో పాటు ఇతర అంశాలపై చర్చ జరుగనుంది. వివిధ విభాగాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలు గ్రాంట్ల కోసం డిమాండ్లను పరిశీలించడానికి, ఆయా మంత్రిత్వ శాఖలు, విభాగాలకు సంబంధించిన నివేదికలను రూపొందించడానికి వీలుగా ఫిబ్రవరి 14 నుంచి మార్చి 12 వరకు విరామం ఉంటుందని ప్రహ్లాద్ జోషి వెల్లడించారు.

ప్రపంచ పటంపై మన పర్యాటకం

టూరిస్టులకు సాదర స్వాగతం: మోదీ

- సుదీర్ఘ నదీ పర్యాటక నౌక 'ఎంవీ గంగా విలాస్' ప్రారంభం
- వారణాసిలో టెంట్ సిటీని కూడా ప్రారంభించిన ప్రధాని మోదీ
- బెంగాల్, యూపీ, బిహార్, అస్సాంలో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన

వారణాసి: అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణానికి ప్రాంతాల మధ్య బలమైన అనుసంధానం అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘమైన ప్రయాణం సాగించే నదీ పర్యాటక నౌక 'ఎంవీ గంగా విలాస్'కు ఆయన శుక్రవారం వర్చువల్‌గా జెండా ఊపారు. ఉత్తరప్రదేశ్‌లోని చారిత్రక నగరం వారణాసి నుంచి నౌక ప్రయాణం ఆరంభమైంది. అలాగే వారణాసిలో గంగా నది ఒడ్డున నిర్మించిన టెంట్ సిటీని ప్రధాని మోదీ ప్రారంభించారు. అంతేకాకుండా పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, బిహార్, అస్సాంలో రూ.1,000 కోట్లకుపైగా విలువైన పలు ఇన్‌లాండ్ వాటర్ వేస్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడంతోపాటు మరికొన్నింటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ.. కాశీ–దిబ్రూగఢ్ నదీ పర్యాటక నౌకతో ఉత్తర భారతదేశంలోని పర్యాటక ప్రాంతాలకు ఇక ప్రపంచ టూరిజం పటంపై ప్రత్యేక స్థానం లభిస్తుందని ఉద్ఘాటించారు. ఆయా ప్రాంతాల అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందన్నారు. నరేంద్ర మోదీ ఇంకా ఏం చెప్పారంటే..

నమామి గంగా, అర్థ్ గంగా

''భారతీయుల జీవితాల్లో పవిత్ర గంగా నదికి ఎనలేని ప్రాముఖ్యత ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గంగానది పరిసర ప్రాంతాలు అభివృద్ధిలో వెనుకబడ్డాయి. అభివృద్ధి లేక ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు పెరిగాయి. సమస్య పరిష్కారానికి రెండంచెల వ్యూహం అమలు చేస్తున్నాం. అందులో ఒకటి గంగా నది ప్రక్షాళన కోసం ఉద్దేశించిన 'నమామి గంగా' పథకం. మరొకటి 'అర్థ్ గంగా'. నదీ తీర రాష్ట్రాల్లో ఆర్థిక ప్రగతిని పెంపొందించే వాతావరణం సృష్టిస్తున్నాం. గంగా విలాస్ నౌకలో విహరించేందుకు 32 మంది స్విట్జర్లాండ్ వాసులు ఒప్పందం కుదుర్చుకోవడం సంతోషకరం. అన్ని దేశాల నుంచి పర్యాటకులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

పర్యాటకంలో కొత్త యుగానికి ఆరంభం

గంగా నదిలో పర్యాటక నౌక ప్రయాణం ప్రారంభం కావడం ఒక మైలురాయి లాంటి సందర్భం. భారతదేశ పర్యాటక రంగంలో కొత్త యుగానికి ఇదొక ఆరంభం. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకుంటే కొత్త ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. దేశంలోని నదులు జల శక్తికి, వాణిజ్యానికి, పర్యాటకానికి కొత్త ఊపును తీసుకురానున్నాయి. 2014 కంటే ముందు జలమార్గాలపై పాలకులు దృష్టి పెట్టలేదు. 2014 తర్వాత జలమార్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం. జాతీయ జలమార్గాలను ఐదు నుంచి 111కు పెంచాం. జలమార్గాల్లో సరుకు రవాణా 30 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి మూడింతలు పెరిగింది''.



51 రోజులు.. రూ.55 లక్షలు

గంగా విలాస్ నౌకలో ప్రయాణానికి రూ.55 లక్షలు ఖర్చవుతుంది! 2024 మార్చి దాకా నౌక మొత్తం ఇప్పటికే బుక్ అయ్యిందని నిర్వహణ సంస్థ అంతారా లగ్జరీ రివర్ క్రూయిజెస్ పేర్కొంది. ఇది పట్నా, సాహిబ్‌గంజ్, కోల్‌కతా, ఢాకా, గౌహతి గుండా ప్రయాణిస్తుంది. 50 టూరిస్టు కేంద్రాలు, ప్రపంచ వారసత్వ కట్టడాలను సందర్శించవచ్చు. 18 సూట్లుండే ఈ నౌకలో 36 మంది ప్రయాణించవచ్చు. కాశీలో పర్యాటకులకు వసతి కల్పించడానికి ఉద్దేశించిన టెంట్ సిటీ ఏటా అక్టోబర్ నుంచి జూన్ దాకా అందుబాటులో ఉంటుంది. అన్ని ఘాట్ల నుంచి పడవల్లో టెంట్ సిటీకి చేరుకోవచ్చు.

గ్లోబల్ సౌత్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తాం

గ్లోబల్ సౌత్ సదస్సులో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి 'గ్లోబల్ సౌత్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. శుక్రవారం గ్లోబల్ సౌత్ సదస్సు ముగింపు కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. కోవిడ్–19 మహమ్మారి, ధరల పెరుగుదల, భౌగోళిక రాజకీయ పరిస్థితులు అభివృద్ధి చెందుతున్న దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని గుర్తుచేశారు. వాతావరణ సంక్షోభం, అప్పుల సంక్షోభానికి కారణమయ్యే ప్రపంచీకరణను అభివృద్ధి చెందుతున్న దేశాలు కోరుకోవడం లేదన్నారు. అస్థిరమైన భౌగోళిక రాజకీయాల వల్ల మన దేశాలు అభివృద్ధిపై సరిగ్గా దృష్టి పెట్టలేకపోతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలంటే ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి వంటి అంతర్జాతీయ సంస్థలను మూలం నుంచి సంస్కరించాలని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గ్లోబల్ సౌత్ సదస్సులో 120కి పైగా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంతృప్తికర స్థాయిలో ఈహెచ్ఎస్



- ఈహెచ్ఎస్ అమలులో సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాలతో చర్చించండి
- వైఎస్సార్ ఆరోగ్యశ్రీ నూతన వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లను 26 కల్లా పూర్తిచేయాలి
- కనీసం ఐదు వైద్య కళాశాలల పనులు మార్చికల్లా పూర్తి
- రూ.275కోట్ల ఆర్థిక సంఘం నిధులను ఈ నెలాఖరుకల్లా విడుదల చేయాలి
- ఎన్జీఓలకు మహాప్రస్థానం వాహనాల నిర్వహణ బాధ్యత
- వివిధ శాఖల సమీక్షలో సీఎస్ జవహర్‌రెడ్డి

సాక్షి, అమరావతి : రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు సంతృప్తికర స్థాయిలో ఆరోగ్య పథకం అమలుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కేఎస్ జవహర్‌రెడ్డి ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఈ శాఖలపై శుక్రవారం సీఎస్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వోద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) అమలులో పలు సమస్యలున్నాయని, వాటిని తక్షణమే పరిష్కరించాలని వివిధ ఉద్యోగ సంఘాల నేతలు విజ్ఞాపనలు ఇచ్చారని.. అందువల్ల వారితో సమావేశమై సాధ్యమైనంత మేర వాటిని పరిష్కరించాలని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును ఆదేశించారు. అలాగే, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆరోగ్యశ్రీ నూతన వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లను రూపొందించే పనులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల్లో కియోస్క్‌ల స్థాపన పనులనూ ఈనెల 26 కల్లా పూర్తిచేయాలని ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు సీఈఓను జవహర్‌రెడ్డి ఆదేశించారు.

ఆ ఐదు కాలేజీల పనులు పూర్తిచేయండి

ఇక వివిధ వైద్య కళాశాలల నిర్మాణ పనులను ఆయన సమీక్షిస్తూ.. విజయనగరం, మచిలీపట్నం, రాజమండ్రి, ఏలూరు, నంద్యాల వైద్య కళాశాలల పనులను ఈ మార్చి నెలాఖరుకల్లా పూర్తిచేయాలని ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ డీ.మురళీధర్‌రెడ్డిని ఆదేశించారు. ఇందుకు నిధుల విషయంలో జాప్యంలేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ కార్యదర్శి సత్యనారాయణకు సూచించారు. అంతేకాక.. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం) నిధులను క్లెయిమ్ చేసేందుకు, పెండింగ్‌లోనున్న బిల్లులను క్లియర్ చేసేందుకు వీలుగా ఆర్థిక సంఘం నిధులు రూ.275 కోట్లను ఈ నెలాఖరుకల్లా విడుదల చేయాలని సూచించారు.

సారూప్యత బడ్జెట్ పద్దులను విలీనం చేయండి

డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఏపీవీవీపీ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో అందజేసే ఆరోగ్య సేవలు, ఆసుపత్రుల నిర్వహణను సీఎస్ సమీక్షిస్తూ ఈ మూడు విభాగాల పరిధుల్లో సారూప్యం ఉన్న బడ్జెట్ హెడ్లు అన్నింటినీ విలీనంచేసి నిధుల మంజూరులో స్పష్టత, పారదర్శకత ఉండేలా చూడాలని ఆర్థికశాఖను ఆదేశించారు. అలాగే, ఈ మూడు విభాగాల్లో పనిచేసే ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపు, అందుకు మంజూరు చేయాల్సిన నిధులు, పెండింగ్ ఫైళ్ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపైనా సీఎస్ చర్చించారు. పారిశుధ్య నిర్వహణతోపాటు డైట్, తాగునీరు, విద్యుత్, లినెన్-లాండ్రీ సర్వీస్ చార్జీల చెల్లింపులపైనా సీఎస్ చర్చించారు. ఇక మహాప్రస్థానం వాహనాలతోపాటు 104, 108 అంబులెన్స్‌ల నిర్వహణ బాధ్యతలను ఎన్జీఓలకు అప్పగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సీఎస్సార్ నిధులను వెచ్చించేందుకు పీఎస్‌యూలతోపాటు ఎన్జీఓలను, ప్రైవేటు ఏజెన్సీలను గుర్తించాలన్నారు. నాన్ కమ్యూనికబుల్ వ్యాధుల స్క్రీనింగ్ కోసం ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ సేవలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సీఎస్ సూచించారు. పోస్టులు ఖాళీగా ఉన్నచోట కాంట్రాక్టు ఏఎన్ఎం సేవలను ఉపయోగించుకోవాలన్నారు. 170 స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టులు, వైద్యాధికారుల పోస్టుల భర్తీ విషయంలో కూడా చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు.

● తెలంగాణ

కేసీఆర్‌తో ఒడిశా మాజీ సీఎం భేటీ

సాక్షి, హైదరాబాద్: భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుతో ఒడిశా మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శుక్రవారం ఉదయం ప్రగతిభవన్‌కు చేరుకున్న గిరిధర్ గమాంగ్‌కు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రాజ్యసభ ఎంపీ దామోదర్‌రావు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ భేటీలో జాతీయ రాజకీయాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై చర్చ జరిగింది. సమావేశంలో గమాంగ్ కుమారుడు శిశిర్ గమాంగ్‌తో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు. కాగా బీఆర్ఎస్ విస్తరణలో భాగంగా ఇప్పటికే వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్య నేతలతో కేసీఆర్ వరుస భేటీలు జరుపుతూ జాతీయ రాజకీయాలు, దేశవ్యాప్తంగా నెలకొన్న సమస్యలపై చర్చిస్తున్నారు. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు రావాల్సిందిగా గమాంగ్‌ను కేసీఆర్ ఆహ్వానించినట్లు సమాచారం.

నేవీతో హైదరాబాద్ ఐఐటీ ఒప్పందం

రక్షణ రంగంలో సాంకేతిక అభివృద్ధి కోసం..

సాక్షిప్రతినిధి, సంగారెడ్డి: హైదరాబాద్ ఐఐటీ, నేవీతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. రక్షణ రంగంలో సాంకేతిక అభివృద్ధికి నేవీకి చెందిన సంస్థ డబ్ల్యుఎస్ఈఈ (వెపన్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ సిస్టం ఇంజనీరింగ్ ఎస్టాబ్లిష్‌మెంట్)తో కలిసి పనిచేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీ.ఎస్.మూర్తి, నేవీ వైస్ అడ్మిరల్ సందీప్ నైతానిలు ఈనెల 9న ఢిల్లీలో కీలక ఒప్పందంపై సంతకాలు చేసినట్లు హైదరాబాద్ ఐఐటీ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందంలో భాగంగా హైదరాబాద్ ఐఐటీలోని టెక్నాలజీ రీసెర్చ్ పార్క్‌లో కో డెవలప్‌మెంటల్ టెక్నాలజీ ఇన్నోవేషన్ సెంటర్ (సీటీఐసీ) ఏర్పాటు చేస్తారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బీ.ఎస్.మూర్తి మాట్లాడుతూ దేశ రక్షణకు సంబంధించిన సాంకేతిక అభివృద్ధిలో తమ పరిశోధనలు భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో టెక్నాలజీ రీసెర్చ్ పార్క్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్ ప్రొఫెసర్ సుమోహన చిన్నప్పయ్య, నేవీ ఉన్నతాధికారి అంకూర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతో పొత్తా..?.అలాంటి ఆలోచనే లేదు

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్ ఆగ్రహం

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఓడించే బలం ఉన్న బీజేపీపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ ఛుగ్ మండిపడ్డారు. తెలంగాణలో టీడీపీతో పొత్తు పెట్టుకునే యోచనలో బీజేపీ ఉన్నట్లు వచ్చిన కొన్ని మీడియా కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కథనం పూర్తిగా అవాస్తవమని, పార్టీకి దురుద్దేశాలు ఆపాదించే లక్ష్యంతోనే ఈ కథనాన్ని సృష్టించినట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం తరుణ్ ఛుగ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. గురువారం ఢిల్లీలో లోర్హి వేడుక సందర్భంగా కొద్దిమంది మీడియా ప్రతినిధులు, స్నేహితులతో జరిగిన అనధికారిక సమావేశంలో టీడీపీతో పొత్తు, వైఎస్ షర్మిలకు మద్దతివ్వడం వంటి విషయాన్ని పరోక్షంగానైనా తాను ప్రస్తావించలేదని.. ఈ విషయాలపై తాను ఒక్క మాట కూడా మాట్లాడలేదని స్పష్టత ఇచ్చారు. రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన కొన్ని రాజకీయ పార్టీలు తెలంగాణలో బీజేపీపై అసత్య ప్రచారాలు చేస్తూ, పొత్తుల కోసం అర్రులు చాస్తున్నాయని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఓడించేంత బలం బీజేపీకి ఉందని.. రాష్ట్రంలో బీజేపీనే ప్రత్యామ్నాయమని ఆయన స్పష్టం చేశారు. బీజేపీపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించడంతో పాటు.. ఇలాంటి పుకార్లను వ్యాప్తి చేయడం మానుకోవాలని తరుణ్ ఛుగ్ ఆ ప్రకటనలో కోరారు.

దుబ్బాక లినెన్ చీరకు జాతీయస్థాయి గుర్తింపు

దుబ్బాకటౌన్: సిద్దిపేట జిల్లా దుబ్బాక నేతన్న ప్రతిభకు గుర్తింపు లభించింది. దుబ్బాక చేనేత కార్మికులు మగ్గంపై నేసిన లినెన్ కాటన్ చీర జాతీయస్థాయిలో మెరిసింది. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేళ దేశంలోని వారసత్వ సంపదలను కాపాడాలనే ఉద్దేశంతో కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ విరాసత్ పేరిట ఢిల్లీలో నేటి నుంచి ఈ నెల 17 వరకు చేనేత చీరల ప్రదర్శన చేపట్టింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో చేనేత కార్మికులు నేసిన 75 రకాల చీరలను ఈ ప్రదర్శనకు ఎంపిక చేయగా, ఇందులో దుబ్బాక చీరకు స్థానం దక్కింది. మాజీ చేనేత సహకార సంఘం చైర్మన్, చేనేత రంగంలో అద్భుతాలు సృష్టించేందుకు కృషిచేస్తున్న బోడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ ప్రొడ్యూసర్ కంపెనీలో కార్మికులు నేసిన ఈ లినెన్ కాటన్ చీర ఎంపిక కావడం విశేషం. దేశంలోనే గుర్తింపు పొందిన దుబ్బాక చేనేత పరిశ్రమపై క్రమేణా నిర్లక్ష్యం అలుముకుంటోంది. ఈ క్రమంలో విరాసత్ చీరల ప్రదర్శనకు ఎంపిక కావడంతో మళ్లీ దేశవ్యాప్తంగా దుబ్బాకకు గుర్తింపు లభించింది. జాతీయస్థాయిలో దుబ్బాక చేనేతలకు గుర్తింపు దక్కడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 'విరాసత్ ప్రదర్శనకు దుబ్బాక లినెన్ కాటన్ చీర ఎంపిక కావడం చాలసంతోషంగా ఉంది. రానున్న రోజుల్లో తమ చీరలకు దేశవ్యాప్తంగా గుర్తింపు రానుంది. ప్రపంచంలోనే 100 శాతం లినెన్ నూలుతో చీరలను తయారు చేసిన ఘనత దుబ్బాక చేనేత కార్మికులకు దక్కడం విశేషం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

O/o. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref. No. C1/15/2023 Dt : 11-01-2023

ఫారం నెం.VII

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్ రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు మండలం, బోనగిరి గ్రామము నందలి ప్రజా ప్రయోజనముకై అనగా కాంటూరు + 41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇళ్ళు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013వ సంవత్సరము 30వ చట్టంలోని 15వ విభాగం ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్ళు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనముకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలముగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం : బోనగిరి, H/o.గుంపెనపల్లి — మండలం : కుక్కునూరు


వరుస సంఖ్య	రి.సర్వే. నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	డోర్ నెం.	విస్తీర్ణం (స్క్వేర్ ఫీట్)	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	చల్లం పెద్దిరాజు తండ్రి కోటయ్య	మెరక	3/105	528.254	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), తాత్కా వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా కాంపౌండ్‌వాల్	మామిడి-1
	గ్రామ కంఠం	చల్లం బుచ్చమ్మ భర్త కోటయ్య					బొప్పాయి-1
2	గ్రామ కంఠం	కోండ్రు చంటి తండ్రి లక్ష్మయ్య	మెరక	3/106	608.74	తాత్కా హౌస్, తాత్కా హౌస్(ఫ్లీన్త్), వాల్ బి.యం. ఇన్ సి.యం.మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కాషెడ్ ఫర్ కిచెన్, తాటాకుల వంటశాల, తాత్కా కాంపౌండ్ వాల్	బొప్పాయి-2
3	గ్రామ కంఠం	కొండూరు రామ కృష్ణ తండ్రి లక్ష్మయ్య	మెరక	3/107	477.354	తాత్కా హౌస్; తాత్కా హౌస్(ఫ్లీన్త్), తాత్కా వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా కాంపౌండ్ వాల్	సీతాఫలం -1
4	గ్రామ కంఠం	కొండూరు పెద్ద బాబు తండ్రి నాగేశ్వర రావు	మెరక	3/108	288.512	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా కాంపౌండ్ వాల్	అరటి -2, బొప్పాయి -2
5	గ్రామ కంఠం	గీగా రాజులు తండ్రి రామయ్య	మెరక	3/104	795.468	ఏసీ షీట్ హౌస్ వాల్ విత్ బి.యం ఇన్ సి. యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్), సి సి ఫ్లోర్, తాత్కా షెడ్ ఫర్ కిచెన్, తాత్కా షెడ్, మడ్ ఫ్లోర్, చెక్కఅటక, పశువుల పాక (ఎవే ఫ్రమ్ హౌస్), తాత్కా క్యాటిల్ షెడ్ నో వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, గ్రైన్ స్టోరేజ్, మడ్ ట్రెప్, బోర్‌వెల్ 30 ఫీట్ ఎబో డెప్త్, తాత్కా కాంపౌండ్ వాల్	చింత -1, సీతాఫలం -1, చంద్ర-1, అరటి -4, బొప్పాయి -3,
		గీగా నవీన్					
6	గ్రామ కంఠం	బిట్రా జోగయ్య తండ్రి సోమయ్య	మెరక	3/5	329.47	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), మట్టి ఫ్లోర్, చెక్క అటక, గ్రైన్ స్టోరేజ్, మడ్ ట్రెప్, తాత్కా కాంపౌండ్ వాల్	పనస -1, జామ -1
	గ్రామ కంఠం	బిట్రా శ్రీకాంత్					
7	గ్రామ కంఠం	బిట్రా బాబు తండ్రి జోగయ్య	మెరక	3/111	274.522	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), మడ్ వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా కాంపౌండ్ వాల్	జామ-1, నిమ్మ -1, వేప -1, కరివేపాకు -1
8	గ్రామ కంఠం	సాగబోయిన నాగేశ్వరావు తండ్రి వీరయ్య	మెరక	3/112	1554.4	ఏసీ షీట్ హౌస్ వాల్ విత్ బి.యం ఇన్ సి. యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్), సి సి ఫ్లోర్, జి.ఐ. షీట్ షెడ్, జి.ఐ షీట్ షెడ్ ఇన్ ఫ్రంట్, సి సి ఫ్లోర్, పశువుల పాక (ఎవే ఫ్రమ్ హౌస్), తాత్కా క్యాటిల్ షెడ్ నో వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, టాయిలెట్ బ్లాక్, టాయిలెట్ విత్ ఏసీ షీట్ రూఫ్, సెప్టిక్ ట్యాంక్, వాటర్ టబ్, సి సి ట్రెప్ అండ్ సిసి ఫ్లోర్, తాత్కా కాంపౌండ్ వాల్	కొబ్బరి-1, జామ-2, మామిడి-2
	గ్రామ కంఠం	సాగబోయిన కుమారి					
9	గ్రామ కంఠం	బిట్రా శ్రీను తండ్రి వెంకట రత్నమ్	మెరక	3/113	635.51	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), తాత్కా వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా కాంపౌండ్ వాల్	తాటి చెట్లు -5
10	గ్రామ కంఠం	కట్టం వెంకటేశ్వర్లు తండ్రి బోడయ్య	మెరక	3/114	427.172	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), తాత్కా వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, గ్రైన్ స్టోరేజ్, మడ్ ట్రెప్, తాత్కా కాంపౌండ్ వాల్	కొబ్బరి -1
11	గ్రామ కంఠం	కట్టం సీతమ్మ మరియు కట్టం వెంకటేశ్వర్లు తండ్రి బోడయ్య	మెరక		304.286	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), తాత్కా వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా కాంపౌండ్ వాల్	--
12	గ్రామ కంఠం	మడకం సత్యం తండ్రి జోగయ్య	మెరక	3/115	1346.186	ఆర్ సి సి రూఫ్ స్లాబ్, ఆర్ సి సి స్లాబ్ విత్ బ్రిక్ వాల్, యాడ్‌ఫర్ టేక్ వుడ్ @33%,యాడ్ ఫర్ కాలమ్స్, పరాపెట్ వాల్, స్టైర్ కేస్, ఏసీ షీట్ రూఫ్, ఏసీ షీట్ హౌస్ విత్ బ్రిక్ వాల్స్, ఏసీ షీట్ షెడ్ ఓపెన్ ఇన్ ఫ్రంట్, సిసి ఫ్లోరింగ్, తాత్కా షెడ్ ఫర్ కిచెన్, తాత్కా షెడ్ (విత్ వాల్స్), మడ్ ఫ్లోర్, చెక్క అటక, టాయిలెట్ బ్లాక్, టాయిలెట్ విత్ ఏసీ షీట్ రూఫ్, సెప్టిక్‌ట్యాంక్, వాటర్ టబ్, సి సి ట్రెప్, సి సి ఫ్లోరింగ్, బోర్ వెల్ 30 ఫీట్ ఎబో డెప్త్, కాంపౌండ్ వాల్, తాత్కా కాంపౌండ్ వాల్, కాంపౌండ్ వాల్, బి యం ఇన్ సి యం ఐరన్ గేట్స్	కొబ్బరి -1, జామ -2, నిమ్మ -1, బొప్పాయి -3, వేప-1
13	గ్రామ కంఠం	తుర్సం ధర్మయ్య తండ్రి సాయన్న	మెరక	3/116	892.574	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), మట్టిగోడలు, చెక్క అటక, తాటాకుల వంటశాల, తాటాకుల పాక, మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, తాత్కా కాంపౌండ్ వాల్	-----
14	గ్రామ కంఠం	తుర్సం నాగేశ్వర రావు తండ్రి సాయన్న	మెరక	3/112	791.018	తాత్కా హౌస్, తాత్కా షెడ్, మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, ఆర్ సి సి రూఫ్ స్లాబ్ ఇన్ కంప్లీట్ స్ట్రక్చర్, అప్ టు ఆర్ సి సి రూఫ్ స్లాబ్ లైన్, కాలమ్స్, తాటాకుల వంటశాల, తాటాకుల షెడ్, తాటాకులగోడలు, మడ్‌ఫ్లోర్, గ్రైన్ స్టోరేజ్, మడ్ ట్రెప్, తాత్కా కాంపౌండ్ వాల్	కొబ్బరి -1, జామ -2, నిమ్మ -1
	గ్రామ కంఠం	తుర్సం రవి					
15	గ్రామ కంఠం	తుర్సం రమాదేవి భర్త వెంకటేశ్వర్లు	మెరక	3/119	122833.3	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), మట్టి గోడలు మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా కాంపౌండ్ వాల్	మామిడి -2, నిమ్మ -1
16	గ్రామ కంఠం	తుర్సం శ్రీను తండ్రి పెద్ద రాజులు	మెరక	3/120	882.69	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, పశువుల పాక (ఎవే ఫ్రమ్ హౌస్), తాత్కా క్యాటిల్ షెడ్ నోవాల్స్, మడ్‌ఫ్లోర్, చెక్కఅటక, తాత్కా కాంపౌండ్ వాల్	బొప్పాయి-2, టేక్-1
17	గ్రామ కంఠం	బిట్రా సత్యనారాయణ తండ్రి వెంకట రత్నం	మెరక	3/10	977.398	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, పశువుల పాక (ఎవే ఫ్రమ్ హౌస్), తాత్కా క్యాటిల్ షెడ్ నోవాల్స్, మడ్‌ఫ్లోర్, చెక్కఅటక, గ్రైన్ స్టోరేజ్, మడ్ ట్రెప్, తాత్కా కాంపౌండ్ వాల్	జామ -2, కొబ్బరి -1, వేప-2, చింత చెట్లు-2, బొప్పాయి -2, మామిడి-2
18	గ్రామ కంఠం	తుర్సం సూరి బాబు తండ్రి బాపనయ్య	మెరక	3/126	1085.992	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, గ్రైన్ స్టోరేజ్, సి సి ట్రెప్, సి సి ఫ్లోర్, బోర్ వెల్ 30 ఫీట్ ఎబో డెప్త్, తాత్కా కాంపౌండ్ వాల్	నిమ్మ-3, జామ-3, కొబ్బరి-2, బొప్పాయి-3, కరివేపాకు-1
	గ్రామ కంఠం	తుర్సం రామ్ అన్వేష్ కుమార్					
19	గ్రామ కంఠం	తుర్సం నాగేశ్వరరావు తండ్రి బాపనయ్య	మెరక	3/136	1071.748	మంగళూరు టైల్డ్‌హౌస్, మంగళూర్ టైల్డ్‌హౌస్ (ఫ్లీన్త్) మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా రూఫ్, తాత్కా షెడ్ (విత్ జెట్ వాల్స్) ఇన్ ఫ్రంట్, టాయిలెట్ బ్లాక్, టాయిలెట్ విత్ ఏసీ షీట్ రూఫ్, సెప్టిక్ ట్యాంక్, బోర్ వెల్ 30 ఫీట్ ఎబో డెప్త్, తాత్కా కాంపౌండ్ వాల్	నిమ్మ-1, మామిడి-2, సీతాఫలం-4, సపోటా-2, జామ-3, కొబ్బరి-1, వాటర్ యాపిల్-1, వేప-1
	గ్రామ కంఠం	తుర్సం అనిల్ కుమార్					
	గ్రామ కంఠం	తుర్సం కావ్య					
20	గ్రామ కంఠం	మడకం శ్రీను తండ్రి వీరయ్య	మెరక	3/145	818.65	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, టాయిలెట్ బ్లాక్, టాయిలెట్ విత్ ఏసీ షీట్ రూఫ్, సెప్టిక్ ట్యాంక్, తాత్కా కాంపౌండ్ వాల్	మామిడి -3, జామ -2, వేప-1
21	గ్రామ కంఠం	తుర్సం లక్ష్మయ్య తండ్రి బాపనయ్య	మెరక	3/147	864.574	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, గ్రైన్ స్టోరేజ్, మడ్ ట్రెప్, తాత్కా కాంపౌండ్ వాల్	నిమ్మ -2, జామ -3, మామిడి-2
	గ్రామ కంఠం	తుర్సం ప్రసాద్					
	గ్రామ కంఠం	తుర్సం ప్రభావతి					
22	గ్రామ కంఠం	తుర్సం రాముడు తండ్రి బాపనయ్య	మెరక	3/138	1137.828	ఆర్ సి సి రూఫ్ స్లాబ్, ఆర్ సి సి స్లాబ్ విత్ బ్రిక్ వాల్, యాడ్ ఫర్ టేక్ వుడ్ @33%, పశువుల పాక, పశువుల షెడ్ (విత్ వాల్స్), మడ్ ఫ్లోర్, చెక్క అటక, బోర్ వెల్ 30 ఫీట్ ఎబో డెప్త్, తాత్కా కాంపౌండ్ వాల్	స్వీట్ ఆరెంజ్-1, మామిడి-1, జామ-1
	గ్రామ కంఠం	తుర్సం నరేష్					
	గ్రామ కంఠం	తుర్సం నాగ శ్రీ					
23	గ్రామ కంఠం	తుర్సం భయమ్మ భర్త ఆదినారాయణ	మెరక	4/1	772.59	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), మట్టి గోడలు సి సి ఫ్లోర్, చెక్క అటక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, బోర్ వెల్ 30 ఫీట్ ఎబో డెప్త్	కరివేపాకు-3, కొబ్బరి-3, జామ-2
	గ్రామ కంఠం	తుర్సం ప్రవంతి					
24	గ్రామ కంఠం	సున్నం సతీష్ తండ్రి వీర స్వామి	మెరక	4/7	693.202	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, సి సి ఫ్లోర్, చెక్క అటక, తాత్కా కాంపౌండ్ వాల్	వాటర్ యాపిల్-1, జామ-2
25	గ్రామ కంఠం	సున్నం లక్ష్మి భర్త సీత రామయ్య	మెరక	4/6	96.88	తాత్కా హౌస్, తాత్కా హౌస్ (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్	జామ-3, బొప్పాయి-1
26	గ్రామ కంఠం	తుర్సం రాజమ్మ భర్త తాతయ్య	మెరక	4/8	332.822	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా కాంపౌండ్ వాల్	జామ -2, మామిడి -1
	గ్రామ కంఠం	తుర్సం సురేష్	Dry	4/8/2			ఉసిరి-1, సీతాఫలం-1, మామిడి-1,బొప్పాయి-1
27	గ్రామ కంఠం	మడకం రవీంద్ర తండ్రి వెంకట రత్నం మరియు మడకం అన్నపూర్ణ భర్త వెంకటరత్నం	మెరక	4/11	958.75	ఏసీ షీట్ హౌస్ వాల్ విత్ బి యం ఇన్ సి యం ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్), సి సి ఫ్లోర్, తాటాకుల పాక, తాత్కా షీట్ షెడ్ ఇన్ ఫ్రంట్, బోర్ వెల్ 30 ఫీట్ ఎబో డెప్త్, తాత్కా కాంపౌండ్ వాల్	ఎర్రచందనం-1, జామ -7, మామిడి-2, బొప్పాయి-1,తాటి-1, అరటి-3, సపోటా-1
28	గ్రామ కంఠం	పొన్నెబోయిన వెంకటేశ్వరావు తండ్రి తిరుపతయ్య	మెరక	4/23	544.20	ఏసీ షీట్ హౌస్ వాల్స్ విత్ బి యం ఇన్ సి యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్), సిసి ఫ్లోర్, ఏసీ షీట్ షెడ్, ఏసీ షీట్ షెడ్ ఇన్ ఫ్రంట్, కాంపౌండ్ వాల్, కాంపౌండ్ వాల్ బి యం ఇన్ సి యం, ప్లాస్టరింగ్	------
29	గ్రామ కంఠం	తుర్సం శివ శంకర్ తండ్రి జోగారావు మరియు తుర్సం జోగారావు తండ్రి రాజులు	మెరక	4/13	826.82	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా కాంపౌండ్ వాల్	టేకు-3, సీతాఫలం-1, టేక్-1
	గ్రామ కంఠం	తుర్సం జోగా రావు తండ్రి రాజులు	మెరక	4/95			కొబ్బరి-1, తాటి-3, సీతాఫలం-3
30	గ్రామ కంఠం	తుర్సం నాగరత్నం భర్త సుందర్ రావు	మెరక	4/9	389.752	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా కాంపౌండ్ వాల్	చింత -1, సీతాఫలం -2, జామ -3, బొప్పాయి -2, నిమ్మ -1, దానిమ్మ -1
31	గ్రామ కంఠం	తుర్సం సూర్య నారాయణ తండ్రి బుర్రయ్య	మెరక	4/4	552.73	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక	సీతాఫలం -3, మామిడి -1, జామ-1, టేకు-1, చింత -1
32	గ్రామ కంఠం	తుర్సం సత్యనారాయణ తండ్రి రాజులు	మెరక	4/21	1393.95	ఆర్ సి సి రూఫ్ స్లాబ్, ఆర్ సి సి రూఫ్ స్లాబ్ విత్ బ్రిక్ వాల్స్, టేకు చెక్క @66 %, కాలమ్స్, పరపేట్ వాల్, స్టైర్ కేస్, పోర్టికో, స్టైర్ కేస్ హెడ్ రూమ్ విత్ ఏసీ షీట్ రూఫ్, ఏసీ షీట్ రూఫ్ ఇన్ ఫ్రంట్, ఏసీ షీట్ షెడ్ విత్ సి సి ఫ్లోరింగ్, టాయిలెట్ బ్లాక్, టాయిలెట్ విత్ ఏసీషీట్ రూఫ్, సెప్టిక్‌ట్యాంక్, బోర్ వెల్ 30 ఫీట్ ఎబోడెప్త్, కాంపౌండ్‌వాల్, కాంపౌండ్ వాల్ బి యం ఇన్ సి యం, ప్లాస్టరింగ్, ఐరన్ గేట్	జామ -3, నిమ్మ -3, మామిడి-1, బొప్పాయి-1, సీతాఫలం-1
	గ్రామ కంఠం	తుర్సం సౌజన్య					
33	గ్రామ కంఠం	తెల్లం పెంటయ్య తండ్రి జోగయ్య	మెరక	3/149	546.8	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్ , చెక్క అటక, తాత్కా కాంపౌండ్ వాల్	టేకు-4,జామ-4, సీతాఫలం-2, మామిడి-1, బొప్పాయి-2
34	గ్రామ కంఠం	తెల్లం ధర్మరాజు తండ్రి పెంటయ్య	మెరక	3/150	422.794	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్‌ఫ్లోర్ , పశువులషెడ్, తాటాకుల పాక, నో వాల్స్, మడ్ ఫ్లోర్, గ్రైన్ స్టోరేజ్, మడ్‌ట్రెప్, తాటాకుల కాంపౌండ్‌వాల్	టేకు -2, మామిడి-2, సీతాఫలం-2, జామ-2, బొప్పాయి-1, ఉసిరి-1
35	గ్రామ కంఠం	తుర్సం పున్నమ్మ తండ్రి శ్రీను	మెరక	3/134	248.944	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), నో వాల్స్ , మడ్ ఫ్లోర్, తాత్కా కాంపౌండ్ వాల్	స్వీట్ ఆరెంజ్-1, టేకు-1
36	గ్రామ కంఠం	తుర్సం లక్ష్మి తండ్రి రాములు	మెరక	3/143	352.69	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల కాంపౌండ్ వాల్	టేకు -2, కొబ్బరి -1, సీతాఫలం -1
37	గ్రామ కంఠం	గల్ల కృష్ణార్జున రావు తండ్రి రాములు	మెరక	3/32	242.284	ఏసీ షీట్ హౌస్ వాల్ విత్ బి యం ఇన్ సి యం ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్), సి సి ఫ్లోర్, తాత్కా కాంపౌండ్ వాల్	నిమ్మ -1, చింత -1, గానుగ-1
38	గ్రామ కంఠం	గల్ల రత్తమ్మ భర్త రాములు	మెరక	3/32	198.692	ఏసీ షీట్ హౌస్ వాల్స్ విత్ బి యం ఇన్ సి యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్), సి సి ఫ్లోర్, తాత్కా కాంపౌండ్ వాల్	సీతాఫలం-2, బొప్పాయి-1
39	గ్రామ కంఠం	తుర్సం బాబు రావు తండ్రి బుర్రయ్య	మెరక	3/141	383.08	ఏసీ షీట్ హౌస్ వాల్స్ విత్ బి యం ఇన్ సి యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్), సి సి ఫ్లోర్, తాత్కా కాంపౌండ్ వాల్	సీతాఫలం-1, నిమ్మ-1, జమాయిల్-7, చింత-1
40	గ్రామ కంఠం	బిట్రా రత్తమ్మ భర్త వెంకయ్య	మెరక	3/35	336.048	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, తాటాకుల కాంపౌండ్ వాల్	జామూన్-1, జామాయిల్ -9, సీతాఫలం -1
41	గ్రామ కంఠం	బిట్రా రాజులు తండ్రి నాగేశ్వరరావు	మెరక	3/132	327.174	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల కాంపౌండ్ వాల్	జామ -3
42	గ్రామ కంఠం	ఐర్ప శ్రీరాములు తండ్రి వీరయ్య	మెరక	3/138	410.16	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల షెడ్ ఇన్ ఫ్రంట్	జామ -2, మామిడి-1
	గ్రామ కంఠం	ఐర్ప నరేష్					
	గ్రామ కంఠం	ఐర్ప నాగమణి					
43	గ్రామ కంఠం	కాకా లక్ష్మి భర్త నాగేశ్వరరావు	మెరక	3/137	184.47	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్),తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, కాంపౌండ్ వాల్	సీతాఫలం-2
44	గ్రామ కంఠం	తుర్సం వెంకటేశ్వర్లు తండ్రి చంద్రయ్య	మెరక	3/136	744.48	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకులపాక, తాటాకులపాక, గ్రైన్ స్టోరేజ్, మడ్‌ట్రెప్, ఎక్స్‌టర్నల్ ఫ్లోరింగ్‌విత్ బ్రిక్‌వాల్, సర్క్యులర్ షేప్ సి సి ఫ్లోర్ విత్ వాల్ బి యం ఇన్ సి యం, సర్క్యులర్ సి సి ఫ్లోరింగ్ విత్ హై బేస్మెంట్	జామ-2, సీతాఫలం-2
	గ్రామ కంఠం	తుర్సం వెంకయ్య తండ్రి వీరయ్య	మెరక	3/127	----		జామ-1
45	గ్రామ కంఠం	తుర్సం మహేష్ తండ్రి వెంకటేశ్వర్లు	మెరక	3/136	560.118	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మడ్ వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల పాక, తాటాకుల పాక, తాత్కా కాంపౌండ్ వాల్	------
	గ్రామ కంఠం	తుర్సం చంద్రయ్య					
46	గ్రామ కంఠం	సోయం సరోజినీ భర్త గోపాలరావు	మెరక	3/135	225.038	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, తాత్కా కాంపౌండ్ వాల్	మామిడి -1
47	గ్రామ కంఠం	కల్లూరి రాజులు తండ్రి కామయ్య	మెరక	3/134	679.914	ఏసీ షీట్ హౌస్ వాల్ విత్ తాత్కా వాల్స్, ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్) తాత్కా వాల్స్, మడ్ ఫ్లోర్, తాత్కా షెడ్, తాత్కా షీట్ షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా కాంపౌండ్ వాల్	జామ-2, మామిడి-2, సీతాఫలం-2
	గ్రామ కంఠం	కల్లూరి పండురాజు					
48	గ్రామ కంఠం	బిట్రా నాగేశ్వరరావు తండ్రి మల్లయ్య	మెరక	3/331	738.224	తాటాకుల ఇల్లు, తాటాకుల (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల పాక, తాటాకుల పాక, గ్రైన్ స్టోరేజ్, మడ్ ట్రెప్, తాత్కా కాంపౌండ్ వాల్	నిమ్మ-32, మామిడి-1, స్వీట్ ఆరెంజ్-1
49	గ్రామ కంఠం	బిట్రా రాజ శేఖర్ తండ్రి నాగేశ్వరరావు	మెరక	3/133	209.156	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), నోవాల్స్, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాత్కా కాంపౌండ్ వాల్	నిమ్మ -1, జామ -2
50	గ్రామ కంఠం	సున్నం రాములు తండ్రి లక్ష్మయ్య	మెరక	3/130	760.91	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మడ్ వాల్స్ , మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల పాక, తాటాకుల పాక	జామ -6, సీతాఫలం-3
	గ్రామ కంఠం	సున్నం బసవమ్మ భర్త రాముడు					
51	గ్రామ కంఠం	సున్నం గౌరమ్మ భర్త లక్ష్మయ్య	మెరక	3/129	989.31	ఏసీ షీట్ హౌస్ వాల్స్ విత్ బి యం ఇన్ సి యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్), సి సి ఫ్లోర్, తాటాకుల పాక, తాటాకుల పాక, తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, వాటర్ టబ్ , సిసి ట్రెప్, సి సి ఫ్లోరింగ్, తాత్కా కాంపౌండ్ వాల్	మామిడి -3 కొబ్బరి -1, జామ -1
	గ్రామ కంఠం	సున్నం విష్ణుబాబు					
	గ్రామ కంఠం	సున్నం నాగేంద్ర బాబు					
52	గ్రామ కంఠం	కేసరి ఈశ్వరమ్మ భర్త వెంకటేశ్వర్లు	మెరక	3/128	934.666	ఏసీ షీట్ హౌస్ విత్ బి యం ఇన్ సి యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్), మడ్ ఫ్లోర్, తాటాకుల పాక, తాత్కా షెడ్ ఇన్‌ఫ్రంట్, తాత్కా కాంపౌండ్ వాల్	పనస-1, సీతాఫలం-2, తాటి-15
	గ్రామ కంఠం	కేసరి ప్రియాంక					
	గ్రామ కంఠం	కేసరి రవి					
	గ్రామ కంఠం	కేసరి అశోక్					
53	గ్రామ కంఠం	సున్నం వెంకటేశ్వర్లు తండ్రి లక్ష్మయ్య	మెరక	4/20	358.338	ఏసీ షీట్ హౌస్ వాల్స్ విత్ బి యం ఇన్ సి యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లీన్త్) సి సి ఫ్లోర్, తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, తాత్కా షెడ్, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా కాంపౌండ్ వాల్	జామ-3, నిమ్మ-2, బొప్పాయి-1
54	గ్రామ కంఠం	సున్నం పోతయ్య తండ్రి రాములు	మెరక	4/19	150.336	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, బోర్ వెల్ 30 ఫీట్ ఎబో డెప్త్, తాత్కా కాంపౌండ్ వాల్	సీతాఫలం-1, బొప్పాయి-1
55	గ్రామ కంఠం	సున్నం శ్రీనివాస రావు తండ్రి పోతయ్య	మెరక	4/18	644.848	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల పాక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా కాంపౌండ్ వాల్	సీతాఫలం -4, బొప్పాయి-3, మామిడి-1, నిమ్మ-1, అరటి-4, కొబ్బరి-1, టేకు-2
56	గ్రామ కంఠం	కుంజ సీత రాములు తండ్రి పోతయ్య	మెరక	4/22	2100.5	ఆర్ సి సి రూఫ్ స్లాబ్, ఆర్ సి సి స్లాబ్ విత్ బ్రిక్ వాల్స్,టేకు చెక్క @66%, కాలమ్స్, పరపేట్ వాల్, హై బేస్మెంట్, స్టైర్ కేస్, స్టైర్ కేస్ హెడ్ రూమ్ విత్ ఏసీ షీట్ రూఫ్, జిఐ షీట్ షెడ్, జిఐ షీట్ షెడ్ ఇన్ ఫ్రంట్ విత్ సి సి ఫ్లోరింగ్, ఎక్స్టర్నల్ ఫ్లోరింగ్, టాయిలెట్ బ్లాక్, టాయిలెట్ విత్ ఏసీ షీట్ రూఫ్, సెప్టిక్ ట్యాంక్, వాటర్ టబ్, సి సి ట్రెప్, సి సి ఫ్లోరింగ్,బోర్ వెల్ 30 ఫీట్ ఎబో డెప్త్, కాంపౌండ్ వాల్, తాత్కా కాంపౌండ్ వాల్, ఐరన్ గేట్స్	జామ-2, మామిడి-5, స్వీట్ ఆరెంజ్-2, కొబ్బరి-1, టేకు-3, గానుగా-1
	గ్రామ కంఠం	కుంజ వినయ సాగర్ దొర					
	గ్రామ కంఠం	కుంజా విద్యా సాగర్ దొర					
57	గ్రామ కంఠం	గీగా లక్ష్మయ్య తండ్రి రాము	మెరక	4/19	425.73	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లీన్త్), తాటాకుల గోడలు, సి సి ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల పాక, తాత్కా షెడ్ ఇన్ ఫ్రంట్, తాత్కా కాంపౌండ్ వాల్	-----
58	గ్రామ కంఠం	గీగా రాజులు	Dry	4/17	---	ఆర్ సి సి రూఫ్ స్లాబ్, ఆర్ సి సి రూఫ్ స్లాబ్ విత్ బ్రిక్ వాల్స్, సి సి ఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్	కుంకుడు-1, చింత-1, వేప-1

(మిగతా 8వ పేజీలో...)

అంతర్‌రాష్ట్ర లిక్కర్ డాన్ అరెస్ట్

దొండపర్తి (విశాఖ దక్షిణ): మూడు రాష్ట్రాల పోలీసుల కళ్లు కప్పి తప్పించుకుని తిరుగుతున్న అంతర్‌రాష్ట్ర లిక్కర్ డాన్ ఆళ్ల ఆది వెంకటసూర్యనారాయణ (49)ను భీమిలి సెబ్ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అనకాపల్లిలోని లక్ష్మీదేవిపేటకు చెందిన ఆళ్ల ఆది వెంకటసూర్యనారాయణ ఎక్సైజ్ శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసేవాడు. అతను గత ఐదేళ్లుగా ఉద్యోగానికి వెళ్లకుండా లిక్కర్ డాన్‌గా మారాడు. ఒడిశాలోని రాయగడ టౌన్‌లో అతని భార్యతోపాటు కుటుంబ సభ్యుల పేర్ల మీద వాటాలతో ఎం/ఎస్.ఫైర్ వాటర్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నెలకొల్పాడు. అక్కడ నకిలీ మద్యం తయారుచేసి ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు తరలిస్తున్నాడు. ఏడాది కిందట అరెస్టయిన భరణికాన రమణ ద్వారా ఆనందపురం మండలం రెడ్డిపల్లి గ్రామానికి కూడా నకిలీ మద్యం తరలించగా పోలీసులు పట్టుకున్నారు. అప్పట్లో ఈ కేసులో పలువురిని సెబ్ పోలీసులు అరెస్ట్ చేసినప్పటికీ సూర్యనారాయణ తప్పించుకుని తిరుగుతున్నాడు. విశాఖపట్నంలో ఉంటున్న సూర్యనారాయణను ఈ నెల 10వ తేదీన సెబ్ అధికారులు పట్టుకున్నారు. అతనిపై తెలంగాణలో కూడా పలు కేసులు ఉండడంతో అక్కడి ఎక్సైజ్ అధికారులు గురువారం భీమిలి కోర్టులో పీటీ వారెంట్ ద్వారా అనుమతి పొంది అదుపులోకి తీసుకుని రంగారెడ్డి జిల్లాకు తీసుకువెళ్లారు.

కృష్ణా నీటికి తెలంగాణ కాకి లెక్కలు



- కృష్ణా జలాల్లో అదనంగా 45 టీఎంసీల వాటా తమదని వాదన
- చిన్న నీటి పారుదల విభాగంలో 45.6 టీఎంసీల మిగులుందంటూ లెక్కలు
- రెండూ కలిపి 90.6 టీఎంసీలను ప్రాజెక్టుకు కేటాయించినట్లు వెల్లడి
- డీపీఆర్‌కు అనుమతి ఇవ్వాలని సీడబ్ల్యూసీకి దరఖాస్తు
- లేని నీటిని కేటాయించిన తెలంగాణ తీరుపై ఏపీ అభ్యంతరం
- అదనపు వాటా అంశం ట్రిబ్యునల్ పరిధిలో ఉందని స్పష్టీకరణ
- చిన్న నీటి పారుదల విభాగంలో అదనపు నీటిని వాడుకుంటున్న తెలంగాణ
- ఈ నేపథ్యంలో పాలమూరు-రంగారెడ్డికి నీళ్లే లేవంటున్న ఏపీ
- ఆ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని డిమాండ్

లేని నీటిని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయించిన తెలంగాణ

సాక్షి, అమరావతి: కృష్ణా జలాల్లో లేని వాటాను ఉన్నట్లు చూపించి, వాటినే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు కేటాయించి, ఆ ప్రాజెక్టుకు సాంకేతిక అనుమతి కోరుతూ కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)కి తెలంగాణ దరఖాస్తు చేసింది. తెలంగాణ తీరుపై ఏపీ అభ్యంతరం తెలిపింది. నీళ్లే లేని ఆ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దని సీడబ్ల్యూసీని డిమాండ్ చేసింది. శ్రీశైలం జలాశయం నుంచి 60 రోజుల్లో 90 టీఎంసీలను తరలించి.. 12.30 లక్షల ఎకరాలకు నీళ్లందించేలా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను తెలంగాణ ప్రభుత్వం 2015లో చేపట్టింది. అనుమతి లేకుండా చేపట్టిన ఈ ప్రాజెక్టుకు అపెక్స్ కౌన్సిల్‌లో ఆమోదం పొందకపోతే ప్రాజెక్టు నుంచి నీటిని వాడుకోనివ్వబోమని తెలంగాణకు కృష్ణా బోర్డు తేల్చిచెప్పింది. మరోపక్క ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతోందన్న ఏపీ ప్రభుత్వం, రైతుల వాదనతో జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఏకీభవించి, తక్షణమే ఆ ప్రాజెక్టు పనులు ఆపేయాలని ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించి పనులు చేసిన తెలంగాణ సర్కార్‌కు గత డిసెంబర్ 12న రూ.920.85 కోట్ల జరిమానా విధించింది. అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తీసుకున్నాకే పనులు చేపట్టాలని నిర్దేశించింది.

నీళ్లే లేవు.. కేటాయింపులెలా..?

సీడబ్ల్యూసీకి చేసిన దరఖాస్తులో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు నీటి కేటాయింపులపై తెలంగాణ అధికారులు కాకిలెక్కలు వేశారు.

- పోలవరం కుడి కాలువ ద్వారా కృష్ణా డెల్టాకు మళ్లించే 80 టీఎంసీల గోదావరి జలాలకుగాను.. సాగర్‌కు ఎగువన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 45 టీఎంసీల కృష్ణా జలాలను అదనంగా వాడుకోవడానికి గోదావరి ట్రిబ్యునల్ అనుమతి ఇచ్చింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఈ నీటిలో రెండు రాష్ట్రాల వాటా తేల్చే అంశంపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ చేస్తోంది. ఇప్పుడు ఈ 45 టీఎంసీలూ తెలంగాణకే దక్కుతాయని వాదిస్తోంది. చిన్న నీటి పారుదల విభాగంలో తెలంగాణకు 89.15 టీఎంసీల కేటాయింపు ఉండగా.. ఆ రాష్ట్రం 175.54 టీఎంసీలను వాడుకుంటోంది. అయినా చిన్న నీటి పారుదల విభాగంలో తమ వాటాలో ఇంకా 45.6 టీఎంసీల మిగులు ఉందంటోంది. ఈ రెండూ కలిపి 90.6 టీఎంసీలను పాలమూరు-రంగారెడ్డికి కేటాయిస్తూ గత ఆగస్టు 18న తెలంగాణ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ట్రిబ్యునల్‌ను అపహాస్యం చేయడమేనని న్యాయ నిపుణులు అంటున్నారు.

తీవ్ర అభ్యంతరం తెలిపిన ఏపీ

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు తెలంగాణ సర్కారు లేని నీటిని కేటాయించిందంటూ సీడబ్ల్యూసీకి ఏపీ జల వనరుల శాఖ అధికారులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. సాగర్‌కు ఎగువన 45 టీఎంసీల కృష్ణా జలాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వినియోగించుకునే అంశం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ పరిధిలో ఉందని వివరించారు. చిన్న నీటిపారుదల విభాగంలో కేటాయింపులకంటే ఇప్పటికే 86.39 టీఎంసీలను అధికంగా వాడుకుంటున్న తెలంగాణ.. వారికి కేటాయించిన నీటిలో 45 టీఎంసీల మిగులు ఉందని ఎలా వాదిస్తుందని ప్రశ్నిస్తున్నారు. ఇదే అంశాన్ని సీడబ్ల్యూసీకి వివరిస్తూ.. నీళ్లే లేని ఆ ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వొద్దని గట్టిగా కోరారు.

హక్కులు తెలంగాణకు తాకట్టు పెట్టిన చంద్రబాబు

నీరే లేకుండా 2015లో తెలంగాణ అక్రమంగా చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతలను అడ్డుకోవడంలో నాటి టీడీపీ ప్రభుత్వం విఫలమైంది. ఓటుకు కోట్లు కేసులో తెలంగాణ సర్కారుకు దొరికిపోయిన చంద్రబాబు.. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రజల హక్కులను ఆ రాష్ట్రానికి తాకట్టు పెట్టారు. దీన్ని నిరసిస్తూ.. అక్రమంగా చేపట్టిన ప్రాజెక్టును నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నాటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలులో జలదీక్ష చేశారు. అయినా టీడీపీ సర్కారు స్పందించకపోవడంతో రైతులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 2016 సెప్టెంబరు 21న కేంద్రం నిర్వహించిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతలను నిలిపేయాలని కనీసం డిమాండ్ చేసే సాహసం కూడా చంద్రబాబు చేయలేకపోయారు.

హక్కుల పరిరక్షణ కోసం సీఎం వైఎస్ జగన్ పోరాటం

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం పోరాటం ప్రారంభించారు. అనుమతి లేకుండా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను నిలిపివేయాలని కేంద్రాన్ని కోరారు. 2020 అక్టోబర్ 6న జరిగిన అపెక్స్ కౌన్సిల్ రెండో సమావేశంలోనూ ఇదే వాణిని విన్పించారు. దాంతో పాలమూరు-రంగారెడ్డి, డిండి, తుమ్మిళ్ల, భక్తరామదాస, కల్వకుర్తి (సామర్థ్యం పెంపు), నెట్టెంపాడు (సామర్థ్యం పెంపు), మిషన్ భగీరథను నిలిపివేయాలని కేంద్ర జల్ శక్తి శాఖ, కృష్ణా బోర్డు తెలంగాణ సర్కారును ఆదేశించాయి. అనుమతి తీసుకున్నాకే ఈ ప్రాజెక్టుల పనులు చేపట్టాలని తెలంగాణ సర్కారుకు నిర్దేశించాయి.

పారిశ్రామిక విద్యుత్ కోసం జీఐఎస్

- అచ్యుతాపురం వద్ద ఏర్పాటు చేయనున్న ఏపీ ట్రాన్స్‌కో
- రాష్ట్రంలో రెండో 400/220 కేవీ జీఐఎస్
- త్వరలో పనులు ప్రారంభం

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: రాష్ట్రంలో రెండో, విశాఖలో మొదటి గ్యాసు ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ (జీఐఎస్) ఏర్పాటు కానుంది. ప్రధానంగా అచ్యుతాపురం, పరవాడ ప్రాంతాల్లోని పారిశ్రామిక విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు ప్రత్యేకంగా 400/220 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఏపీ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (ట్రాన్స్‌కో) నిర్ణయించింది. దీన్ని అచ్యుతాపురంలో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. అచ్యుతాపురం సెజ్‌తోపాటు పరవాడ ప్రాంతంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుతో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇక్కడి భారీ విద్యుత్ డిమాండ్‌ను తీర్చడంతోపాటు అంతరాయాలు లేకుండా విద్యుత్‌ను సరఫరా చేసే వీలు కలగనుంది. భూమి ధరలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో తక్కువ స్థలంలోనే సబ్‌స్టేషన్‌ను నిర్మించే వీలు కలగనుంది. మరోవైపు ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు జీఐఎస్ ఉపయోగపడనుంది. ఇప్పటికే గుంటూరు జిల్లా తాళ్లపాలెం వద్ద 400/220 కేవీ జీఐఎస్ పనులు జరుగుతున్నాయి. త్వరలో అచ్యుతాపురం వద్ద జీఐఎస్ పనులు ప్రారంభించేందుకు ఏపీ ట్రాన్స్‌కో సన్నాహాలు చేస్తోంది.

ఇవీ జీఐఎస్ ఉపయోగాలు

- సంప్రదాయ సబ్‌స్టేషన్లు నిర్మించేందుకు అవసరమయ్యే స్థలంలో సగం కంటే తక్కువ భాగంలోనే దీన్ని నిర్మించే వీలుంటుంది.
- సంప్రదాయ ఎయిర్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్ (ఏఐఎస్)కు అయ్యే వ్యయం కంటే జీఐఎస్ నిర్మాణానికి అయ్యే వ్యయం ఎక్కువ. అయితే దీని నిర్వహణ వ్యయం తక్కువ. ఎందుకంటే సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశం తక్కువ.
- సంప్రదాయ సబ్‌స్టేషన్లతో పోల్చుకుంటే విద్యుత్ ప్రమాదాలకు అవకాశం తక్కువ.
- జీఐఎస్‌లో ఇన్సులేషన్ కోసం గ్యాస్ సల్ఫర్ హెక్సాఫ్లోరైడ్‌ను ఉపయోగిస్తారు. దీని ఏర్పాటుకు పట్టే సమయం కూడా ఏఐఎస్ కంటే తక్కువ.

రాష్ట్రంలో రెండోది

అచ్యుతాపురం, పరవాడ ప్రాంతాల్లోని పరిశ్రమల విద్యుత్ అవసరాలను తీర్చేందుకు 400/220 కేవీ జీఐఎస్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇది రాష్ట్రంలో రెండో 400/220 కేవీ జీఐఎస్. ఇప్పటికే గుంటూరు జిల్లా తాళ్లపాలెంలో పనులు జరుగుతున్నాయి. ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటైతే ఇక్కడి పరిశ్రమల విద్యుత్ అవసరాలకు ఇబ్బంది లేకుండా సరఫరా చేసే వీలు కలగనుంది. త్వరలోనే పనులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నాం.

– టి. సుధీవస్‌కుమార్, సీఈ, ఏపీ ట్రాన్స్‌కో

మానసిక సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్‌లు

సాక్షి, అమరావతి: మానసిక సమస్యలతో బాధపడుతోన్న వారికి సాంత్వన చేకూర్చడం కోసం జాతీయ మానసిక కార్యక్రమంలో భాగంగా విజయవాడలోని సిద్ధార్థ వైద్య కళాశాలలో టెలీ మానస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ శుక్రవారం తెలిపింది. మానసిక సమస్యలున్న వారు 14416/18008914416 టోల్ ఫ్రీ నంబర్‌లను సంప్రదించాలని పేర్కొంది. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కాల్ సెంటర్ పనిచేస్తుంది. ఈ కేంద్రంలో సుశిక్షితులైన కౌన్సిలర్‌లు అందుబాటులో ఉంటారు.

కందిపప్పు నాణ్యతపై అపోహలొద్దు

మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

సాక్షి, అమరావతి : రేషన్ దుకాణాల్లో పంపిణీ చేస్తున్న కందిపప్పు నాణ్యతపై అపోహలొద్దని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. కందిపప్పు సరఫరాను జీర్ణించుకోలేక ఉడకని పప్పు, అక్రమదందా అంటూ పచ్చపత్రికలు అసత్య ప్రచారం చేస్తున్నాయని శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ అధికారులు, తహసీల్దార్లు ప్రజల సమక్షంలో కందిపప్పు నాణ్యతను పరిశీలించినప్పుడు ఎలాంటి లోపాలు బయటపడలేదన్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగితే విచారణ చేసి చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

సవరణ

ఈ దినపత్రికలో 13-01-2023న ప్రచురితమైన పబ్లిక్ నోటీసులో ఏకసభ్య కమిషను కార్యాలయ చిరునామా: బెంజ్ సర్కిల్ ఒబెరాయ్ మరియు లోయ/ వాల్మీకి సంబంధించి ఏకసభ్య కమిషను, మురళి ఫార్చ్యూన్ హోటల్ నందు మొఘల్రాజపురం, విజయవాడ-520010కి బదులుగా ఏకసభ్య కమిషను, మురళి ఫార్చ్యూన్ హోటల్ నందు, మొఘల్రాజపురం, విజయవాడ-520010 అని చదువుకోగలరు.

(7వ పేజీ తరువాయి...)

వరుస సంఖ్య	రి.సర్వే. నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	డోర్ నెం.	విస్తీర్ణం (స్క్వేర్ ఫీట్)	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
59	గ్రామ కంఠం	గీగా భద్రయ్య తండ్రి లక్ష్మయ్య	మెరక	4/16	466.876	ఆర్ సి సి రూఫ్ స్లాబ్, ఆర్ సి సి రూఫ్ స్లాబ్ విత్ బ్రిక్‌వాల్స్, సిసిఫ్లోరింగ్, తాటాకులపాక, తార్జ్ షెడ్ ఇన్ ఫ్రంట్, తార్జ్ కాంపౌండ్ వాల్	కొబ్బరి -1, సీతాఫలం-1, జామాయిల్-1
60	గ్రామ కంఠం	గంటశాల సత్యనారాయణ తండ్రి భద్రయ్య	మెరక	4/14	858.278	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లింత్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తార్జ్ హౌస్ (ఫ్లింత్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, తార్జ్ షెడ్, తార్జ్ షెడ్ ఇన్ ఫ్రంట్, తార్జ్ కాంపౌండ్ వాల్	-----
61	గ్రామ కంఠం	పెనుబల్లి చిట్టి బాబు తండ్రి గంగులు	మెరక	3/125	1238.528	ఆర్ సి సి రూఫ్ స్లాబ్, ఆర్ సి సి రూఫ్ స్లాబ్ విత్ బ్రిక్ వాల్స్, సి సి ఫ్లోర్, కాలమ్స్, ఏసీ షీట్ హౌస్ వాల్స్ విత్ బి యం ఐ సి యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లింత్), సి సి ఫ్లోర్, తాటాకుల పాక, తార్జ్ షెడ్ ఇన్ ఫ్రంట్, బోర్ వెల్ 30 ఫీట్ ఎబౌ డెప్త్, తార్జ్ కాంపౌండ్ వాల్	నిమ్మ -2, సీతాఫలం -2, మామిడి-3, మునగ -1
62	గ్రామ కంఠం	సాగబోయిన వెంకటేశ్వర్లు తండ్రి వీరయ్య	మెరక	3/124	311.19	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లింత్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక	చింత -1, మామిడి -1, తాటి -1,
63	గ్రామ కంఠం	మెండి మంగమ్మ భర్త జోగారావు	మెరక	3/139	504.802	తాటాకుల ఇల్లు, తార్జ్ హౌస్ (ఫ్లింత్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల పాక, తార్జ్ షెడ్ ఇన్ ఫ్రంట్, తార్జ్ షెడ్ ఫార్ కిచెన్, తాటాకుల పాక, తాటాకులగోడలు, మడ్ ఫ్లోర్, తార్జ్ కాంపౌండ్ వాల్	-----
64	గ్రామ కంఠం	సాగబోయిన నరసింహారావు తండ్రి వీరయ్య	మెరక	3/121	2100	ఏసీ షీట్ హౌస్ వాల్స్ విత్ బి యం ఐ సి యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లింత్), సిసి ఫ్లోర్, టేకుచెక్క@83%, హై బేస్మెంట్, ఎక్స్‌ట్రానల్ ఫ్లోరింగ్ టైల్స్, తాటాకుల పాక, తార్జ్ షీట్ షెడ్ ఇన్ ఫ్రంట్, పశువుల షెడ్ (ఎవే ఫ్రమ్ హౌస్), తాటాకుల పశువుల పాక, తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, టాయిలెట్ బ్లాక్, టాయిలెట్ విత్ ఏసీ షీట్ రూఫ్, సెప్టిక్ ట్యాంక్, వాటర్ టబ్, సిసిట్రైప్, సిసిఫ్లోరింగ్, కాంపౌండ్ వాల్, కాంపౌండ్ వాల్ బియంఐసి యం, ప్లాస్టరింగ్ (17-1.8) M ఆఫ్ టీక్ ఒక్కో, ఐరన్ గేట్స్	జామ -2, మామిడి -3, సీతాఫలం -1
	గ్రామ కంఠం	సాగబోయిన జయమ్మ	Dry	3/121	---		
	గ్రామ కంఠం	సాగబోయిన శైల	Dry	3/121	---		
65	గ్రామ కంఠం	సాగబోయిన భద్రమ్మ భర్త వీరయ్య	మెరక	3/121	305.958	తార్జ్ హౌస్, తార్జ్ హౌస్ (ఫ్లింత్), నో వాల్స్, మడ్ ఫ్లోర్, చెక్కఅటక, తార్జ్ కాంపౌండ్ వాల్	జామ -1, మామిడి -2, సీతాఫలం -1
66	గ్రామ కంఠం	తుర్గం రాజులు తండ్రి బుచ్చయ్య	మెరక	----	664.398	తార్జ్ హౌస్, తార్జ్ హౌస్ (ఫ్లింత్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, తార్జ్ షెడ్ ఇన్ ఫ్రంట్, తార్జ్ షెడ్ ఇన్ ఫ్రంట్, తార్జ్ కాంపౌండ్ వాల్	-------
67	గ్రామ కంఠం	తుర్గం రామ మూర్తి తండ్రి బాపనయ్య	మెరక	4/94	121.115	ఏసీ షీట్ హౌస్ వాల్ విత్ బి యం ఐ సి యం, ఏసీ షీట్ హౌస్ (ఫ్లింత్) సి సి ఫ్లోర్, తార్జ్ షెడ్, తార్జ్ షీట్ షెడ్ ఇన్ ఫ్రంట్, తార్జ్ కాంపౌండ్ వాల్	జామాయిల్ -10, అరటి -1, బొప్పాయి -1, గానుగ-1, పొన్న-1
68	గ్రామ కంఠం	బిట్రా వెంకయ్య తండ్రి వీరయ్య	మెరక	---	189.77	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లింత్), మట్టి గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక	-----
69	గ్రామ కంఠం	పెనుబల్లి సత్యనారాయణ తండ్రి వెంకయ్య	మెరక	4/3	269.1	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లింత్), తాటాకుల గోడలు, సి సి ఫ్లోర్	జామ-3, తాటి-2, కొబ్బరి -1
70	గ్రామ కంఠం	మడెం నాగలక్ష్మి భర్త వెంకటేశ్వర్లు	మెరక	----	213.13	తాటాకుల ఇల్లు , తాటాకుల ఇల్లు (ఫ్లింత్), తార్జ్ వాల్స్, మడ్ ఫ్లోర్	----
71	గ్రామ కంఠం	తుర్గం లక్ష్మీ దేవి భర్త సూరిబాబు	మెరక	4/24	752.784	తాటాకుల ఇల్లు, తాటాకుల ఇల్లు (ఫ్లింత్), మడ్ వాల్స్, సి సి ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల పాక , తాటాకుల పాక, తార్జ్ కాంపౌండ్ వాల్	టేకు -3, ములగ-1, తాటి -8
72	గ్రామ కంఠం	వడం గంగరాజు తండ్రి కోటేశ్వరరావు	మెరక	----	605.152	తాటాకుల ఇల్లు, తార్జ్ హౌస్ (ఫ్లింత్), తాటాకుల గోడలు, సి సి ఫ్లోర్, బోర్ వెల్ 30 ఫీట్ ఎబౌ డెప్త్ , తార్జ్ కాంపౌండ్ వాల్	-----
73	గ్రామ కంఠం	కమ్మ శ్రీలత భర్త కోటేశ్వరరావు	మెరక	4/33	130.544	తార్జ్ కాంపౌండ్ వాల్	-----
74	గ్రామ కంఠం	వల్లే సత్యం తండ్రి మల్లయ్య	మెరక	4/42	751.08	మంగళూరు టైల్డ్ హౌస్ వాల్స్ బి యం ఐ సి యం మంగళూరు టైల్డ్ హౌస్ (ఫ్లింత్) మడ్ ఫ్లోర్, తార్జ్ రూఫ్, తార్జ్ షెడ్ (విత్ అవుట్ వాల్స్) ఇన్ ఫ్రంట్, తాటాకులపాక, (విత్ జెట్ వాల్స్) ఇన్ రియర్, తార్జ్ కంపౌన్డ్ వాల్	-----
75	గ్రామ కంఠం	నల్లగొప్పుల సోమయ్య తండ్రి బోగరామయ్య	మెరక	----	709.98	తాటాకుల ఇల్లు, తార్జ్ హౌస్ (ఫ్లింత్), తాటాకుల గోడలు, మడ్ ఫ్లోర్, చెక్క అటక, తాటాకుల పాక, తాటాకుల షెడ్ ఇన్ ఫ్రంట్, పశువుల పాక, తార్జ్ షెడ్ 1 ఫర్ క్యాటిల్, తార్జ్ షెడ్ 2 ఫర్ క్యాటిల్, తార్జ్ షెడ్ 3 ఫర్ క్యాటిల్	-----

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భూములో గాని వుంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగించుట గాని చేయవలెను.

సం/- **సి.వి.ప్రవీణ్ ఆదిత్య,** I.A.S., స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (FAC), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

క్లుప్తంగా...

మాజీ మంత్రి అఖిలప్రియ ఇంటి ముందు నిరసన

అప్పులు చెల్లించాలని తీవ్రస్థాయిలో బంధువుల ఘర్షణ



అఖిలప్రియ ఇంటి ముందు నిరసన తెలుపుతున్న బంధువులు

ఆళ్లగడ్డ: తీసుకున్న అప్పులు తిరిగి చెల్లించాలంటూ టీడీపీ మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఇంటి ముందు బంధువులంతా ఎకమై నిరసన తెలిపారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. భూమా నాగిరెడ్డి, శోభనాగిరెడ్డి ఉన్న కాలంలో బంధువుల వద్ద సుమారు రూ.8 కోట్లు అప్పుగా తీసుకున్నారు. వారు చనిపోయిన తర్వాత అప్పులు చెల్లించాలని వారసురాలైన అఖిలప్రియను అడుగుతుంటే సరైన సమాధానం ఇవ్వకపోవడంతో గురువారం రాత్రి అందరూ కలిసి ఆమె ఇంటికి వెళ్లారు. అప్పులు తిరిగి చెల్లించాలని గొడవపడ్డారు. మీకు ఎలాంటి బాకీ లేనని, తాను ఏమైనా రాసిచ్చిన పత్రాలు ఉంటే చూపాలని అఖిలప్రియ అనడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. కొందరు మధ్యవర్తులు బంధువులను సముదాయించి బయటకు తీసుకొచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం మరి కొందరు బంధువులు తోడై అందరూ కలిసి అఖిలప్రియ ఇంటి మీదకు వెళ్లడంతో మళ్లీ ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ విషయం పోలీసులకు తెలియడంతో పట్టణ ఎస్‌ఐ వెంకటరెడ్డి అక్కడికి చేరుకొని అఖిలప్రియ బంధువులకు సర్దిచెప్పారు. అయినప్పటికీ, బాధితులు అఖిలప్రియ ఇంటి ఎదుట నిరసన కొనసాగించారు.

'పుట్టా' ఆరోపణలు అర్థరహితం

టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి



తిరుమల: తనకు హిందూ ధర్మం, శాస్త్రాలు తెలియవని టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆరోపించడంపై టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. హిందూ ధర్మమన్నా, ధర్మశాస్త్రాలు అన్నా తనకు అపారమైన విశ్వాసం ఉందన్నారు. తన నేతృత్వంలో గత నాలుగేళ్లుగా దేశ, విదేశాల్లో సైతం టీటీడీ పెద్దఎత్తున హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తోందని శుక్రవారం ఒక ప్రకటనలో వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. అలాగే, దేశవ్యాప్తంగా గుడికో గోమాత కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లోని గిరిజన, ఎస్సీ, మత్స్యకార గ్రామాల్లో ఇప్పటికే 500కు పైగా ఆలయాలు నిర్మించినట్లు ఆయన తెలిపారు. మరో 1108 పైగా ఆలయాల నిర్మాణం పూర్తయ్యే దశలో ఉన్నాయనీ, ఇంకా సుమారు వెయ్యి ఆలయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని వెల్లడించారు. ప్రపంచ శాంతి, ప్రజల ఆరోగ్యం కోసం గతంలో ఎన్నడూలేని విధంగా యజ్ఞ, యాగాదులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. శ్రీవారి వైభవోత్సవాలు, కళ్యాణోత్సవాలు, యజ్ఞ, యాగాల్లో స్వయంగా పాల్గొంటున్నామనీ, సొంత నిధులతో అనేక యజ్ఞ యాగాదులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలి

సీఎం జగన్‌కు ముద్రగడ లేఖ



కిర్లంపూడి: బీసీ రిజర్వేషన్ కోసం బలిజ, తెలగ, ఒంటరి, కాపులు ఏళ్ల తరబడి చేస్తోన్న పోరాటానికి ముగింపు పలికే దిశగా అడుగులు వేయాలని కోరుతూ సీఎం వైఎస్ జగన్‌కి మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం లేఖ రాశారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని ఆయన స్వగృహంలో లేఖ ప్రతులను శుక్రవారం మీడియాకు విడుదల చేశారు. గతంలో కాపులకు బీసీ రిజర్వేషన్ కోసం పోరాటం చేసినప్పుడు పూర్తి మద్దతు ఇచ్చారని తాను తెలుసుకున్నానని పేర్కొన్నారు. కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించే విషయంలో న్యాయం చేయాలని కోరారు.

చంద్రబాబు అద్దె మైకు పవన్ కళ్యాణ్

838వ రోజు దీక్షల్లో బహుజన నేతలు



నిరసన దీక్షల్లో బహుజన నేతలు

తాడికొండ: సమాజ వినాశకర్త చంద్రబాబుకు.. ప్యాకేజీ పవన్ కళ్యాణ్ అద్దెమైకులా వ్యవహరిస్తున్నాడని బహుజన పరిరక్షణ సమితి నాయకులు మండిపడ్డారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 838వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న పవన్‌ను ప్రజలు తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. బహుజన పరిరక్షణ సమితి నాయకులు ఎం.గురునాథం, ఎస్.జోషి, బి.సాంబయ్య, ఇ.ఆదాం, పులి దాసు పాల్గొన్నారు.

రాజకీయ రాద్ధాంతమే..

- జీవో 1లో ఎక్కడా నిషేధం అన్న పదం లేదు
- ఎపిక్ ఫోరం ఆధ్వర్యంలో విజయవాడలో పౌర హక్కులపై సదస్సు



మాట్లాడుతున్న విజయబాబు

సాక్షి, అమరావతి: ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ విపక్ష పార్టీల నాయకులు జీవో నం.1పై రాజకీయాలు చేస్తున్నారని విద్యావంతులు, న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత స్వార్థ ప్రయోజనాలకు 11 మంది అమాయకులు బలైతే పోలీసులపై నిందలు వేయడం ఏమిటని నిలదీశారు. గతంలో గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమహేంద్రవరంలో చంద్రబాబు పబ్లిసిటీ పిచ్చితో 29 మంది మృత్యువాత పడితే అందుకు ప్రజలదే బాధ్యతంటూ టీడీపీ నిస్సిగ్గుగా వ్యవహరించిందని మండిపడ్డారు. వాస్తవానికి మన దేశంలో న్యాయ వ్యవస్థ నిర్మాణంతో పాటు చట్టాలన్నీ బ్రిటిష్ కాలం నాటివేనని స్పష్టం చేశారు. సభలు, సమావేశాలను రోడ్లపై కాకుండా అనువైన ప్రదేశంలో తగిన జాగ్రత్తలతో నిర్వహించుకోవాలని సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.1పై శుక్రవారం విజయవాడలో చర్చా వేదిక నిర్వహించారు. పౌర హక్కులపై ఏపీ ఇంటెలెక్చువల్ అండ్ సిటిజన్ ఫోరం (ఎపిక్) ఆధ్వర్యంలో పి.విజయబాబు అధ్యక్షతన ఓ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం సామాన్యులను సమిధలుగా మారుస్తున్నారని సిద్ధార్థ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పౌరహక్కులే ప్రధానమని, వాటి పరి రక్షణకు చట్టాలు చేయడం ప్రభుత్వాల బాధ్యతని విజయబాబు పేర్కొన్నారు.

ప్రాథమిక హక్కులు అందరికీ ఉంటాయి..

రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో నం.1లో ఏముందో తెలుసుకోకుండా ఓ వర్గం మీడియా భావ కాలుష్యాన్ని సృష్టిస్తోంది. రోడ్లు, ఇరుకైన ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహించరాదని అందులో ఉంది. సభలు నిర్వహించుకునేందుకు ముందస్తు అనుమతి, జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ర్యాలీలు, రోడ్డు షోలపై నిషేధం లేదు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రోడ్లపై సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. రోడ్లు ఉన్నది ప్రజలు తిరిగేందుకేగానీ సభల కోసం కాదని కోర్టు పేర్కొంది. రోడ్లను రాజకీయ క్రీడా మైదానాలుగా మారుస్తున్న కొందరు నాయకులు తమ ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతున్నట్లు విష ప్రచారం చేస్తున్నారు. ప్రాథమిక హక్కులనేవి రోడ్డుపై తిరిగే ప్రతి ఒక్కరికీ ఉంటాయి. ప్రతిపక్ష నేత చంద్రబాబు నిర్వహించిన సభల్లో 11 మంది ప్రాణాలు కోల్పోయినా కమ్యూనిస్టులు స్పందించలేదు. కారకులను వదిలేసి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకున్న ప్రభుత్వాన్ని నిందిస్తున్నారు. రోడ్లను ఆక్రమించి కట్టిన గోడ కూల్చినందుకే ఉద్యమ స్థాయిలో స్పందించిన జనసేన అధినేత 11 మంది అమాయకులు చనిపోతే ఎందుకు స్పందించడం లేదు?

– పి.విజయబాబు, ఎపిక్ ఫోరం అధ్యక్షుడు

చట్టంపై వక్రభాష్యం



ఏదైనా దుర్ఘటన జరిగి సామాన్యులకు ఇబ్బందిగా, ప్రమాదకరంగా మారినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.1తో తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించింది. ఈ చట్టం ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది. తన చర్యలతో ప్రాణాలు పోతున్నా పట్టించుకోకుండా హక్కులను వినియోగించుకుంటున్నానని చెప్పే వారిని ఏమనాలి? రోడ్లపై ర్యాలీలు నిర్వహించరాదని చట్టంలో లేదు. సభలు మాత్రమే వద్దని అందులో పేర్కొన్నారు.

– జి.రామచంద్రారెడ్డి, రిటైర్డ్ ప్రొఫెసర్

చట్టాలన్నీ బ్రిటిష్ కాలం నాటివే..



శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ప్రస్తుతం దేశంలో అమలు చేస్తున్న చట్టాలన్నీ బ్రిటిష్ కాలం నాటివే. అలాంటి వాటిలో 1861 పోలీస్ చట్టం ఒకటి. జీవో నం.1 పోలీస్ చట్టానికి అనుగుణంగానే ఉంది. ఇందులోని నిబంధనలు ఎప్పటి నుంచో ఆచరణలో ఉన్నాయి. చంద్రబాబు ప్రభుత్వంలోనూ ఈ నిబంధనలు ఉన్నాయి. ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం రాద్ధాంతం చేస్తున్నారు. బహిరంగ సభల నిర్వహణకు ఏర్పాట్ల బాధ్యత నిర్వాహకులదే. సమయం, ప్రదేశం, ఎంతమంది వచ్చే అవకాశం ఉంది? ఎప్పటి నుంచి ఎప్పటిదాకా నిర్వహిస్తారు? వలంటీర్ల ఏర్పాటు లాంటి వివరాలతో పోలీసుల అనుమతి తీసుకోవాలి. నిర్దిష్ట సమయానికి నిర్వహించలేకపోతే కారణాలను వివరిస్తూ మరోసారి అనుమతి పొందాలి. పోలీసులు సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని చట్టంలో ఉంది. జీవో నం.1లో సభలపై నిషేధం గానీ, అభ్యంతరకర అంశాలుగానీ లేవు.

– ఏఎస్ఎన్ రెడ్డి, రిటైర్డ్ ఎస్పీ

జీవో వచ్చాక కూడా సభలు జరిగాయ్



ఓ ఘటన జరిగినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.1 తెచ్చింది. ఇది సభలను, ర్యాలీలను నిషేధిస్తూ చేసింది కాదు. ఈ చట్టం చేశాక ఒంగోలులో బాలకృష్ణ, విశాఖలో చిరంజీవి సినిమా సభలు జరిగాయి. తర్వాత పవన్ కళ్యాణ్ సభ కూడా జరిగింది. ఒకవేళ జీవోలో నిషేధం అని ఉంటే ఈ సభలు జరిగేవా? ప్రతిపక్ష పార్టీలు స్వలాభం కోసం ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయి. 14 ఏళ్లు సీఎంగా చేసిన వ్యక్తికి ఈ చట్టంలో ఏముందో తెలియదంటే అవివేకమే అవుతుంది.

– పిల్లా రవి, న్యాయవాది

రోడ్లను దిగ్బంధించే హక్కు లేదు



నిరసనలు తెలిపేందుకు, బహిరంగ సభల నిర్వహణకు ప్రత్యేక వేదికలుంటాయి. అక్కడ మాత్రమే చేపట్టాలి. రోడ్లను దిగ్బంధించి సభలు నిర్వహించే హక్కు ఎవరికీ లేదని కేరళ హైకోర్టు గతంలో తీర్పునిచ్చింది. దండి మార్చ్ సైతం మహాత్మాగాంధీ 78 మందితోనే నిర్వహించారు. ఇప్పుడు రాజకీయ నేతలు తమ ఉనికిని చాటుకునేందుకు, స్వలాభం కోసం రోడ్లను దిగ్బంధిస్తున్నారు. ఏదైనా దుర్ఘటన జరిగినప్పుడు పునరావృతం కాకుండా సరిదిద్దే బాధ్యత ప్రభుత్వానిది. అందుకోసమే జీవో నం.1 జారీ చేశారు. అందులో సభలు, ర్యాలీలను నిషేధించలేదు. రోడ్లపై సభలు వద్దని మాత్రమే పేర్కొన్నారు. ప్రత్యేక ప్రదేశంలో నిర్వహించే సభలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఈ జీవోను అమలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఓ యువకుడు హైకోర్టుకు వెళితే దీనిపై వెంటనే స్పందించాల్సిన అవసరం లేదని న్యాయస్థానం పేర్కొంది. కానీ నాలుగు రోజుల్లోనే ఈ జీవోను రద్దు చేయాలని ఒకరు ఆశ్రయిస్తే ఇది బ్రిటీష్ కాలం నాటి చట్టమని ఆక్షేపించింది. వాస్తవానికి మన న్యాయ వ్యవస్థ నిర్మాణం, చట్టాలన్నీ బ్రిటిష్ కాలం నాటివే.

– కృష్ణంరాజు, ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

జీవో నంబర్ 1 సరైనదే

సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ



కంచిలి/కాశీబుగ్గ: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 1 సరైనదేనని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన శుక్రవారం శ్రీకాకుళం జిల్లా కంచిలిలో విలేకరులతో మాట్లాడారు. రోడ్ల మీద సభలు, రోడ్‌షోలు నిర్వహించే సందర్భాల్లో అనువైన స్థలాలను అంచనా వేసేందుకు పోలీసుల అనుమతిని తప్పనిసరి చేస్తూ అమలు చేస్తున్న జీఓ మంచిదని అన్నారు. ఇటీవల జరిగిన ఘటనల దృష్ట్యా ఈ జీఓను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే దీన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలని తెలిపారు. అధికార పార్టీకి ఒక విధంగా, ప్రతిపక్ష, విపక్ష పార్టీలకు ఒక విధంగా అమలు చేయకూడదని సూచించారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయని ప్రచారం జరుగుతోందని, తాను మాత్రం అలా భావించడం లేదన్నారు. ఎన్నికల నియమావళిలో కూడా సంస్కరణలు తేవాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం ముఖ్యమని, ఉత్తరాంధ్ర ప్రత్యేక రాష్ట్రం వంటి చిన్న రాష్ట్రాల డిమాండ్ సరైంది కాదన్నారు. ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్టు ప్రకారం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.జగదీష్ పట్నాయక్, మునకాల కృష్ణమూర్తి, సాహుకారి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పనితీరు భేష్..

శ్రీకాకుళం జిల్లా పలాసలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కిడ్నీ రీసెర్చ్ సెంటర్ చూస్తుంటే ఆనందంగా ఉందని, ఉద్దానం కిడ్నీ రోగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేపడుతున్నందుకు ప్రభుత్వ పనితీరును మెచ్చుకుంటున్నానని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన శుక్రవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో పద్మనాభపురం వద్ద నిర్మిస్తున్న 200 పడకల కిడ్నీ ఆస్పత్రిని సందర్శించారు. ఇక్కడి కిడ్నీ వ్యాధి శాశ్వత పరిష్కారానికి గత ప్రభుత్వాలు ఆలోచన చేయలేదని, వైఎస్ జగన్ సీఎం అయిన వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మించడం గొప్ప విషయమన్నారు. ఉద్దానంలో ఇంటింటికీ శుద్ధజలం అందించేందుకు రూ.700 కోట్లతో ప్రాజెక్టు నిర్మించడం గొప్ప పని అన్నారు. ఆయన దత్తత తీసుకున్న సహలాలపుట్టుగను సందర్శించారు. కాగా, మంత్రి సీదిరి అప్పలరాజుతో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వ పనితీరును మెచ్చుకున్నారు.

వీర మరణం ఖాయమే!

పవన్ కళ్యాణ్‌పై మంత్రులు ధ్వజం

సాక్షి అమరావతి, సాక్షి, విశాఖపట్నం, శ్రీకాకుళం సత్తెనపల్లి: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు పొలిటికల్ వైఫ్ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మంత్రులు ధ్వజమెత్తారు. జనసేన మాటున చంద్రబాబు కోసం పని చేస్తూ వ్యూహం అని మభ్యపుచ్చుతూ ప్యాకేజీ తీసుకోవటాన్ని యువత గ్రహించాలని కోరారు. రాష్ట్ర ఐటీశాఖ మంత్రి పేరు తనకు తెలియదని బుకాయిస్తున్న పవన్‌కు కనీసం భార్యా పిల్లల పేర్లైనా గుర్తున్నాయా? అని నిలదీశారు. వైఎస్సార్ సీపీకి అండగా నిలుస్తున్న కాపుల్లో చీలిక తెచ్చేందుకు పవన్ యజమాని చంద్రబాబు పన్నుతున్న కుట్రలు ఎన్నటికీ నెరవేరవని స్పష్టం చేశారు. ఒంటరిగా పోటీ చేస్తే వీర మరణం తప్పదని, సీఎం జగన్‌ను ఎదుర్కొనే శక్తి తనకు లేదంటూ పవన్ ఎన్నికలకు ముందే పరోక్షంగా ఓటమిని అంగీకరించారన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంతోపాటు వివిధ ప్రాంతాల్లో మంత్రులు శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.

ఫిషింగ్ హార్బర్లు పరిశీలిద్దామా?



పవన్ కళ్యాణ్ ఓ పగటి వేషగాడు. 2014 నుంచి 2019 వరకు ఉత్తరాంధ్ర వెనుకబాటుతనంపై మాట్లాడితే ప్యాకేజీ తగ్గిస్తానని పవన్‌కు ఆయన యజమాని చంద్రబాబు చెప్పారా? స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రెండు హార్బర్లు మాత్రమే ఉంటే సీఎం జగన్ వచ్చాక తొమ్మిదికి పెరిగాయి. ఫిషింగ్ హార్బర్లు పరిశీలిద్దాం వస్తావా? దమ్ముందా? మత్స్యకారులైన మా కుటుంబంలో అన్నయ్యలు ముంబై, గోవా లాంటి ప్రాంతాలకు వలస వెళ్లి కష్టపడి సంపాదిస్తే చదువుకున్నా. సీఎం జగన్.. పవన్ లాంటి గ్రామ సింహాలకు బెదిరే నాయకుడు కాదు. మూడు పెళ్లాల కళ్యాణ్ అని మేం అనలేమా? పవన్ జన్మలో నాయకుడు కాలేరు. బట్టలూడదీయడమంటే పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోవడం.

– డాక్టర్ సీదిరి అప్పలరాజు, పశు సంవర్ధక శాఖ మంత్రి

గొప్ప పుస్తకాలు చదివానంటూ పిచ్చి ప్రేలాపనలా?



శ్రీశ్రీ, వంగపండు, గిడుగు రామ్మూర్తి, చాగంటి సోమయాజులు లాంటి వారి పుస్తకాలు చదివానంటూ గొప్పలు చెబుతూనే పవన్‌కల్యాణ్ పిచ్చి ప్రేలాపనలు చేయడం తగదు. రాజకీయ పార్టీ పెట్టిన వ్యక్తి సహనం, ఓర్పుతో ఉంటూ పేదల కష్టాలపై అవగాహన పెంచుకోవాలి. ఈ లక్షణాలు పుష్కలంగా ఉండటం వల్లే సీఎం జగన్ ప్రజా నాయకుడిగా ఎదిగారు. శ్రీకృష్ణ, శివరామకృష్ణన్ కమిటీల నివేదికలను ఏనాడైనా పవన్ కళ్యాణ్ చదివారా? హైదరాబాద్ విషయంలో జరిగిన తప్పు పునరావృతం కారాదంటే మూడు రాజధానులు ఒక్కటే మార్గం. చంద్రబాబు దేశంలోనే అత్యంత ధనవంతుడైన రాజకీయ నాయకుడని 19ఏళ్ల క్రితమే తెహల్కా డాట్ కామ్ వెల్లడించింది.

– ధర్మాన ప్రసాదరావు, రెవెన్యూశాఖ మంత్రి

హవాలా డబ్బుతో కేంద్రానికి చిక్కిన నటుడెవరు?



వైఎస్సార్‌సీపీకి దన్నుగా నిలుస్తున్న కాపులను చీల్చాలని పవన్‌కు ఆయన యజమాని చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యాన్ని ఎప్పటికీ చేరుకోలేరు. దత్త పుత్రుడు, దత్త తండ్రి కుట్రలు ఫలించవు. మహిళలను, కాపు సామాజికవర్గ నేతలను దూషిస్తే తగిన శాస్తి తప్పదు. రాజకీయంగా చచ్చిపోయిన చంద్రబాబును బతికించడానికే రణస్థలంలో పవన్ యువశక్తి సభ నిర్వహించారు. ఒంటరిగా సీఎం జగన్‌ను ఎదుర్కోలేనని పవనే అంగీకరించాడు. పవన్ మద్దతుతో నడిచిన చంద్రబాబు ప్రభుత్వంలో ఎంత మంది కాపుల మీద కేసులు పెట్టి వేధించారో గణాంకాలే నిదర్శనం. 2014–19 వరకు సరాసరి రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు ఏటా రూ.11 వేల కోట్లు. వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత, కరోనా ఇబ్బందులున్నా సరాసరి ఏటా రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. అభివృద్ధి సూచీలో దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేరెత్తే అర్హత, క్యారెక్టర్ పవన్ కళ్యాణ్‌కి లేదు. పోలాండ్‌కు రూ.1,800 కోట్లను హవాలా రూపంలో చేరవేస్తూ రాజకీయ పార్టీ నడుపుతున్న ఓ సినిమా నటుడు కేంద్రానికి పట్టుబడ్డాడని మూణ్నెల్లుగా పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ నడుస్తోంది. ఆ రాజకీయ నటుడు ఎవరో?

– దాడిశెట్టి రాజా, రహదారులు, భవనాల శాఖ మంత్రి

తెలుగు రాజకీయాల్లో కామెడీ పీస్



తెలుగు రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ఓ కామెడీ పీస్. తనంతటి సంస్కారవంతుడైన నాయకుడు లేడంటూనే ఏరా.. పోరా.. తురే.. అరేయ్.. అని మాట్లాడుతుంటారు. ఆరాటం తప్ప పోరాటం తెలియదు. ఒంటరిగా పోటీ చేసే శక్తి తనకు లేదని, చంద్రబాబు తోడు కావాలని యువశక్తి సభ సాక్షిగా పవన్ కళ్యాణ్ చాలా క్లియర్‌గా చెప్పాడు. సీఎం జగన్‌పైకి సింగిల్‌గా వెళ్తే వీరమరణం చెందుతానని అంటున్నాడు. చంద్రబాబు పరిస్థితి కూడా అదే కదా? మీరిద్దరూ సింగిల్‌గా ఎన్నికలకు వెళ్తే మటాషేనని అర్థమైంది కదా? పవన్ తన పార్టీ కోసం కాకుండా చంద్రబాబు కోసం పని చేస్తూ ప్యాకేజీ తీసుకుంటున్నారు. ఈ విషయాలను యువత గ్రహించాలి.

– అంబటి రాంబాబు, జలవనరుల శాఖ మంత్రి

గంజాయి తాగినట్లుగా..




శీలావతి గంజాయి తాగినట్లుగా పవన్ మాట్లాడారు. సిద్ధాంతం, లక్ష్యం లేని జనసేన పార్టీని 'చంద్రసేన'గా మార్చేసి చంద్రబాబు కోసం ప్రచారం చేసుకోవాలి. పవన్ కళ్యాణ్‌లో నారా వారి నరాలు.. కమ్మని పసుపు రక్తం నిండిపోయాయి. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి పేరు ఆయనకు తెలియదట. ఐటీ మంత్రి పేరు తెలియదు సరే.. కనీసం నీ భార్యా పిల్లల పేర్లు అయినా తెలుసా? టకీమని చెప్పగలవా? మా కుటుంబం ఎన్నో దశాబ్దాలుగా అందరికీ తెలుసు. 60 ఏళ్ల రాజకీయ చరిత్ర ఉన్న కుటుంబం మాది. నువ్వు పుట్టక ముందు మా తాత పెందుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. మీలా సన్నాసి రాజకీయాలు చేసే కుటుంబం కాదు మాది.

– గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి

కుట్రలు చేసి మనుషులను చంపి జీవో తీసుకొచ్చారు

నారావారిపల్లెలో చంద్రబాబు



చంద్రగిరి (తిరుపతి జిల్లా): తన సభలకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తుంటే ఈ ప్రభుత్వం కుట్రలు చేసి, అక్కడికి వచ్చిన మనుషులను చంపి జీవో నంబరు 1 తీసుకొచ్చిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ఏ రాజకీయ పార్టీ సమావేశాలు పెట్టకూడదని, వాళ్లు మాత్రం పెట్టుకోవచ్చని విమర్శించారు. ఆయన శుక్రవారం నారావారిపల్లెలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వంలో ఉన్నవారు రాజకీయంలో ఉండడానికి అనర్హులన్నారు. రౌడీయిజం, హత్యలు, కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ తప్పును కప్పిపుచ్చుకోవడానికి పోలీసుల సహకారంతో ఎదురుదాడికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. తన కుప్పం పర్యటనలో వైఎస్సార్‌సీపీ అల్లర్లు చేసి విధ్వంసం చేస్తే పోలీసులే టీడీపీ కార్యకర్తలపై ఎదురు కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రమంతా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మీడియా, కులసంఘాలన్నీ వారికి ఊంపుడుగత్తెలు మాదిరిగా అయిపోయాయంటూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. మరోవైపు సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుక్రవారం మధ్యాహ్నం నారావారిపల్లెకు చేరుకున్నారు.

అందుకే సంక్రాంతి కానుకలు ఇచ్చా

సాక్షి, అమరావతి: అన్ని వర్గాల ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే తన హయాంలో పేదలకు సంక్రాంతి కానుకలను ఇచ్చే సంప్రదాయానికి నాంది పలికినట్లు చంద్రబాబు తెలిపారు. రంజాన్, క్రిస్మస్ పర్వదినాలకి కూడా కానుకలిచ్చినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా ప్రజలకు ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.

• నేటి నుంచి బుకింగ్స్.. రేపటి నుంచి పరుగులు

పట్టాలపై విమానయానం

సికింద్రాబాద్ నుంచి వైజాగ్‌కు 8.5 గంటల్లోనే వందేభారత్

- ఇప్పటి వరకు మిగతా సూపర్‌ఫాస్ట్ రైళ్లు తీసుకుంటున్న సగటు సమయం 12 గంటలు
- వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి స్టేషన్లలోనే హాల్ట్
- సంక్రాంతి రోజు ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్న ప్రధాని





సాక్షి, హైదరాబాద్: క్షణాల్లో వేగం అందుకుంటుంది. గంటకు 90–100 కి.మీ. వేగంతో పట్టాలపై పరుగులు తీస్తుంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ అత్యాధునిక వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రేపటి నుంచి తెలుగు రాష్ట్రాలకు అందుబాటులోకి రానుంది. దేశంలో ఇప్పటి వరకున్న అన్ని రైళ్ల కంటే అత్యధిక వేగంతో పరుగులు తీసే ఈ రైలు ఎలాంటి కుదుపులు లేని, సౌకర్యవంతమైన విమాన ప్రయాణ అనుభూతిని కలిగిస్తుంది. ఈ రైలు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నానికి కేవలం ఎనిమిదిన్నర గంటల్లో చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి 697 కి.మీ. (రైలు మార్గం) దూరంలో ఉన్న విశాఖకు చేరుకునేందుకు ప్రస్తుతం మిగతా సూపర్‌ఫాస్ట్ రైళ్లలో సగటున 12 గంటలు పడుతోంది. కానీ వందేభారత్ వాటి కంటే మూడున్నర గంటల నుంచి నాలుగు గంటల ముందే చేరుకునేలా పరుగుపెట్టనుంది. సంక్రాంతి శుభవేళ ఆదివారం ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి తొలి పరుగు ప్రారంభించనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఈ రైలుకు పచ్చజెండా ఊపి ప్రారంభించనుండగా, సికింద్రాబాద్ స్టేషన్‌లో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి జెండా ఊపనున్నారు.

నాలుగే స్టేషన్లు..

ఈ రైలు సికింద్రాబాద్‌లో బయలుదేరి విశాఖ చేరుకునేలోపు కేవలం నాలుగు స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. సోమవారం నుంచి రెగ్యులర్ ప్రయాణాన్ని ప్రారంభించనున్న వందేభారత్ రైలు, సికింద్రాబాద్ స్టేషన్‌లో మధ్యాహ్నం 3 గంటలకు బయలుదేరుతుంది. ఆ తర్వాత వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి స్టేషన్లలోనే ఆగనుంది. గమ్యస్థానమైన విశాఖకు రాత్రి 11.30కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు విశాఖలో ఉదయం 5.45 గంటలకు బయలుదేరుతుంది. అవే నాలుగు స్టేషన్‌లలో నిర్దేశిత సమయాల్లో ఆగుతూ మధ్యాహ్నం 2.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

గుర్తుకొచ్చేది వేగమే...

వందేభారత్ అనగానే ముందుగా గుర్తుకొచ్చేది దాని వేగమే. గంటకు 160 కి.మీ. వేగంతో ప్రయాణించే సామర్థ్యం దీని సొంతం. అయితే, దాని వేగం అధికంగానే ఉన్నా, అంత వేగాన్ని తట్టుకునే ట్రాక్ సామర్థ్యం మనకు లేదు. ఈ మార్గంలో రైళ్ల గరిష్టవేగ పరిమితి 130 కి.మీ. మాత్రమే ఉంది. కానీ గరిష్ట పరిమితితో కాకుండా వందేభారత్ రైలు సగటున 90–100 కి.మీ. వేగంతోనే పరుగుపెట్టనుంది. ప్రస్తుతం ఇతర సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ల సగటు గరిష్ట వేగం గంటకు 60 కి.మీ. మాత్రమే ఉంది.

తొలిరోజు 21 స్టేషన్లలో హాల్ట్

జనవరి 15న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరాక తొలిరోజున మాత్రమే 21 స్టేషన్లలో ఆగుతుంది. మార్గమధ్యంలో చర్లపల్లి, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ జంక్షన్, నూజివీడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారపూడి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతూ విశాఖ చేరుకుంటుంది. ఆ తర్వాత అంటే రెండోరోజు నుంచి వరంగల్, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి స్టేషన్లలో మాత్రమే ఈ రైలు ఆగుతుంది.

నేటి నుంచి బుకింగ్స్


ఈ రైల్లో 16 కోచ్‌లుంటాయి. ఇందులో రెండు కోచ్‌లు ఎగ్జిక్యూటివ్ కేటగిరీవి కాగా, మిగతావి ఎకానమీ కోచ్‌లు. ఎగ్జిక్యూటివ్ కోచ్‌లో 104 సీట్లుంటాయి. ఎకానమీ క్లాస్‌లో 1024 ఉంటాయి. మొత్తం సీట్లు 1128. టికెట్లు శనివారం నుంచి ఆన్‌లైన్‌లో, కౌంటర్లలో అందుబాటులో ఉంటాయి.

జత లేని రైలు కేటగిరీ ఇదే..

సాధారణంగా ఒక రైలు సర్వీసు నడవాలంటే రెండు రైళ్లుంటాయి. ఒక రోజుకు మించి ప్రయాణ సమయం పట్టే సర్వీసుల్లో మూడు రైళ్లుంటాయి. కానీ ఇలా జత రైళ్లు లేని సర్వీసు ఇదే కావటం విశేషం. ఉదయం 5.45కు విశాఖ నుంచి బయలుదేరే రైలు మధ్యాహ్నం 2.15 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకుని, కేవలం 45 నిమిషాల వ్యవధిలో తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు విశాఖపట్నానికి బయలుదేరుతుంది. దీనికి ముందు, వెనక రెండు అంతర్గత (ఇన్‌బిల్ట్) ఇంజిన్లుంటాయి. ఒకవైపు ఒక ఇంజిన్‌తో, రెండోవైపు మరో ఇంజిన్‌తో నడుస్తాయి.

బర్త్ సర్టిఫికెట్ 21 రోజుల్లోపు పొందకపోతే ఇబ్బందులెన్నో!

- 21 రోజులు దాటితే 30 రోజుల వరకు నిర్దేశిత ఫీజు చెల్లించాల్సిందే
- 30 రోజులు దాటితే తహసీల్దార్..
- ఏడాది దాటితే ఆర్డీవో లేదా ఆపై మేజిస్ట్రేట్ అధికారుల ఆమోదంతో సర్టిఫికెట్
- ఏడాది దాటాక అయితే మరిన్ని తిప్పలు



సాక్షి, అమరావతి: మీ పిల్లల జనన ధ్రువీకరణ పత్రం ఇంకా తీసుకోలేదా.. తీసుకోవచ్చులే అనుకుంటున్నారా? అయితే మీరు ఇబ్బందుల్లో ఉన్నట్టే. మీకు కావాల్సినప్పుడు బర్త్ సర్టిఫికెట్ పొందాలనుకుంటే కొంత ప్రయాస పడక తప్పదు. పిల్లలు పుట్టిన 21 రోజుల్లోపు అయితే మీ ఊళ్లలోనే గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి పైసా ఖర్చు లేకుండా ఉచితంగా జనన ధ్రువీకరణ పత్రం పొందొచ్చు. 21 రోజుల గడువు దాటితే.. చిన్నారి పుట్టిన 30 రోజుల వరకు ఆ గ్రామ పంచాయతీలోనే బర్త్ సర్టిఫికెట్ తీసుకోవచ్చు. అయితే దానికి పంచాయతీని బట్టి రూ.20 నుంచి రూ.100 పై వరకు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.

చిన్నారి పుట్టి 30 రోజులు దాటిపోతే..

ఇక పుట్టిన 30 రోజుల తర్వాత గ్రామ పంచాయతీలో బర్త్ సర్టిఫికెట్లు పొందాలంటే స్థానిక తహసీల్దార్ అనుమతి అవసరం. అంతేకాకుండా సర్టిఫికెట్ కోసం అదనపు ఆలస్య ఫీజులు కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఇక పుట్టిన ఏడాది తర్వాత బర్త్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకుంటే మరిన్ని ఇబ్బందులు తప్పవు. ఎగ్జిక్యూటివ్ లేదా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు మాత్రమే గ్రామ పంచాయతీ కార్యదర్శులు బర్త్ సర్టిఫికెట్ జారీ చేయాల్సి ఉంటుంది. ఆర్డీవో ఆపై మేజిస్ట్రేట్ స్థాయి అధికారులకు మాత్రమే ఈ అధికారాలు ఉంటాయి.



పశ్చిమగోదావరి జిల్లా వద్దిపర్రులో మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాపవరంలో వృద్ధురాలికి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న మంత్రి చెల్లుబోయిన



ప్రకాశం జిల్లా గిద్దలూరులో మహిళకు సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు



కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలోని 4వ వార్డులో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి

మాజీ ఎంపీ కేపీ రెడ్డయ్య కన్నుమూత



కేపీ రెడ్డయ్య భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సీఎం వైఎస్ జగన్ (ఇన్‌సెట్‌లో) ఎమ్మెల్యే పార్థసారథి, ఆయన తల్లిని పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి

- పెనమలూరు ఎమ్మెల్యే పార్థసారథి తండ్రి రెడ్డయ్య
- నివాళులర్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి,అమరావతి/పెనమలూరు: మచిలీపట్నం మాజీ ఎంపీ, ఉయ్యూరు మాజీ ఎమ్మెల్యే, పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి తండ్రి కొలుసు పెదరెడ్డయ్య యాదవ్ (80) శుక్రవారం కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున విజయవాడలోని ఇంట్లోనే తుది శ్వాస వదిలారు. రెడ్డయ్య మరణవార్త తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ బందరు రోడ్డులోని ఆయన ఇంటికి చేరుకొని, భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే పార్థసారథితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, మంత్రులు జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్యేలు బుర్రా మధుసూదన్ యాదవ్, కొడాలి నాని, సింహాద్రి రమేష్, గద్దె రామమోహన్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, వైఎస్సార్‌సీపీ నేతలు దేవినేని అవినాష్, బొప్పన భవకుమార్ తదితరులు రెడ్డయ్య భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రెడ్డయ్య భౌతిక కాయాన్ని విజయవాడ నుంచి స్వగ్రామం కరకంపాడుకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అక్కడ శనివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

1983లో రాజకీయాల్లోకి

కేపీ రెడ్డయ్య 1942లో కృష్ణా జిల్లా కరకంపాడులో జన్మించారు. 1962లో సామ్రాజ్యాన్ని వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు కుమారులు కొలుసు పార్థసారథి, సురేష్‌బాబు, కృష్ణకాంత్ ఉన్నారు. బీటెక్ చదివిన రెడ్డయ్య కొంతకాలం విద్యుత్ శాఖలో ఏఈగా పని చేశారు. 1983లో రాజకీయ అరంగేట్రం చేసి ఉయ్యూరు ఎమ్మెల్యేగా గెలిచారు. 1985 నుంచి 1991 వరకు అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడిగా పని చేశారు. 1991లో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా గెలిచారు. అనేక పదవులు నిర్వహించారు. రెడ్డయ్య మాజీ ప్రధాని పి.వి.నరసింహారావుకు సన్నిహితుడు. రెడ్డయ్య రాజకీయ వారసుడిగా ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి ఎమ్మెల్యేగా ఎన్నికై, మంత్రిగా కూడా పని చేశారు.

ఫిబ్రవరిలో సచివాలయ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్



దాదాపు 14,523 ఖాళీలు ఉన్నట్టు అంచనా

- మూడు నెలల్లో భర్తీ ప్రక్రియ పూర్తి చేసే అవకాశం
- ఖాళీల వివరాలు పంపాలని గ్రామ, వార్డు సచివాలయాల శాఖ లేఖ

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న గ్రామ, వార్డు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఫిబ్రవరిలో ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయనుంది. ప్రాథమిక సమాచారం మేరకు.. మొత్తం 20 కేటగిరీల్లో దాదాపు 14,523 పోస్టులను భర్తీ చేస్తారని తెలుస్తోంది. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రికార్డు స్థాయిలో 1.34 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన సంగతి తెలిసిందే. పోస్టుల భర్తీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా కేవలం నాలుగు నెలల్లోనే ప్రభుత్వం ముగించింది. అప్పట్లో మిగిలిన ఖాళీలకు 2020లో రెండో విడత నోటిఫికేషన్ ఇచ్చి పోస్టులను భర్తీ చేసింది. ఆ తర్వాత వివిధ కారణాలతో భర్తీ కాకుండా మిగిలిపోయిన పోస్టుల భర్తీకి ఇప్పుడు మూడో విడత నోటిఫికేషన్ జారీ ప్రక్రియను మొదలు పెట్టింది.

ఏప్రిల్‌లోపు రాత పరీక్షలు పూర్తి చేసే అవకాశం..

ఈ ఏడాది ఏప్రిల్‌లోపే మూడో విడత నోటిఫికేషన్‌కు సంబంధించిన రాతపరీక్షలు కూడా నిర్వహించాలనే యోచనలో అధికారులు ఉన్నారు. ఈసారి కూడా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోనే రాతపరీక్షలతో సహా మొత్తం భర్తీ ప్రక్రియను చేపడతారు. ఈ మేరకు సచివాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టాలని కోరుతూ గ్రామ, వార్డు సచివాలయ శాఖ గత సోమవారం పంచాయతీరాజ్ శాఖకు లేఖ కూడా రాసింది. అలాగే ఏయే శాఖల్లో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయనే వివరాలను కూడా ఆ లేఖలో పేర్కొంది. ప్రస్తుతం ఎనర్జీ అసిస్టెంట్ సహా మొత్తం 20 కేటగిరీల ఉద్యోగులు గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్నారు. పంచాయతీరాజ్, రెవెన్యూ, మునిసిపల్, వ్యవసాయ, పశు సంవర్ధక, సాంఘిక సంక్షేమ, ఉద్యానవన, సెరికల్చర్, ఫిషరీస్, వైద్య, ఆరోగ్య, హోం శాఖల పర్యవేక్షణలో ఆయా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ కూడా కేటగిరీల వారీగా ఉన్న ఉద్యోగ ఖాళీల వివరాలను మరోసారి పరిశీలించుకునేందుకు ఆయా శాఖల విభాగాధిపతుల నుంచి సమాచారం వేరుగా తెప్పించుకుంటోంది. మొత్తం మూడు నెలల వ్యవధిలోనే ఈ ఉద్యోగాల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు అధికారులు వెల్లడించారు.


ప్రాథమిక సమాచారం మేరకు కేటగిరీల వారీగా ఉద్యోగ ఖాళీలు..

కేటగిరీ	ఖాళీలు
గ్రేడ్ -5 పంచాయతీ కార్యదర్శులు	182
డిజిటల్ అసిస్టెంట్	736
వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్	578
విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్	467
హార్టికల్చర్ అసిస్టెంట్	1,005
సెరికల్చర్ అసిస్టెంట్	23
పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్	4,765
ఫిషరీస్ అసిస్టెంట్	60
ఇంజనీరింగ్ అసిస్టెంట్	982
వీఆర్వో గ్రేడ్-2 లేదా వార్డు రెవెన్యూ సెక్రటరీ	112
విలేజ్ సర్వేయర్ అసిస్టెంట్	990
వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ	170
వార్డు ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ	197
వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సెక్రటరీ	153
వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీ	371
వార్డు ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ	436
వార్డు ఎమినిటీస్ సెక్రటరీ	459
ఏఎన్‌ఎం లేదా వార్డు హెల్త్ సెక్రటరీ	618
మహిళా పోలీసు లేదా వార్డు ఉమెన్ అండ్ వీకర్ సెక్షన్స్ ప్రొటెక్షన్ సెక్రటరీ	1,092
ఎనర్జీ అసిస్టెంట్	1,127
మొత్తం	14,523

(నోట్: ఎనర్జీ అసిస్టెంట్ ఉద్యోగాలకు మిగిలిన ఉద్యోగాల నోటిఫికేషన్‌తో సంబంధం లేకుండా మరొక నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది)

షార్‌లో పీఐఎఫ్ భవన నిర్మాణం పూర్తి

- మొదటి ప్రయోగవేదికకు అనుసంధానం
- విజయవంతంగా ట్రయల్ రన్
- షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ వెల్లడి



పీఎస్ఎల్వీ రాకెట్ మొదటి దశ

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు వాణిజ్యపరంగా ప్రపంచ దేశాల నుంచి మంచి డిమాండ్ ఉండడంతో పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగాలను పెంచడం కోసం సతీష్ ధవన్ స్పేస్ సెంటర్(షార్)లోని మొదటి ప్రయోగవేదికకు అనుసంధానంగా చేపట్టిన పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ (పీఐఎఫ్) భవన నిర్మాణం పూర్తయింది. ఇక్కడ ట్రయల్ రన్‌ను శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. దీనివల్ల భవిష్యత్‌లో పీఎస్ఎల్వీ రాకెట్లను ఎక్కువగా ప్రయోగించే అవకాశం ఉంటుందని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తెలిపారు. ఇక నుంచి మొదటి ప్రయోగవేదికపై ఒకేసారి రెండు రాకెట్లను అనుసంధానం చేసుకునే సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రాకెట్ కేంద్రాలు లేని దేశాలకు చెందినవారు ఉపగ్రహాలను నిర్మించుకుని భారత్‌కు వచ్చి మన రాకెట్ల ద్వారా వాటిని ప్రయోగించుకుని వెళుతున్నవారి సంఖ్య పెరుగుతోందన్నారు. దీంతో వాణిజ్యపరంగా ప్రయోగాలు పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీ భవనాన్ని నిర్మించామని వివరించారు. ఈ ఏడాది ప్రయోగాల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం షార్‌లో ప్రపంచ స్థాయి రాకెట్ ప్రయోగాలకు అవసరమయ్యే సౌకర్యాలన్నీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

జిల్లా వార్తలు



హో.. రన్!

మితిమీరిన శబ్దం.. వినికిడికి విఘాతం



కుర్రకారు వింత హారన్లు, డీజే సౌండ్ హోరు.. లారీలు, బస్సుల ఎయిర్ హారన్ల జోరుతో నగర వాసులకు కొత్త సమస్యలు వచ్చిపడుతున్నాయి. ఇటీవల కాలంలో విపరీతంగా పెరుగుతున్న ట్రాఫిక్ తోడు ఈ ఎయిర్ హారన్‌లు జనాలను బెంబేలెత్తిస్తున్నాయి. మితిమీరిన శబ్దాలతో చెవులకు చిల్లులు పడుతున్నాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ ఈ శబ్దాలు వినికిడి సమస్యలను తెచ్చిపెడుతున్నాయి.

- విజయవాడలో ఎయిర్ హారన్స్ మోత
- శబ్దాలు 80 డెసిబుల్స్ దాటితే ప్రమాదమంటున్న నిపుణులు
- నగరంలో 110 డెసిబుల్స్ పైన ఉంటున్న కాలుష్యం
- పెరుగుతున్న వినికిడి సమస్యలు
- పది శాతం ప్రజల్లో లోపం ఉన్నట్లు గుర్తింపు
- అదుపు చేయాలంటున్న వైద్య నిపుణులు



సాక్షి, కృష్ణాడెస్క్: విజయవాడ మూడు జాతీయ రహదారులకు కూడలి. ద్విచక్ర వాహనాలు మొదలుకొని హెవీ లారీల వరకూ నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. కేవలం నగరంలోనే లక్ష వరకూ ద్విచక్ర వాహనాలు.. 30 వేలకు పైగా కార్లు ఇతర వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. వీటి వల్ల విపరీతమైన ట్రాఫిక్‌తో పాటు వాటి నుంచి వచ్చే శబ్ద కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద శబ్దాలు 100 నుంచి 110 డెసిబుల్స్ వరకూ ఉంటున్నాయి. దీంతో ప్రజలు మానసిక, శారీరక సమస్యలకు గురవుతున్నారు. నిత్యం ట్రాఫిక్‌లో విధులు నిర్వర్తించే పోలీసుల్లోనూ ఈ సమస్యను గుర్తిస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు.

ఇవే నిదర్శనం..

- బెజవాడ నగరం లబ్బీపేటకు చెందిన ఆనంద్ ఓ కార్పొరేట్ సంస్థలో పని చేస్తుంటారు. వన్‌టౌన్‌లోని కార్యాలయానికి వెళ్లేందుకు నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ ఉండటంతో తీవ్ర అసహనానికి గురవడమే కాకుండా, కార్యాలయానికి వెళ్లిన తర్వాత తీవ్రమైన తలనొప్పి, చిరాకుతో పనిపై దృష్టి పెట్టలేక పోతున్నారు.
- బీటెక్ చదువుతున్న అపర్ణ ఒకరోజు తన కళాశాలలో ఈవెంట్స్ జరుగుతుంటే అక్కడకు వెళ్లి సౌండ్ బాక్స్ పక్కన నిల్చుంది. ఒక్కసారిగా వచ్చిన శబ్దానికి కళ్లు తిరిగాయి. ఇంటి వచ్చిన వద్ద నుంచి తీవ్రమైన తలనొప్పి, చెవి పోటు రావడంతో ఈఎన్‌టీ వైద్యులను ఆశ్రయించారు.



ఇలా వీరిద్దరు మాత్రమే కాదు, శబ్ద కాలుష్యంతో దాదాపు పది శాతం మంది వినికిడి సమస్యలతో, 28 శాతం మంది మానసిక రుగ్మతలతో ఇబ్బంది పడుతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు.

ఇది పరిధి..

సాధారణంగా మనిషి 80 డెసిబుల్స్ వరకూ శబ్దాన్ని వినగలుగుతారని, అంతకు మించి శబ్దాలు వింటే ప్రమాదకరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. కానీ ప్రస్తుతం నగరంలో 110 డెసిబుల్స్ వరకూ శబ్ద కాలుష్యం ఉంటున్నట్లు అంచనా. అదికాస్త 120కు చేరితే కర్ణభేరి పగిలిపోయి, విపరీతంగా రక్తస్రావం అయ్యే అవకాశాలు ఉన్నట్లు హెచ్చరిస్తున్నారు. మరోవైపు ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న రోడ్లపై ప్రయాణించే వారిలో మానసిక ఒత్తిళ్లు సైతం ఎక్కువగా ఉంటున్నట్లు అధ్యయనాల్లో తేలింది.

గుర్తిస్తున్న లోపాలు..

- శబ్ద కాలుష్యానికి గురైన వారిలో గుయ్‌మంటూ చెవుల్లో శబ్దాలు రావడం
- నరాలు బలహీన పడినట్లు ఉండటం
- చిరాకు, తీవ్రమైన తలనొప్పి
- పనిపై దృష్టి పెట్టలేక పోవడం
- వినికిడి శక్తి తగ్గిపోవడం
- కొందరిలో హై ఫ్రీక్వెన్సీ లాసెస్ రావడం
- పెద్దవారు సడన్‌గా శబ్దాలు వినడం వలన గుండెపోటుకు గురవడం, గుండె దడ, గాబరా పడటం, ఆందోళనకు గురవడం

సకాలంలో చికిత్స అవసరం..



శబ్ద కాలుష్యంతో ఏర్పడిన వినికిడి సమస్యలకు సకాలంలో నిపుణులైన వైద్యుల వద్దకు వెళ్లి చికిత్స పొందడం ఎంతో అవసరం. దీని కారణంగా వినికిడి సమస్యలకు గురవుతున్న వారు ఇటీవల కాలంలో ఎక్కువగా మా వద్దకు వస్తున్నారు. వారిలో చెవుల్లో గుయ్‌మంటూ శబ్దాలు రావడం, తీవ్రమైన తలనొప్పి, చికాకు వంటి సమస్యలు ఉంటున్నాయి. ఎక్కువ కాలం శబ్దం వచ్చే కర్మాగారాల్లో పనిచేసే వారిలో హై ఫ్రీక్వెన్సీ లాసెస్‌ను గుర్తిస్తున్నాం. ట్రాఫిక్ పోలీసుల్లో కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉంది.

– డాక్టర్ పి. శ్వేత, ఈఎన్‌టీ వైద్యుల సంఘ అధ్యక్షురాలు, విజయవాడ

ప్రధాన కారణాలు..

- వాహనాలకు వాడుతున్న నిషేధిత ఎయిర్ హారన్‌లు
- ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనాల శబ్దాలు ఎక్కువగా ఉండటం
- పార్టీల్లో డీజే సౌండ్స్‌కు ప్రాధాన్యం పెరగడం
- శబ్దాలు ఎక్కువగా వచ్చే కంపెనీల్లో దీర్ఘకాలం పని చేయడం.

జగన్‌ను ఓడించే సత్తా చంద్రబాబు, పవన్‌కు లేదు

- పవన్ తీరు చూస్తే జాలేస్తోంది
- అల్లూరు సభలో మంత్రి జోగి రమేష్



అల్లూరు సభలో మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

అల్లూరు(వీరులపాడు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఓడించే సత్తా చంద్రబాబుకు , ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌కు లేదని గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కోటేరు మల్లేశ్వరి, వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, డైరెక్టర్ల అభినందన సభ మండలంలోని అల్లూరు గ్రామంలో శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ కుమార్, సినీ నటులతో కలిసి మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒంటి చేత్తో ఢిల్లీ కోటను ఢీ కొట్టిన జగన్‌మోహన్‌రెడ్డిని ఢీ కొట్టే సత్తా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు లేదన్నారు. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలను పవన్‌కళ్యాణ్ గ్రహించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించాలని తహతహలాడుతున్న పవన్‌ను చూస్తుంటే జాలేస్తోందన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సాధికారతే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని శాసన సభ్యుడు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి అని కొనియాడారు. ముఖ్యమంత్రి చూపిన బాటలోనే తాము నడుచుకుంటున్నామని ముఖ్యమంత్రి మాదిరిగానే మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని గుర్తు చేశారు.

కష్టపడే వారికి సముచిత స్థానం..

పార్టీ అభివృద్ధికి, విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుందని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. పార్టీకి అనితర సేవలందించిన కోటేరు సూర్యనారాయణరెడ్డి సతీమణి మల్లేశ్వరీ ఏఎంసీ చైర్మన్‌గా నియమితులవటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంపీపీ కోటేరు లక్ష్మీ, జడ్పీటీసీ సభ్యురాలు అమర్లపూడి కీర్తి సౌజన్య, పార్టీ మండల కన్వీనర్ ఆవుల రమేష్‌బాబు, సర్పంచ్ బందెల రాణి తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా ఎడ్ల పోటీలు



బండ లాగుతున్న ఎడ్లు



విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

గుడివాడటౌన్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కృష్ణా జిల్లా గుడివాడలో జరుగుతున్న ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు శుక్రవారం కూడా రసవత్తరంగా సాగాయి. ఎన్టీఆర్ టు వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) కొడాలి నాగేశ్వరరావు(చిన్ని) నిర్వహిస్తున్న ఇందులో భాగంగా జరిగిన సేద్యపు విభాగంలో 12 జతల ఎడ్లు పాల్గొన్నాయి. సుంకి సురేంద్రరెడ్డి, రామినేని రత్తయ్యచౌదరిల జత మొదటి బహుమతి రూ.50 వేలు గెలుచుకోగా.. ఆర్‌కే బుల్స్ అత్తాట శిరీష, శివ కృష్ణ చౌదరిల జత రెండో బహుమతి రూ.45 వేలను, పమిడి అంజయ్య చౌదరి జత మూడో బహుమతి రూ.40 వేలు గెలుపొందాయి. అదేవిధంగా గానుగపంటి రాజశేఖరరెడ్డి జత నాల్గో బహుమతి రూ.35 వేలు, బండి సాహిత్‌శ్రీ భీవన్ జత ఐదో బహుమతి రూ.30 వేలు, పోతన లక్ష్మీ చౌదరి జత ఆరో బహుమతి రూ.25 వేలు, రావిపాటి శ్రీనివాసరావు జత ఏడో బహుమతి రూ.20 వేలు, గాదే శ్రీనివాసరెడ్డి జత ఎనిమిదో బహుమతి రూ.15 వేలు, ఘట్టం రంగలక్ష్మమ్మ జత తొమ్మిదో బహుమతి రూ.10 వేలు కైవసం చేసుకున్నాయి. మొదటి బహుమతి సాధించిన జత 18 ఘనపుటడుగుల బండను 20 నిముషాలలో 4,818.6 అడుగుల దూరం లాగాయి. విజేతల ఎడ్ల జతల యజమానులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ విజేత కర్నూలు జట్టు

మచిలీపట్నంటౌన్: రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాల ఆవరణలో ఐదు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారంతో ముగిసింది. అండర్-19 క్రికెట్ పోటీల్లో బాలుర జట్ల విభాగంలో కర్నూలు జిల్లా జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా విశాఖపట్నం జిల్లా జట్టు రన్నర్‌గా నిలిచింది. చిత్తూరు జిల్లా, ప్రకాశం జిల్లా జట్లు మూడు, నాలుగు స్థానాలను దక్కించుకున్నాయి. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విశాఖపట్నం జిల్లా జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 79 పరుగులు చేయగా కర్నూలు జిల్లా జట్టు విజయ లక్ష్యాన్ని 10 ఓవర్లలోనే చేధించింది. దీంతో కర్నూలు జిల్లా జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. మహిళల విభాగంలో విశాఖపట్నం జిల్లా జట్టు విన్నర్‌గా అనంతపురం జిల్లా జట్టు రన్నర్‌గా నిలిచింది. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల నుంచి శ్రీకాకుళం తప్ప మిగిలిన అన్ని జిల్లాల నుంచి ఈ పోటీలకు బాలుర జట్లు హాజరయ్యాయి. ఆరు జిల్లాల నుంచి బాలికల జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలను ఉమ్మడి కృష్ణా జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట అజయ్, కోచ్ ఉంగరాల లక్ష్మీనారాయణ, టోర్నమెంట్ రాష్ట్ర పరిశీలకుడు ఆర్ హాకింసింగ్ పర్యవేక్షించారు.

పండగ



భోగి వచ్చిందోచ్



మసక చీకటిలో భోగి మంటలు
ఇంటి ముంగిటిలో వెలుతురును తెస్తాయి.
పాత వస్తువులను దగ్ధం చేసి
కొత్త ఉత్సాహంలోకి అడుగు పడేలా చేస్తాయి.
జనులెల్లా భోగభాగ్యాలతో
విలసిల్లాలని కోరే పండగ భోగి.
తెల్లవారుజాము తలంట్లూ
దోసెలూ మసాలా కూరలూ
చంటిపిల్లల భోగిపండ్లూ
మూడు రోజుల సంక్రాంతి సంబరాలకు బోణీ-భోగి.
మనిషిని భోగంతో బతకండి అంటుంది ఈ పండగ.
సంతోషాన్ని, సంతృప్తిని కనుగొనడంలోనే
భోగం ఉందని చెబుతుంది ఈ పండగ.
చలి వంటి జడత్వాన్ని ఉష్ణమనే చైతన్యంతో పారద్రోలి
మనిషిని కర్తవ్యోన్ముఖుణ్ణి చేసేది భోగి.
పరిశ్రమే భోగమూ భాగ్యమూ అని చెప్పేదే భోగి.

భోగుల్లో భోగుల్లో భోగభాగ్యాల భోగుల్లో... భోగిమంటల భోగుల్లో
తెల్లారకుండానే పల్లెపల్లెంతాను ఎర్రని కాంతుల భోగుల్లో...

చీకటిని తనకు తానుగా తరిమికొట్టడానికి వెలుతురు మంటను ఇంటి ఇంటి ముంగిటకు, వీధి వీధిలోనా, ప్రతి కూడలిలో మనిషి రాజేసే ఇలాంటి పండగ మరొకటి లేదు. అంత ఉదయాన లేచి పాతవన్నీ పనికి మాలినవన్నీ దగ్ధం చేసి నవీనతలోకి అడుగుపెడదామని మనిషి అనుకునే పండగ కూడా ఇలాంటిది వేరొకటి లేదు. తెల్లారకుండానే పల్లె లేస్తుంది. మనిషీ లేస్తాడు. ఎర్రటి నాల్కులు సాచుతూ మొద్దు చలిని, మంచు మందాన్ని కోస్తూ మంటా పైకి లేస్తుంది. 'రేపటి నుంచి సూర్యుడు ఉత్తరాయణంలోకి వస్తాడు. కాంతి ప్రకాశవంతం అవుతుంది. జీవితాన్ని ప్రకాశవంతం చేసుకోవడానికి సిద్ధపడు' అని ఇవాళ మనిషిని సిద్ధం చేయడానికి వస్తుంది భోగి. ఎల్లవేళలా శుభ్రంగా స్నానం చేసి, మంచి బట్టలు కట్టుకుని, నచ్చింది తినడానికి మించిన భోగం లేదు. అందుకే భోగినాడు తలంట్లు తెలుగునాట ఫేమస్. భోగిమంటలు కాగానే స్త్రీలు కాగుల్లో, గంగాళాలలో వేడినీళ్లు సిద్ధం చేస్తారు. ఇంటి పిల్లలు, మగవాళ్లు నలుగు పెట్టుకుని ఒంటిని తోముకోవాలనే ఆనవాయితీ. ఆ తర్వాత తలంట్లు. కొత్త బట్టలు. కొత్తబియ్యం పాయసం. ఒళ్లు, ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉండటం, శుభ్రమైన పరిసరాల్లో సుఖవంతంగా జీవించడం భోగం. అందుకే భోగి శుభ్రతను సూచిస్తుంది. శుభ్రత అంటే బయట శుభ్రత మాత్రమే కాదు... ఆత్మిక, ఆధ్యాత్మిక శుభ్రత కూడా. జ్ఞాన శుభ్రత కూడా. వివేచనా శుభ్రత. అజ్ఞానాన్ని మించిన అంధకారం లేదు. సరైన 'చదువు', దృక్పథం మనిషికి ఉండాలి. మూకలు చెప్పినట్టు చేయరాదు. అలాంటి అజ్ఞాన అంధకారాన్ని మంటల్లో వేసి మాడ్చి మసి చేయమని చెబుతుంది భోగి. నీలోని కల్మషాన్ని, కసిని, పగని, ద్వేషాన్ని, చెడుని తగులబెట్టు అని చెబుతుంది భోగి. మనలో మంచితనం నిండటమే భోగం. మంచివాడిగా బతకడం, అగ్నిలా స్వచ్ఛంగా ఉండటం భోగం. అగ్నికి చీడ అంటదు. అలాంటి జీవితం జీవించగలగాలని సూచన. భోగం అంటే కేవలం ఐశ్వర్యం అనే అర్థం చూడరాదు. అన్నివేళలా చెరగని చిర్నవ్వును ధరించి ఉండగలగడం కూడా భోగమే.

భోగిపళ్లు

రేగిపండ్లు సూర్యుడి నుంచి ఎక్కువ శక్తిని గ్రహించి దాచుకుంటాయట. ఎటువంటి జటిల వాతావరణం లోనైనా, ఉష్ణోగ్రతలో అయినా ఎదురు తిరిగి బతికి రేగుచెట్లు నిలబడతాయట. చంటి పిల్లలు కూడా అలాంటి శక్తితో అలాంటి ఆయుష్షుతో దిష్టి గిష్టి వదిలించుకుని ఈ కొత్తకాలంలోకి ప్రవేశించాలని భోగినాటి సాయంత్రం భోగిపళ్ల పేరంటం పెడతారు. రేగుపండ్లు, తలంబ్రాలు, రాగి నాణేలు, చిల్లర పైసలు, పూల రెక్కలు కలిపి పిల్లల నెత్తిన పోసి, దిగ విడిచి దిష్టి తీస్తారు.

చిట్టి చిట్టి రేగుపళ్ళు... చిట్టి తలపై భోగిపళ్ళు
ఎంతో చక్కని భోగిపళ్ళు ... ఎర్ర ఎర్రని రేగుపళ్ళు....

అని పాటలు పాడతారు. ఆయుష్షుతో ఉండటం భోగం. అందుకు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం భోగం. పరిస్థితులను ఎదుర్కొనే గుండె దిటవును కలిగి ఉండటం భోగం.

బొమ్మల కొలువులు... గొబ్బి పాటలు

భోగినాడు బొమ్మల కొలువు పెడతారు కొంతమంది. చిన్నపిల్లలు తమ బొమ్మలు, సేకరించిన బొమ్మలు తీర్చిదిద్ది సంబరపడతారు. ఇక భోగితో మొదలెట్టి పండగ మూడు రోజులూ సాయంత్రం సందె గొబ్బెమ్మలను పెడతారు. వాటి చుట్టూ ఆడవారందరూ చేరి గొబ్బిళ్ళ పాటలు పాడుతూ గొబ్బెమ్మల చుట్టూ ఆడతారు.

'గొబ్బియళ్లో సఖియా వినవె
చిన్ని కృష్ణుని చరితము గనవె
చిన్ని కృష్ణుని మహిమను గనవె ..... '

'సుబ్బీ సుబ్బమ్మ శుభము నీయవె
తామర పువ్వంటి తమ్ముణ్ణీయవె
చామంతి పువ్వంటి చెల్లెల్నీయవె' లాంటి పాటలు పాడతారు.

పెళ్ళి కాని అమ్మాయిలు 'మొగలి పువ్వంటి మొగుణ్ణీయవె' అని కలుపుతారు.


పండగ అంటే అందరికి సంతోషాన్ని ఇచ్చేది. అందరి శుభాన్ని కోరడం భోగం. ఈ భోగి సకల శుభాలను తేవాలని కోరుకుందాం.

ముగ్గులోనే ముగ్ధరూపాలు



వ్రతం చేసిన ఆండాళ్
భోగినాడు రంగనాథుడిలో ఐక్యం అయిందని ప్రతీతి.
ధనుర్మాసంలో దాపున ఉన్న కోవెలలో
ముగ్గులతోనే ఆధ్యాత్మిక ఆరాధన చేసింది
హైదరాబాద్‌లో స్థిరపడ్డ కన్నడ చిత్రకారిణి లభ్య.
ముగ్గులలోనే అందమైన దేవతా మూర్తులను
తీర్చిదిద్దడం బాల్యంలో తన తాత వద్ద నేర్చుకున్నానని చెబుతోంది.
లభ్య బొమ్మలు సంక్రాంతి కళకు వన్నె తెచ్చాయి.







'ఇదంతా మా తాతయ్య చెలువయ్య చలువ' అంది లభ్య తాను వేసిన ముగ్గు మూర్తులను చూపుతూ కొద్దిగా తెలుగు, మరింత కన్నడం భాషల్లో.

హైదరాబాద్ బాచుపల్లిలోని ఒక గేటెడ్ కమ్యూనిటీలో నివసించే లభ్యది బెంగళూరు. ధనుర్మాసం మొదలయ్యాక కమ్యూనిటీలో ఉన్న గుడిలో ఆమె నిత్యం వేసే ముగ్గు బొమ్మలు చుట్టుపక్కల వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఒక్కో బొమ్మను తీర్చిదిద్దడానికి లభ్య ఏడెనిమిది గంటలు వెచ్చించాల్సి వచ్చింది.


'మా తాత పేరు చెలువయ్య. ఆయన బెంగుళూరు జ్ఞానభారతి యూనివర్శిటీలో ప్రొఫెసర్ గా పని చేసేవారు. దీపావళి, సంక్రాంతి పండుగ సమయాల్లో ఇంటిముందు చక్కని ముగ్గులు రంగులతో వేసేవారు. చిత్రాన్ని జాగ్రత్తగా వేయడం, దాన్ని రంగులతో నింపడం ఆయన వద్దే నేర్చుకున్నా' అంటుంది లభ్య.

తాత ప్రభావం వల్లే చిన్నప్పటి నుంచి బొమ్మలు గీస్తూ పెరిగిన లభ్య ఇంజినీరింగ్ పూర్తిచేసి ఉద్యోగంలో చేరింది. ఉద్యోగం చేస్తూనే వివిధ రీతుల చిత్రకళని పరిశీలిస్తూ కుంచెకు పదును పెట్టుకుంటూ వచ్చింది. బెంగుళూరులో చిత్రకళ ఉపాధ్యాయినిగా కూడా పని చేసింది. వివాహానంతరం కొన్నాళ్లకి పూర్తి దృష్టి చిత్ర లేఖనం మీద పెట్టే ఉద్దేశ్యంతో ఉద్యోగానికి స్వస్తి చెప్పి గ్వాలియర్‌లోని రాజా మాన్‌సింగ్ తోమర్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో చిత్రకళను అభ్యసించింది. కాని ఆమె ప్రత్యేకత అద్భుతమైన చిత్రాలను ముగ్గులుగా నేలమీద ఆవిష్కరించడంలో ఉంది. పండుగ సందర్భాల్లో దేవతామూర్తులను, పండగ సందర్భాన్ని రంగుల ముగ్గులుగా చిత్రిస్తుంది.'ఈ ధనుర్మాసంలో తిరుప్పావై పాశురాలకు దృశ్యరూపం ఇచ్చాను ముగ్గుల్లో' అందామె.

వీణలో కూడా డిప్లొమా చేసిన లభ్య వద్ద చిత్రకళ నేర్చుకున్న విద్యార్థులు చాలామందే ఉన్నారు. కేవలం గీతలు రంగులు మాత్రమే కాక ఒక చిత్రాన్ని ప్రేమతో, భావోద్వేగంతో ఎలా అర్థం చేసుకోవాలో, భావనల్ని ఆలోచనలని సంప్రదాయకళగా, మోడర్న్ ఆర్ట్‌గా, ఫ్యూజన్ ఆర్ట్‌గా ఎలా మలచవచ్చో లభ్య తన విద్యార్థులకు నేర్పిస్తుంది. 2022 ముంబైలో జరిగిన ఇండియా ఆర్ట్ ఫెస్టివల్‌లో, బెంగుళూరులో జరిగే 'చిత్ర సంతె'లో లభ్య చిత్రాలు అమ్ముడుపోయాయి. రాజా రవివర్మ చిత్రాలను ఎంతో ప్రతిభావంతంగా లభ్య పునః చిత్రీకరించింది.

ఏ కళలో అయినా స్త్రీలు పురోగమించడానికి కుటుంబ బాధ్యతలు కొంత ఆటంకం కల్గిస్తాయని, పురుషులకు ఉన్న సౌకర్యం స్త్రీలకు ఎల్లవేళలా ఉండదంటోంది లభ్య.

ముగ్గు ముచ్చట





అరుణమ్మ
వికారాబాద్
20 చుక్కలు;
20 వరుసలు





కట్టమూరి సుభాషిణి
గుంటూరు

15 చుక్కలు
8 వరుసలు






కాంతి శారద శ్రీనివాస్
మెట్టుగూడ, సికింద్రాబాద్



గోకవరపు సుహాసిని
మచిలీపట్నం



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794.



తెలుగువారి ప్రతిఇంటా....
సంతోషాల సంబరాలు...
Cell Point
సంక్రాంతి సంబరాలు
23 Years
MOST TRUSTED BRAND
aiwa
HD LED Smart TV 80cm (32 inch)
₹999 MONTHLY EMI
HD LED Smart TV 108cm (43 inch)
₹1583 MONTHLY EMI
Upto 10% CASHBACK
Upto ₹10,000 Direct Discount
Pay ₹1 Get SMART PHONE
ONEPLUS
mi
Direct Discount Upto ₹8,000
vivo
X80 ₹4000 Cash Back ₹4000 MONTHLY EMI Get Calling Watch ₹3,999 ₹499
V25 PRO 5G ₹2500 Cash Back ₹2400 MONTHLY EMI Get Smart Watch ₹3,999 ₹499
V25 5G ₹2000 Cash Back ₹1866 MONTHLY EMI Get Smart Watch ₹3,999 ₹499
Y75 5G ₹1500 Cash Back Get Airpods ₹1,999 ₹199
Y22 ₹1000 Cash Back Get Airpods ₹1,999 ₹199
Y35 ₹1000 Cash Back Get Nackband ₹999 ₹99
oppo
F 21s Pro 5G Upto 10% Cash Back ₹2167 MONTHLY EMI Get Calling Watch ₹3,999 ₹499
A77s Upto 10% Cash Back ₹1500 MONTHLY EMI Get Airpods ₹1,999 ₹199
A77 Upto 10% Cash Back ₹1333 MONTHLY EMI Get Nackband ₹999 ₹99
A57 Upto 10% Cash Back ₹1555 MONTHLY EMI Get Nackband ₹999 ₹99
A17 Upto 10% Cash Back ₹1042 MONTHLY EMI Get Nackband ₹999 ₹99
A78 5G Pre Booking
WATCH S8 HDFC BANK ₹3000 CASHBACK Now only at ₹1245 Per Month
iPhone 13 (128GB) ₹69,999 Buy@ ₹2704 Per Month ₹5000 Direct Discount HDFC BANK ₹2000 CASH BACK
NEW ARRIVAL iPhone 14 Pro | 14 Pro Max NEW ARRIVAL STOCK AVAILABLE
iPhone 14 (128GB) ₹79,999 Buy@ ₹3120 Per Month ₹5000 Direct Discount HDFC BANK ₹4000 CASH BACK
Air Pods 2nd Generation Now only at ₹1120 Per Month
itel VISION3 TURBO ₹7,499 ₹1,250* ₹7,999 ₹5,499*
I PAD Now only at ₹1287 Per Month HDFC BANK ₹3000 CASH BACK
SAMSUNG A 13 Series ₹1000 Direct Discount SBI ₹1000 CASH BACK
Galaxy A04e | A04 | A04s Own now at ₹999*
mi New Arrival Note 12 5G Series STOCK AVAILABLE ICICI Bank Upto ₹3000 CASH BACK
Note 10 ₹1000 DIRECT DISCOUNT
SAMSUNG 8 GB + 8 GB | 128 GB ₹41,999 ₹39,999
8 GB + 8 GB | 256 GB ₹44,999 ₹42,999
Buy Galaxy A73 5G Get Galaxy Buds2 ₹1999 ₹13999
₹2000 Samsung Upgrade
Galaxy A73 5G
ALL BRANDED ACCESSORIES AVAILABLE
Pouches Starts From ₹199
Charger, Cable Starts From ₹99
Airpods Starts From ₹999
Head Phone Starts From ₹299
Neckband Starts From ₹699
Earphone Starts From ₹99
ZEBRONICS ZEB-JUKE BAR 3901 ₹11,899 ₹5,499
realme C21 Y 3 GB 32 GB DIRECT DISCOUNT ₹1,000
C35 DIRECT DISCOUNT ₹500
ALL BRANDS DEMOS AVAILABLE
Upto 50% DISCOUNT
Cell Point
BAJAJ FINSERV
HDFC BANK
HDB
TVS CREDIT
Pine Labs
IDFC FIRST Bank
Paytm
HOME CREDIT
zest
*Conditions apply
విజయవాడ 0866 6629888, 6672888, 6642888 • మసీద్ స్ట్రీట్, ఏలూరు రోడ్ • విజయ టాకీస్ ఎదురుగా, ఏలూరు రోడ్ • M&M షోరూం ఎదురుగా, ఎమ్.జి రోడ్డు • కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎదురుగా, పటమట • పి.టి. కాలనీ ఎదురుగా, బందరు రోడ్
గుడివాడ 08674242066 • ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా
హనుమాన్ జంక్షన్ 08656-242635 • పోలీస్ అవుట్ పోస్ట్ ప్రక్కన, విజయవాడ రోడ్డు
Designmouse 9885974411
మా బ్రాంచీలు : విశాఖపట్నం • శ్రీకాకుళం • పార్వతీపురం • బొబ్బిలి • రాజాం • విజయనగరం • కాకినాడ • రాజమండ్రి • అమలాపురం • తుని • తణుకు • తాడేపల్లిగూడెం • జంగారెడ్డిగూడెం • భీమవరం • ఏలూరు • విజయవాడ • గుంటూరు • గుడివాడ • హనుమాన్‌జంక్షన్ • ఒంగోలు • నెల్లూరు

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

శనివారం । 14 । జనవరి । 2023



రసవత్తరంగా ఎడ్ల పోటీలు

గుడివాడటౌన్: సంక్రాంతిని పురస్కరించుకుని గుడివాడలో ఎన్టీఆర్ టు వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు శుక్రవారం సాగాయి.



ఆ సత్తా పవన్‌కు లేదు

వీరులపాడు: సీఎం జగన్‌ను ఓడించే సత్తా చంద్రబాబుకు, ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్‌కు లేదని మంత్రి జోగి రమేష్ అన్నారు. వీరులపాడు మండలంలో అల్లూరులో ఆయన మాట్లాడారు.



విశ్వాసంతో అద్భుతాలు

ఉంగుటూరు: విశ్వాసంతో అద్భుతాలు సాధ్యమని మేరిమాత కపూచిన్ ప్రొవెన్షియల్ ఫాదర్ కరుణాకర్ కాసు అన్నారు. బ్రదర్ జోసఫ్ తంబి వర్ధంతి మహోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.

న్యూస్‌రీల్

పారదర్శకంగా నియామకాలు



చిలకలపూడి(మచిలీపట్నం): పారదర్శకంగా ఉద్యోగోన్నతులు, కారుణ్య నియామకాలు చేస్తున్నట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. జిల్లా పరిషత్ సమావేశపు హాలులో విధి నిర్వహణలో మరణించిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకపత్రాలు, పలువురికి ఉద్యోగోన్నతులు కల్పిస్తూ శుక్రవారం నియామక పత్రాలను ఆమె అందజేశారు. మొత్తం 15 మందికి ఈ మేరకు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు న్యాయం చేసేలా నియామకంలో ఎటువంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. నియామక పత్రాలు అందుకున్న వారు తమ కుటుంబ సభ్యులను నిర్లక్ష్యం చేయకూడదన్నారు.అలాగే విధి నిర్వహణలో సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకుని ముందుకుసాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

20 మందితో రాష్ట్ర జట్టు ఏర్పాటు



మచిలీపట్నంటౌన్: ఏపీ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా స్థానిక ఆంధ్ర జాతీయ కళాశాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి అండర్–19 క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని 22 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఫైనల్స్‌కు విశాఖపట్నం - కర్నూలు జిల్లాల తలపడగా కర్నూలు జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ ముగియటంతో రాష్ట్ర జట్టును నిర్వాహకులు ఎంపిక చేశారు. అన్ని జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు 20 మందితో జట్టును ఎంపిక చేశారు. ఈ టీమ్ జాతీయస్థాయిలో జరిగే క్రికెట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున ఆడనుంది. ప్రథమ, ద్వితీయ, తృతీయ, నాల్గో స్థానాల్లో నిలిచిన జట్లకు వైఎస్సార్ సీపీ నగర నాయకుడు బందెల థామస్ నోబుల్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా సంయుక్త కార్యదర్శి తోట అజయ్ కుమార్, టోర్నమెంట్ పరిశీలకుడు వి. యోగేశ్వర్, కోచ్ తాతయ్య ట్రోఫీలను, జ్ఞాపికలను అందజేశారు.

పల్లెగూటికి పండగొచ్చింది

- అంతటా సంక్రాంతి శోభ
- బంధువుల రాకతో తెలుగు లోగిళ్లు కళకళ

పుష్యం మంచు తెరలు ఇంకా విడిపోనేలేదు...తూరుపు పొద్దున సూరీడు బద్ధకంగా ఒళ్లు విరుస్తున్నాడు. తెలుగు లోగిళ్లు మాత్రం అప్పటికే ముగ్గులతో మెరుస్తున్నాయి. మధ్యన గొబ్బెమ్మలు తమను చూడమన్నట్టు కనిపిస్తున్నాయి. ఇది ధనుర్మాసంలో కనిపించే దృశ్యం.. ఊరి కంటే ముందు వాకిలి మెలకువ తెచ్చుకుంటుంది. నిండారా స్నానం చేసి పచ్చటి కాంతులీనుతుంది. ముచ్చటైన ముగ్గులతో ముస్తాబై, పసుపు కుంకుమలను అద్దుకుని, గొబ్బెమ్మలు ఆభరణాలుగా అందరినీ పలకరిస్తుంటాయి. 'హరిలోరంగ హరి' అంటూ హరిదాసులు, 'అయ్యవారికి దండమెట్టు' అంటూ డూడూ బసవన్నలు పొద్దున్నుంచి ఊరిని చుట్టేస్తారు. ఈ అద్భుతమంతా సంక్రాంతి శోభదే సుమా!

సంక్రాంతి అనగానే కళకళలాడే
పల్లెలే కనుల ముందు నిలుస్తాయి.
రంగు రంగుల రంగవల్లులు...
గాలి పటాలు.. కోడి పందేలు
గంగిరెద్దు మేళాలు.. బుడబుక్కలవారు..
హరిదాసులు.. జంగమదేవరలు..

ప్రకృతితో సహజీవనం చేసే అసలైన పండుగ సంక్రాంతి. కొత్త పంటలతో, వంటలతో పరిమళిస్తుంది. అనుబంధాలు, ఆత్మీయతల్ని పెంచే పండుగల్లో ముఖ్యమైంది సంక్రాంతి. సంక్రాంతి పెద్ద పండుగ మాత్రమే కాదు... పెద్దల పండుగ కూడా!

–సాక్షి ప్రతినిధి, విజయవాడ/గుడ్లవల్లేరు

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించేదీ, ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడేదీ సంక్రాంతి రోజే. పురాతన పరంపరం నుంచి కొత్తదనానికి పరిణితి చెందటమే సంక్రమణం. అన్ని పండుగలకు చాంద్రమానం ఆధారం అయితే, సంక్రాంతికి సౌరమానం ఆధారం. ఈ మాసంలో సూర్యుడు ఉత్తరాయణ పథంలోకి పయనమవుతాడు. అందుకే దీన్ని ఉత్తరాయణ పుణ్యకాలం అని పిలుస్తారు. సంక్రాంతి మూడురోజుల పండుగ. తొలిరోజున భోగి. మర్నాడు సంక్రాంతి, తర్వాతిరోజు కనుమ జరుపుకుంటారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్య రాశులు ఇంటికి చేరాక వచ్చే తొలి పండుగ. రైతులు, రైతుకూలీలు సంతోషంగా ఉంటారు. ఎక్కడెక్కడో ఉండే కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తప్పనిసరిగా వస్తారు. కొత్త అల్లుళ్లకు ఉన్నంతలో రాచమర్యాదలు జరిగే సందర్భమిది.



కోఢీ

కోస్తా జిల్లాల్లో కోడి పందేలు లేని సంక్రాంతిని ఊహించలేం. ఆంక్షలున్నా మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమైన కోడిపందేలు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతూనే వస్తున్నాయి. ఈ పండక్కి పతంగుల ఎగరేయటం కూడా రివాజు. పండుగ రోజుల్లో పిల్లలు గాలిపటాలు ఎగరేస్తూ బిజీగా ఉంటారు. ఇలా సంక్రాంతి పండుగ ఏడాది పొడవునా అందరికీ మధురానుభూతుల్ని మూటగడుతుంది.

తిండి వంటలు

సంక్రాంతికి తగ్గట్టే షడ్రుచుల విందు భోజనాలు తప్పనిసరి. సంప్రదాయ పిండి వంటలు సంక్రాంతిలో భాగం. వారం పదిరోజుల ముందు నుంచే పిండి వంటల హడావుడి కనిపిస్తుంది. పల్లెల్లో ఎటుతిరిగి వంటకాల తయారీ బాగానే ఉంటోంది. అరిసెలు, బూరెలు, కారప్పూస, చెక్కలు, పూర్ణాలు, బొబ్బట్లు, లడ్లు, కజ్జికాయలు, బూంది.. వంటి వంటకాల తయారీలో మహిళలు బిజీగా ఉంటారు.



జగ్గయ్యపేటలో పిండి వంటలు చేస్తున్న మహిళలు

గొబ్బియల్లో.. గొబ్బియల్లో..

సంక్రాంతి పండక్కి రంగవల్లులను ప్రత్యేకంగా ప్రస్తావించుకోవాలి. చదువు, ఉద్యోగం, వ్యాపారాల్లో రాణిస్తూ బిజీగా ఉంటున్న ఆధునిక మహిళలు ఆచారాలకు విలువిస్తున్నారు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే ప్రతి ఇంటా ముగ్గులు కొలువుదీరతాయి. ముగ్గుల్లో గొబ్బెమ్మలు తప్పనిసరి. నెలమొత్తం పెట్టిన గొబ్బెమ్మ ముద్దలను పిడకలు చేసి ఎండబెడతారు. వాటిని దండ గుచ్చి భోగిరోజు మంటల్లో వేస్తారు. సంక్రాంతిరోజు పెట్టిన గొబ్బెమ్మల్ని ఎండబెట్టి దాచి రథసప్తమి రోజు సూర్యుడి ఎదుట పెట్టి వెలిగిస్తారు. ఆ పిడకలపైనే పరమాన్నం చేసి సూర్యభగవానుడికి నైవేద్యం సమర్పిస్తారు. పిడకల్ని భోగిమంటల్లో వేస్తే పిల్లలకు దిష్టి తగలదని నమ్మకం.



విజయవాడలో భోగి మంటలు వేసి ఆడి పాడుతున్న యువతులు

భోగి భాగ్యాలు

ఏడాది పొడవునా కష్టపడిన రైతు, పండిన పంటతో ఆనందంగా అందరితో రాజభోగాలు అనుభవించే పండుగ అయినందున దీనిని 'భోగి' అని వ్యవహరిస్తున్నారు. దక్షిణాయణంలో చివరి రోజు ఇది. పండిన పంటను పనివారు, యాచకులు, పశుపక్ష్యాదులకు వితరణ చేయటం రాజభోగం. పాత వ్యవస్థలోని చెడును మంటల్లో కాల్చి, సజీవ తత్వాన్ని గ్రహించి, గుణాత్మక పరివర్తన చేయడం కోసం భోగిమంటలు. ముంగిట్లో, వీధి మలుపుల్లో వేసే భోగిమంటల్లో పాత వస్తువులను వేస్తారు. అంటే చెడును వదిలించుకుని మంచికి శ్రీకారం చుట్టటం. ఆరోగ్యం, ఆయువు, శాంతి, ఆనందం కలగటానికి ఈ పండుగ చేసుకుంటారు. సాయంత్రం చిన్న పిల్లలున్న ఇళ్లలో భోగి పళ్ల కార్యక్రమం సంప్రదాయం. రేగుపళ్లలో సౌర శక్తి ఉంటుంది. ఈ శక్తిని పిల్లలకు అందించాలని పెద్దలు తలపెట్టిన పండగ ఇది. భోగిరోజున కొన్ని ప్రాంతాల్లో కన్నెపిల్లలు గొబ్బి గౌరి వ్రతం చేస్తారు. ఇంట్లో మండపం చేసి, పళ్లు, కూరగాయలు, చెరకు గడలు, పూలతో అలంకరిస్తారు. మధ్యలో కొత్త బియ్యం పోసి బంక మట్టితో చేసిన గౌరీదేవిని ఉంచుతారు. పాలతో చేసిన పొంగలిని నైవేద్యంగా పెడతారు.



విజయవాడలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు



గుడ్లవల్లేరులో పొలం నుంచి ధాన్యాన్ని తరలిస్తున్న రైతులు

పశు సంపదకు పూజలు

సంక్రాంతి మర్నాడు కనుమ. ఏడాదంతా శ్రమించిన మూగజీవాలకు రైతులు తమ రుణం తీర్చుకునే రోజు. పశువులకు కృతజ్ఞతగా పసుపు కుంకుమలతో పూజిస్తారు. పశుపక్ష్యాదుల కోసం ఇంటి గుమ్మానికి ధాన్యం కంకులు కడతారు. వివిధ నైవేద్యాలు చేసి గ్రామదేవతలను పూజిస్తారు. కనుమకు మినుములు తినాలని నానుడి. అందుకే గారెలు చేస్తారు. ఒంటికి వేడి సమకూరుతుంది.



పోర్టుకు లైన్ క్లియర్

- సంక్రాంతి వేళ.. బందరు వాసులకు తీపి కబురు
- పనుల ప్రారంభానికి తొలగిన అన్ని అడ్డంకులు
- త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేతుల మీదుగా ప్రారంభించే అవకాశం
- వివరాలు వెల్లడించిన ఎంపీ బాలశౌరి



చిలకలపూడి(మచిలీపట్నం): సంక్రాంతి పండుగ వేళ జిల్లా ప్రజలకు పోర్టు నిర్మాణానికి సంబంధించి శుభవార్త అందింది. ఇప్పటికే పనులు ప్రారంభానికి సంబంధించి ఫైనాన్షియల్ క్లోజర్ రాగా.. శుక్రవారం పర్యావరణ అనుమతులు కూడా వచ్చాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి చెప్పారు. ఆయన మాట్లాడుతూ పోర్టు నిర్మాణానికి పర్యావరణ అనుమతులు మంజూరు చేసినట్లు సంబంధిత కేంద్రమంత్రి వర్యులు భూపేంద్రసింగ్ తనకు తెలియజేశారన్నారు. ఈ అనుమతులు మంజూరు కావటం పట్ల పోర్టు నిర్మాణానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పనులు ప్రారంభం అయ్యే తరుణం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన అనంతరం పోర్టు పనులు ప్రారంభానికి శరవేగంగా అడుగులు పడ్డాయన్నారు. దానికి అధికారులతో మాట్లాడి ఫైనాన్షియల్ క్లోజర్‌ను తీసుకురావడానికి ఎంతో కృషి చేశామన్నారు. ఫైనాన్షియల్ క్లోజర్ రూ. 4,500 కోట్లు రుణంగా ఇచ్చేందుకు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ అంగీకరించటం ఆనందదాయకమన్నారు. అలాగే నేడు పర్యావరణ అనుమతులు రావటం జిల్లా ప్రజలు సంక్రాంతి వేళ ఆనందించే విషయమన్నారు. ఈ విషయాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లటంతో పోర్టు పనులు ప్రారంభానికి సిద్ధం చేసుకోండని చెప్పినట్లు ఎంపీ బాలశౌరి వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రి భూపేందర్ సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు,.

30 నెలల్లో పోర్టు నిర్మాణం..

బందర్ పోర్టు నిర్మాణం 30 నెలలో శరవేగంగా పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే పనులు చేసేందుకు వీలుగా మెగా ఇంజినీరింగ్ కాంట్రాక్టు సంస్థతో ఒప్పందం చేసుకున్నామన్నారు. పోర్టు నిర్మాణం 1,730 ఎకరాల్లో చేస్తున్నామని తెలిపారు. బందరు పోర్టు నిర్మాణానికి రూ. 5,253.88 కోట్లు అవసరమని అంచనా వేసినట్లు తెలిపారు. మొదటి విడతగా నాలుగు బెర్త్‌ల నిర్మాణం జరుగుతుందని, మూడు బెర్త్‌ల కోసం రూ. 548 కోట్లు, బల్క్ కార్గో కోసం బెర్త్‌కు రూ. 158 కోట్లు వ్యయం అవుతుందని తెలిపారు.

శుభసూచకం: ఎమ్మెల్యే పేర్ని నాని

బందరు పోర్టు నిర్మాణానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి పర్యావరణ అనుమతులు రావటం జిల్లా వాసులకు సంక్రాంతి పండుగ ముందుగానే ప్రారంభమైందని మాజీ మంత్రి, బందరు శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) శుక్రవారం అన్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన నిపుణుల అంచనా కమిటీ సమావేశంలో పోర్టుకు సంబంధించి అన్ని పర్యావరణ అనుమతులు లభించినట్లు తెలిపారు. నిర్మాణ పనులు మొదలైన 30నెలల్లోనే బందరు పోర్టును సిద్ధం చేస్తామన్నారు. ఫిబ్రవరి నెలాఖరు లేదా మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బందరు పోర్టు పనులు ప్రారంభమవుతాయన్నారు.

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, డెప్యూటీ మేయర్ దుర్గ, వైఎస్సార్ సీపీ నాయకుడు దేవినేని అవినాష్ తదితరులు

పటమట(విజయవాడతూర్పు): ఇటీవల కృష్ణా నదిలో ఈతకు వెళ్లి పటమట దర్శి పేటకు చెందిన ఐదుగురు యువకులు ప్రమాదవశాత్తు మృతి చెందిన బాధిత కుటుంబాలకు రూ. మూడు లక్షలు చొప్పున ప్రభుత్వం తరపున చెక్కులను శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అందజేశారు. శుక్రవారం పటమట దర్శిపేటలోని రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ తూర్పు నియజకవర్గ పరిధిలోని 14వ డివిజన్ పటమట దర్శి పేటకు చెందిన ఐదుగురు యువకులు ఇటీవల కృష్ణా నదిలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశానుసారం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించామన్నారు. 13వ డివిజన్‌కి చెందిన షేక్ మీరావలి కుమార్తె ఆశా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి ఆయన సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేసిన రూ.15 లక్షల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించామన్నారు. డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, తహసీల్దార్ వెంకటరామయ్య, స్థానిక కార్పొరేటర్ చింతల సాంబయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నకిలీ రిజిస్ట్రేషన్ల కేసులో మరో ఇద్దరు అరెస్ట్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నకిలీ రిజిస్ట్రేషన్ల కేసు దర్యాప్తులో గవర్నర్‌పేట పోలీసులు మరింత దూకుడు పెంచారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు డూప్లికేట్ గాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు శుక్రవారం మరో ఇద్దరిని అరెస్ట్ చేశారు. నగరంలోని పూర్ణానందపేటకు చెందిన తుమ్మలపెంట నాగరాజు, బాప్టిస్ట్ నగర్‌కు చెందిన బి.బాబూరావుకు సంబంధం ఉన్నట్లు నిర్ధారించిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. నాగరాజు ఇంటర్ నెట్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. బాబూరావు వీఆర్‌ఏగా పనిచేస్తున్నాడు. బాబూరావు వద్ద తహసీల్దార్ స్టాంపులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. డూప్లికేట్లకు వీరిద్దరు సహకరిస్తున్నట్లు ఆధారాలు ఉండటంతో గవర్నర్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు.

ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయుల కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల డీఈవోలు తాహెరా సుల్తానా, రేణుకా తదితరులు

పెడన: మార్గదర్శకాలు రావడంలో ఏర్పడిన జాప్యం కారణంగా ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతో సర్దుబాటు చేశారు. ఈ మేరకు జరిగిన కౌన్సెలింగ్ గురువారం రాత్రి ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యాప్తంగా ఇంగ్లిష్, గణితం, ఫిజికల్ సైన్స్ పోస్టులకు అర్హులైన సీనియర్ ఎస్జీటీలను ఆహ్వానించారు. నెలకు రూ.2,500 అలవెన్సుతో ఈ పోస్టుల్లో విధులు నిర్వర్తించడానికి ఆసక్తి ఉన్న వారి నుంచి విల్లింగ్ తీసుకుని సర్టిఫికెట్లను పరిశీలించారు. అయితే రాష్ట్ర విద్యాశాఖ నుంచి ఈ కౌన్సెలింగ్‌కు సంబంధించిన మార్గదర్శకాలు రావడంలో జాప్యం ఏర్పడింది. దీంతో వచ్చిన ఉపాధ్యాయులంతా గురువారం రాత్రి వరకు వేచి ఉండటంతో పది గంటల సమయంలో కౌన్సెలింగ్ నిర్వహించి పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖాధికారి తాహెరాసుల్తానా అన్నారు. 162 ఇంగ్లిష్, 16 గణితం, 6 ఫిజికల్ సైన్స్ పోస్టుల్లో అర్హులైన ఎస్జీటీలను సర్దుబాటు చేశామన్నారు. ఈ కౌన్సెలింగ్‌లో ఎన్టీఆర్ జిల్లా డీఈవో, విద్యాశాఖ కార్యాలయం ఏడీ ఎండీ అజీజ్ పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై కూచిపూడి నృత్య ప్రదర్శనలు



భవానీపురం(విజయవాడపశ్చిమ): ధర్మపథం కార్యక్రమంలో భాగంగా ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం సాయంత్రం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు భక్తులను అలరించాయి. విజయవాడకు చెందిన నాట్యకారులు సీహెచ్‌వీఎస్‌ఆర్ ఆంజనేయులు శిష్య బృందం గణపతి స్తుతి, జతి స్వరం, ముద్దుగారే యశోద, జయ జనార్దన, అయిగిరి నందిని, శివ శివ శంకర, నంద గోపనుండే.. తదితర అంశాలకు కళాకారులు కె.జయినే శ్రీసాయి లక్ష్మి, కామాక్షిణి ఆరాధ్య, జయ ఆధ్యారామ్, ఇషిత, ఆర్ అఖిల, టీ సాహితి, జీ రేష్మిత తేజ, జీ హిత సాయి శ్రీవల్లీ, రేహంషి, వంశిక నర్తించారు.

'మిస్టర్ కృష్ణా'గా కేబీఎన్ విద్యార్థి



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కృష్ణా విశ్వవిద్యాలయం ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాలల వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలలో కేబీఎన్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాల విద్యార్థి పి. భరత్‌కుమార్ గోల్డ్ మెడల్ సాధించి యూనివర్సిటీ స్ట్రాంగ్‌మెన్, మిస్టర్ కృష్ణా అవార్డు, బెస్ట్ ఫిజికల్‌లో బి. రవికుమార్ గోల్డ్ మెడల్‌ను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు వారిని ప్రత్యేకంగా అభినందించారు. వీరిని తీర్చిదిద్దిన ఫిజికల్ డైరెక్టర్ డి. హేమ చంద్రరావులను కళాశాల కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు అభినందించారని చెప్పారు.

క్లుప్తంగా

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



భవానీపురం(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి కందుకూరుకు చెందిన ఫణీంద్రరెడ్డి, కుటుంబ సభ్యులు లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. దాత కుటుంబానికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో భార్య మృతి

భర్తకు గాయాలు

మూలపాడు(ఇబ్రహీంపట్నం): మండలంలోని మూలపాడు వద్ద 65వ నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మృతి చెందగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. మూలపాడు గ్రామానికి చెందిన మణిమాల శంకర్ తన భార్య దుర్గతో కలిసి టీవీఎస్ మోపెడ్‌పై వెళుతుండగా హైదరాబాద్ వైపు నుంచి వెనుకగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యా,భర్తలకు తీవ్ర గాయాలు కాగా సమీపంలోని నిమ్రా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ భార్య దుర్గ (55) మృతి చెందింది. భర్తకు చికిత్స అందిస్తున్నారు. ఇబ్రహీంపట్నం ఎస్‌ఐ శ్రీనివాస్ దుర్గ మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్ట్‌మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు.

శోకసంద్రంలో కారకంపాడు

కారకంపాడు(మొవ్వ): మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యుడు కేపీ రెడ్డియ్య(82) మృతితో ఆయన స్వగ్రామమైన మొవ్వ మండలం కారకంపాడు గ్రామం శోక సంద్రంలో మునిగిపోయింది. రెడ్డియ్య 1983లో తెలుగుదేశం ప్రభంజనంలో సైతం ఉయ్యూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 1991లో తెలుగుదేశం పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావూరి సాంబశివరావుపై మచిలీపట్నం నుంచి పోటీ చేసి పార్లమెంటు సభ్యుడిగా గెలుపొందారు. 2009లో ఏలూరు ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి క్రియాశీలక రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. కుమారుడు పార్థసారథి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా చేసి, ప్రస్తుతం పెనమలూరు ఎమ్మెల్యేగా కొనసాగుతుండగా, మరో కుమారుడు సురేష్ బాబు లండన్‌లో డాక్టర్‌గా, ఇంకో కుమారుడు శ్రీకాంత్ కారకంపాడులో వ్యవసాయం చేస్తూ స్థిరపడ్డారు.

జెడ్పీ చైర్‌పర్సన్ హారిక నివాళి

మాజీ ఎంపీ కేపీ రెడ్డియ్య పార్థివ దేహం శుక్రవారం రాత్రి ఆయన స్వగ్రామమైన మొవ్వ మండలం కారకంపాడు గ్రామానికి చేరుకుంది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, మొవ్వ జెడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి పార్వతి, వైఎస్సార్ సీపీ నాయకుడు ఉప్పాల రాము, గ్రామ సర్పంచ్ నాగనబోయిన సునీల్, బందరు ఎంపీ కొనకళ్ళ నారాయణ, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తదితరులు రెడ్డయ్య భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



కేపీ రెడ్డయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు



నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హారిక

రెడ్డియ్య మృతి తీరనిలోటు : ఎమ్మెల్యే కైలే

రాజకీయ కురువృద్ధుడు కేపీ రెడ్డయ్య మృతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ అన్నారు. ఆయన మృతికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే కొలుసు పెద రెడ్డియ్య అంత్యక్రియలను శనివారం ఆయన స్వగ్రామమైన కారకంపాడులో ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తున్నట్లు మొవ్వ తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు.

రెడ్డియ్యకు కలెక్టర్ ఢిల్లీరావు నివాళి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): మాజీ ఎంపీ కేపీ రెడ్డియ్య భౌతిక కాయాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు సందర్శించి ఘనంగా నివాళులర్పిచారు. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): విజయవాడ రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటనపై విజయవాడ ప్రభుత్వ పోలీసులు (జీఆర్‌పీ) కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో విజయవాడ స్టేషన్‌లోని ఏడవ నంబర్ ప్లాట్ ఫాంలో సుమారు 55 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి కదులుతున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై సమాచారం అందటంతో జీఆర్‌పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. మృతుని ఒంటిపై లుంగీ, ఫుల్ హ్యాండ్స్ చొక్కా ధరించి ఉన్నాడని, ఇతర ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు విజయవాడ జీఆర్‌పీ పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు.

వైద్య ఆరోగ్య శాఖలో క్లాస్ ఫోర్ ఉద్యోగుల సర్దుబాటు



క్లాస్ ఫోర్ తరగతి ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో గీతాబాయి

పెడన: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అదనంగా పనిచేస్తున్న క్లాస్ ఫోర్ తరగతి ఉద్యోగులను ఖాళీగా ఉన్న పీహెచ్‌సీలలో సర్దుబాటు చేసినట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జి.గీతాబాయి తెలిపారు. తన చాంబరులో శుక్రవారం ఆమె కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని 20 పీహెచ్‌సీలలో 51 మంది అదనంగా పనిచేస్తున్నట్లు గుర్తించామన్నారు. 35 పీహెచ్‌సీలలో శానిటరీ అటెండెరు కమ్ వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. అదనంగా పనిచేస్తున్న 51 మందిని కౌన్సెలింగ్‌కు పిలిచి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి సర్దుబాటు చేశామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శివకుమార్‌తో పాటు సీనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కామయ్యతోపులో సోనోవిజన్ షోరూమ్ ప్రారంభం



కానూరులో ప్రారంభమైన సోనోవిజన్ షోరూమ్

పెనమలూరు: కానూరు కామయ్యతోపు ప్రాంతంలో నూతనంగా సోనోవిజన్ షోరూమ్‌ని శుక్రవారం ప్రారంభించామని మేనేజింగ్ పార్ట్‌నర్ పి.భాస్కర మూర్తి తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అత్యంత అనుకూలంగా విశాలమైన షోరూమ్ ఏర్పాటు చేశామన్నారు. అన్నిరకాల బ్రాండ్లకు డిస్కౌంట్ అందిస్తున్నామని తెలిపారు. 0 శాతం 1ఈఎంఐ రిఫండ్, 10 శాతం క్యాష్ బ్యాక్ ఇస్తామని, సర్వీస్‌కు అనుభవమైన సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలు ప్రారంభం



హ్యాండ్‌బాల్ కోర్టును ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచి

గన్నవరం: అంతర్ జిల్లాల 37వ సబ్ జూనియర్, 44వ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి కృష్ణాజిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల నుంచి 300కు పైగా క్రీడాకారులు హాజరయ్యారు. పోటీలను ఎంపీపీ అనగాని రవి ప్రారంభించారు. అసోసియేషన్ ఉమ్మడి కృష్ణా అధ్యక్షుడు కేవీఆర్ కిషోర్ మాట్లాడుతూ ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సబ్ జూనియర్, జూనియర్ క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్లకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, గ్రామ సర్పంచి నిడమర్తి సౌజన్య, ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టీఎస్ఆర్‌కే ప్రసాద్, రోటరీక్లబ్ అధ్యక్షుడు చిమట రామారావు, విశ్వభారతి సెంటర్ నిర్వాహకులు ఎస్‌డీ లాల్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.శ్రీనివాసులు, రగ్బీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రామాంజనేయులు, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.శివరామ్, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జె.సింహాచలం, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.రాంబాబు, కోశాధికారి టి.శిరీష పాల్గొన్నారు.

హత్యకు దారి తీసిన వివాహేతర సంబంధం

- ఉప్పుటేరులో మృతదేహం లభ్యం
- పోలీసుల అదుపులో నిందితులు

కృత్తివెన్ను(పెడన): వివాహేతర సంబంధం కారణంగా ఒక వ్యక్తిని హతమార్చిన సంఘటన కృత్తివెన్ను మండల పరిధిలోని పల్లెపాలెం పంచాయతీ పెన్నమ్మదిబ్బలో జరిగింది. కృత్తివెన్ను ఎస్‌ఐ గణేష్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రేవు మురళి (35) పెన్నమ్మదిబ్బలో తన తల్లితో కలసి నివాసం ఉంటున్నాడు. ఈ నెల 3వ తేదీ సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లిన మురళి తిరిగి రాలేదు. ఎక్కడికో వెళ్లి ఉంటాడనుకున్న బంధువులు రోజులు గడుస్తున్నా రాకపోవడంతో ఆందోళన చెందారు. దీంతో మృతుని మేనమామ నాగిడి గోవిందు ఈ నెల 10వ తేదీన కృత్తివెన్ను పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం ఏలూరు జిల్లా కలిదిండి మండలం సమీపంలోని ఉప్పుటేరులో మురళి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. పోలీసులు విచారణ చేపట్టి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో మురళికి అదే గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉన్నట్టు తెలిసింది. ఆ మహిళ తాలూకా వ్యక్తులు ఇద్దరు మురళిని హత్య చేసినట్లు తేలడంతో వారిద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వివరించారు. ఘటనా స్థలాన్ని బందరు రూరల్ సీఐ వీరప్రసన్న గౌడ్ పరిశీలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మోపిదేవి: మండల కేంద్రం మోపిదేవిలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు పీతా శ్రీనివాసరావు(20) మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు మోపిదేవి నుంచి చల్లపల్లికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా కుక్క అడ్డురావడంతో సడన్‌గా బ్రేక్ వేశాడు. దీంతో వాహనం కంట్రోల్ చేయలేక రోడ్డుపై పడిపోయాడు. రోడ్డు దెబ్బ బలంగా తగలడంతో తక్షణం 108లో అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పద్మ తెలిపారు.

ధనాధన్ టోర్నీకి వేళాయె..

సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీకి ఎంట్రీల ఆహ్వానం

బ్యాట్ పట్టుకొని బంతిని బౌండరీ దాటించాలని ఉందా? బుల్లెట్ వేగంతో బంతులు వేస్తూ వికెట్లను గిరాటేయాలని ఉందా? మెరుపు వేగంతో కదులుతూ బ్యాటర్లను రనౌట్ చేయాలని ఉందా? క్రికెట్ ఆడేద్దామని.. మనలోని ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలని మనసులో బలమైన కోరిక ఉంటే సరిపోదు.. దానికి వేదిక కూడా కావాలిగా! ఇలాంటి ఔత్సాహిక క్రికెటర్లు తమ కలలు నెరవేర్చుకునేందుకు మళ్లీ సమయం వచ్చేసింది. మరో ఆలోచన లేకుండా ముందుగా మీ జట్టును తయారు చేసుకొని ఎంట్రీలు పంపించండి.. ఆ తర్వాత సమరానికి సై అనండి.

Regional sponsor

ఔత్సాహిక క్రికెటర్లకు సువర్ణావకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో ఈ నెల(జనవరి) నాలుగో వారంలో సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ టోర్నీ నాలుగో సీజన్ మొదలుకానుంది.

టోర్నీ ఫార్మాట్..

ముందుగా జిల్లా, ప్రాంతీయ, రాష్ట్ర స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లను 10 ఓవర్లపాటు నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన జట్టు ప్రాంతీయ స్థాయి టోర్నీకి అర్హత సాధిస్తాయి. ఈ మ్యాచ్‌లను 20 ఓవర్లపాటు నిర్వహిస్తారు. ప్రాంతీయ స్థాయి టోర్నీ విజేతలు రాష్ట్ర స్థాయిలో రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో టైటిల్ కోసం తలపడతాయి. ఉమ్మడి జిల్లాలే ప్రాతిపాదికగా ఎంట్రీలు స్వీకరిస్తారు.

ఎంట్రీ ఫీజు..

ఈ టోర్నీలో పాల్గొనాలనుకునే జట్లు రూ.1,500 ఎంట్రీ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనూ, ఆఫ్‌లైన్ పద్ధతిలోనూ చెల్లించవచ్చు. వివరాలకు సాక్షి జిల్లా యూనిట్ కార్యాలయంలో సంప్రదించాలి. https://www.arenaone.in/registration వెబ్‌సైట్‌లోనూ వివరాలు లభిస్తాయి. ఎంట్రీలను ఈ నెల 22తేదీలోపు పంపించాలి.

ఏ ఏ విభాగాల్లో...

ఈ లీగ్‌ను రెండు కేటగిరీల్లో నిర్వహిస్తారు. అండర్-19 జూనియర్ స్థాయిలో (1 జనవరి 2003 తర్వాత జన్మించి ఉండాలి). అండర్-25 సీనియర్ స్థాయిలో (1 జనవరి 1997 తర్వాత జన్మించి ఉండాలి) వేర్వేరుగా నిర్వహిస్తారు. జూనియర్ స్థాయిలో ఆడేందుకు జూనియర్ కాలేజీ జట్లకు, సీబీఎస్ఈ స్కూల్ (ప్లస్ 1, 2) జట్లకు, ఐటీఐ, పాలిటెక్నిక్ జట్లకు అర్హత ఉంది. సీనియర్ స్థాయిలో ఆడేందుకు డిగ్రీ, పీజీ, మెడిసిన్, ఇంజనీరింగ్, ఫార్మా కాలేజీ జట్లకు అవకాశం కల్పిస్తారు.

ఎన్ని జట్లకు అవకాశం..

ఒక్కో కాలేజీ నుంచి గరిష్ఠంగా రెండు జట్లను పంపించే వెసులుబాటు ఉంది. రెండు జట్లు కూడా వేర్వేరుగా ఎంట్రీ ఫీజు చెల్లించాలి. ఒక జట్టులో ఆడే ఆటగాడు మరో జట్టుకు ఆడకూడదు. మ్యాచ్‌లు ఆడే సమయంలో ఆటగాళ్ల వయసు ధ్రువీకరణ పత్రాలను చూపించాల్సి ఉంటుంది. మ్యాచ్ సమయంలో ఇరుజట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్) చూపించాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్స్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్‌లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లోవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూస్ ధరించాలి.

ఇతర వివరాలకు నిర్వాహకులను సంప్రదించాల్సిన ఫోన్ నంబరు : 99126 71555

గమనిక: అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

District sponsor

ఆగి ఉన్న కారును ఢీకొన్న ఇసుక లారీ



కీసర రోడ్డు పక్కన లారీ ఢీ కొనగా దెబ్బతిన్న కారు

కంచికచర్ల: రోడ్డు పక్కన ఆగి ఉన్న కారును వెనకనుంచి వస్తున్న లారీ ఢీకొనగా కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలయిన సంఘటన శుక్రవారం మండలంలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం వీరులపాడు మండలం పెద్దాపురానికి చెందిన కోటేరు కృష్ణారెడ్డి కుటుంబసభ్యులు హైదరాబాద్ వెళ్లేందుకు బయలుదేరారు. అయితే కీసర టోల్ ప్లాజా వద్ద కారు ఆపి టీ తాగుతుండగా, అదే సమయంలో వెనుకనుంచి వస్తున్న ఇసుకను తరలిస్తున్న లారీ కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న నేషనల్ హైవే అంబులెన్స్ వాహన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు ప్రథమ చికిత్స అందజేశారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

క్లుప్తంగా

సంక్రాంతి శుభాకాంక్షలు



గుణదల (విజయవాడ తూర్పు): సంక్రాంతి పండగ ప్రజలందరికీ ధన ధాన్యాలు, భోగ భాగ్యాలు ఇవ్వాలని కోరుతూ వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ పేర్కొన్నారు. నగర ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటనలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా చెప్పుకునే ఈ సంక్రాంతి పండగ అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా జరుపుకుంటారని తెలిపారు. బంధు మిత్రులతో సంతోషంగా గడపాలని కాంక్షించారు.

రెడ్డియ్యకు నివాళులు



ఎమ్మెల్యే కేపీని సారథిని పరామర్శిస్తున్న దేవినేని అవినాష్

లబ్బీపేట(విజయవాడతూర్పు): పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి తండ్రి, మచిలీపట్నం పార్లమెంటు మాజీ సభ్యులు కొలుసు పెదరెడ్డియ్య వయోభారంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఎంజీ రోడ్డులోని వారి స్వస్థలంలో ఉంచగా, వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ సందర్శించి నివాళులర్పించారు.

బస్సు ఢీకొని యాచకురాలి మృతి

కృష్ణలంక(విజయవాడతూర్పు): నగరంలోని పీఎన్‌బీఎస్ బస్టాండ్‌లో గుర్తు తెలియని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ యాచకురాలు మృతి చెందిన సంఘటన కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు శుక్రవారం ఉదయం 5.30 గంటల సమయంలో యాచకురాలు సిటీ టర్మినల్ వైపు నుంచి బస్టాండ్‌లోని 34 ప్లాట్‌ఫామ్ వైపు నడచుకుంటూ వెళ్తుండగా పల్లెవెలుగు బస్సు ఢీకొట్టింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని మార్చురీకి తరలించారు. మృతురాలి వద్ద ఊరు, పేరుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లభించలేదని, వయస్సు సుమారు 65 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

15 మంది బైండోవర్

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో రాణిగారితోట, తారకరామనగర్ పరిసర ప్రాంతాలలో నివసించే 15 మందిపై పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని స్టేషన్ పరిధిలో కోడి పందాలు, జూదాలకు పాల్పడే వారిని బైండోవర్ చేశారు. స్టేషన్ పరిధిలో కోడి పందాలు వేసేందుకు, జూదాలు ఆడేందుకు ఎటువంటి అనుమతి లేదని, దీనిని అతిక్రమించి కోడి పందేలు వేసినా, జూదాలు ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్టేషన్ సీఐ ఎం.వి.దుర్గారావు హెచ్చరించారు.

అత్తింటివారిపై కేసు నమోదు

పెనమలూరు: వరకట్న వేధింపులతో అత్తింటివారిపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కానూరు మురళీనగర్‌కు చెందిన మల్లిపూడి సూర్యకుమారి కొన్నేళ్ల క్రితం రాజమండ్రికి చెందిన వెంకట రమేష్‌ను వివాహం చేసుకుంది. పెళ్లి సందర్భంగా కట్నకానుకలు ఇచ్చారు. భర్త ఎలక్ట్రీషియన్. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. పెళ్లి సమయంలో ఇచ్చిన కట్నకానుకలు చాలలేదంటూ భర్తతో పాటు మామ వీరబాబు, బావ దుర్గాప్రసాద్ వేధిస్తుండటంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. వారు అత్తింటివారిపై కేసు నమోదు చేశారు.

కోడి పందేల బరి ధ్వంసం



మైలవరం: మండలంలోని వెల్వడం గ్రామంలో ఏర్పాటు చేసిన కోడి పందేల బరులను పోలీస్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారు. మండలంలో కోడి పందేల బరులు ఏర్పాటు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాటిని ధ్వసం చేస్తామన్నారు. సెక్షన్ 30 పోలీస్ యాక్టు 144 సీఆర్‌పీసీ అమల్లో ఉందని, కోడి పందేలు, చట్ట వ్యతిరేకమైన ఆటలు ఆడించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాంబాబు హెచ్చరించారు.

పెళ్లి చేసుకుంటానని మోసగించిన వ్యక్తికిపై కేసు

పెనమలూరు: ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసగించి మరో పెళ్లికి సిద్ధపడిన వ్యక్తిపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ గోవిందరాజు తెలిపిన వివరాల ప్రకారం పోరంకి ప్రభునగర్‌కు చెందిన ప్రశాంతి నిజామాబాద్‌కు చెందిన బంధువు ఎ.ప్రవీణ్ మూడేళ్లుగా ప్రేమించుకున్నారు. ప్రవీణ్ ఇప్పుడు మరో యువతితో పెళ్లికి సిద్ధపడ్డాడు. దీంతో ప్రశాంతి నిలదీయటంతో అతను పెళ్లికి నిరాకరించాడు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

భవానీ ద్వీపంలో సంక్రాంతి సందడి

ఉట్టిపడుతున్న గ్రామీణ వాతావరణం



గంగిరెద్దు వద్ద సన్నాయి, డోలు వాయిద్యాలతో పర్యాటకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

భవానీపురం(విజయవాడపశ్చిమ): సంస్కృతీ సంప్రదాయాలకు నెలవు అయిన గ్రామీణ వాతావరణంతో భవానీ ద్వీపం పర్యాటకులకు స్వాగతం పలుకుతోంది. సంక్రాంతి పండగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ భవానీ ద్వీపంలో 1980 నాటి గ్రామీణ వాతావరణ అనుభూతిని నగర ప్రజలకు అందించేందుకు సంక్రాంతి సందడి పేరుతో నిర్వహిస్తున్న వేడుకలకు సందర్శకులు ఫిదా అవుతున్నారు. సంక్రాంతి పండగ సమయంలో జరిగే వాతావరణ మార్పులపై సౌర చక్రాల ఆధారంగా ఖగోళ ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంటోంది. అలాగే ఆధునిక సంస్కృతికి అలవాటు పడిన పిల్లలకు సంప్రదాయ రుచులను తెలియచేసే విధంగా వంటశాలలను ఏర్పాటు చేశారు. ద్వీపాన్ని సందర్శించేందుకు బోటు దిగి వచ్చే పర్యాటకులకు సన్నాయి మేళం–డోలుతో గంగిరెద్దును ఆడిస్తూ స్వాగతం పలుకుతున్నారు. అలాగే పిట్టల దొర, హరిదాసులు, చెక్క భజన కళాకారులుకూడా ఆహ్వానం పలుకుతున్నారు. ద్వీపంలో చిలుక జోస్యం చెప్పించుకునేందుకు యువతులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు.

ద్వీపంలోని సంక్రాంతి సందడిని తిలకించేందుకు పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.150 టికెట్ ధరలుగా నిర్ణయించారు. ఈ ధరల్లో ద్వీపంలోకి ప్రవేశంతోపాటు లోపల మిర్రర్ ఇమేజి(అద్దాల మహల్), మేజ్ గార్డెన్, రోబోటిక్ జిరాసిక్ పార్క్ ఉచితంగా చూడవచ్చు. శనివారం సినీ హీరోయిన్ ఆమని, ఆదివారం మరో హీరోయిన్ ఇంద్రజ ద్వీపాన్ని సందర్శించి సందడి చేయనున్నారని అధికారులు తెలిపారు. ద్వీపంలో సంక్రాంతి సందడి ఏర్పాట్లను ఏపీటీఏ డిప్యూటీ సిఇఓ వీ రాముడు, భవానీ ఐలాండ్ టూరిజం కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బలరామిరెడ్డి, రిలిజియస్ టూరిజం స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్వీ భక్తి చానల్ డైరెక్టర్ ప్రయాగ రామకృష్ణ పర్యవేక్షిస్తూ సందర్శకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నారు.



పర్యాటకులకు స్వాగతం చెబుతున్న హరిదాసు, పిట్టల దొర, చెక్క భజన కళాకారులు

మాదక ద్రవ్యాలతో జీవితాలు చిత్తు



మాట్లాడుతున్న డీసీపీ సత్తిబాబు

గుణదల(విజయవాడ తూర్పు): మాదక ద్రవ్యాల కారణంగా యువత జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని నగర అడ్మిన్ డీసీపీ ఎం సత్తిబాబు అన్నారు. ఆంధ్ర లయోలా ఇంజినీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాల పై అవగాహనా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. అలవాట్లను బట్టి మన అభివృద్ధి ఉంటుందని అభిప్రాయపడ్డారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ వలన శారీరక అనారోగ్యంతో పాటు, మానసిక రుగ్మతలు తలెత్తుతాయని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాలకు బానిసలైన వారి జీవితాలు అంధకారంగా మారాయని పేర్కొన్నారు. సరదాగా మొదలయ్యే ఈ అలవాట్లు జీవితాలను ప్రమాదకర స్థితికి నడిపిస్తాయని తెలిపారు. గంజాయి సరఫరా చేసే అసాంఘిక వ్యక్తులపై పోలీసు విభాగం దృష్టి సారించిందన్నారు. నేరం రుజువైతే కఠిన శిక్షకు గురికాక తప్పదని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, ఎస్ఈబీ అధికారులు ప్రభాకర్, సుధాకర్, నిక్సన్, స్వామినాథన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కాశీనాథ్

కృష్ణలంక(విజయవాడతూర్పు): మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర గౌరవాధ్యక్షుడు డి.కాశీనాథ్ కోరారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్‌లోని శానిటేషన్, వాటర్, డ్రెయినేజీ వెహికల్ డిపో, మలేరియా, పార్కు, సిల్ట్, ఎస్ఎంఆర్, స్ట్రీట్ లైట్, క్లాప్, అటెండర్స్, యూసీడీ, సీఓపీలు విభాగాల్లో పనిచేస్తున్న మాన్సిపల్ కార్మికుల సమస్యలపై స్వర్ణోత్సవ మహాసభల్లో 25 తీర్మానాలు ఆమోదించినట్లు పేర్కొన్నారు. మహాసభల సందర్భంగా ఎన్నికైన నూతన నగర కమిటీ వివరాలను వెల్లడించారు. నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎస్ జ్యోతిబసు, ఎం.డేవిడ్, కోశాధికారిగా స్టీఫెన్‌బాబు, 25 మందితో ఆఫీస్ బేరర్స్, 65 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో జ్యోతిబసు, డేవిడ్, వెంకటేశ్వరరావు, ప్రవీణ్, తిరుపతమ్మ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులు సేవలు వెలకట్టలేనివి

జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారి లేనిదే ప్రజారోగ్యం లేదని జిలా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికులదే కీలక పాత్ర అని, అటువంటి వారిని గౌరవించుకోవడం తమ కర్తవ్యమని జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ పారిశుద్ధ్య కార్మికుల సన్మాన కార్యక్రమం జరిగింది. మొత్తం 16 మంది కార్మికులను ఘనంగా సత్కరించారు. ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున వ్యక్తిగత పారితోషికంగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అందుకు తొలి అడుగు పారిశుద్ధ్య కార్మికులతోనే పడుతుందన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణం, పరిశుభ్రత పారిశుద్ధ్య కార్మికుల సేవలతోనే సాధ్యపడుతుందన్నారు. పారిశుద్ధ్య సేవలు అందకపోతే ప్రజలు అనారోగ్యపాలు కాకతప్పదన్నారు. ప్రభుత్వం పంచాయితీల ద్వారా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు తీసుకున్న సంకల్పంలో కీలక పాత్ర పారిశుద్ధ్య కార్మికులదేనన్నారు. పారిశుద్ధ్య కార్మికుడు తాను అనారోగ్యం పాలవుతున్నప్పటికీ లెక్క చేయక విధినిర్వహణలో అంకిత భావాన్ని కనుపరుస్తారన్నారు. అటువంటి సేవలు అందిస్తున్న కార్మికులకు ఎంత చేసినా తక్కువేనన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రజలు బయటకి రావటానికే భయపడే పరిస్థితులు, ఒకరినొకరు కలుసుకోలేని పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా సేవలు అందించారన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఒక్కొక్క పారిశుద్ధ్య కార్మికునికి అరిసెలు, చెక్కలు, యాపిల్, కమల పండ్లు, సబ్బులు, కొబ్బరినూనె, పౌడర్, గ్లాజులు, టవల్స్ తో కూడిన కిట్టుతో పాటు రూ. 1000 వ్యక్తిగత నగదు పారితోషికాన్ని అందజేశారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి బి. సునీతకు సూచించారు. పి. సుధాకర్ (ఎ.కొండూరు), బి. జ్యోతి (చందర్లపాడు) ఎస్. అయ్యప్ప (వెలగలేరు), ఎం. సోమయ్య (గంపలగూడెం), ఎం. వాణి (గుంటుపల్లి), ఎ.లోకయ్య (గొలుసుపాడు), సీహెచ్ ఎస్తేరమ్మ (కంచికచర్ల), ఎం.మహేశ్వరీ (మైలవరం), బి. నారాయణ (ఐతవరం), ఎం.రాఘవులు (పెనుగంచిప్రోలు), సీహెచ్. భాస్కరారావు (రెడ్డిగూడెం), జి. ప్రసాద్ (లక్ష్మీపురం) ఎం. రంజిత్‌కుమార్ (వత్సవాయి), ఎ. శ్రీనివాసరావు (వీరులపాడు), కె. సుగుణ (గొల్లపూడి), టి. జమలయ్య (విస్సన్నపేట)ను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఘనంగా సన్మానించారు.

నేడు టీటీడీ ఆధ్వర్యంలో గోదాకల్యాణం

విజయవాడ కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో శనివారం పున్నమ్మతోటలోని టీటీడీ కల్యాణమండంలో ధనుర్మాసం సందర్భంగా గోదా రంగనాయకుల కల్యాణమహోత్సవం నిర్వహించనున్నట్లు ఉప కార్యనిర్వహణాధికారి పీ వెంకటయ్య, సూపరింటెండెంట్ రామచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం ఆరుగంటలకు వేదోక్తంగా కల్యాణక్రతువు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. కోవిడ్ నిబంధనలను పాటిస్తూ భక్తులు పాల్గొనాలని కోరారు. కల్యాణమండప ప్రాంగణంలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తునట్లు తెలిపారు. కంచికామకోటి పీఠం నిర్వహణలోని లబ్బీపేట వెంకటేశ్వరస్వామి దేవాలయంలోనూ గోదా కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. దేవాలయ ట్రస్టీబోర్డ్ చైర్మన్ మాగంటి సుబ్రహ్మణ్యం, మేనేజర్ శర్మ మరోక ప్రకటనలో తెలిపారు.

నేడు మధురానగర్‌లో ముగ్గుల పోటీలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): 29వ డివిజన్ మధురానగర్ నేతాజీ కాలనీలో శనివారం మధ్యాహ్నం రెండు నుంచి వైఎస్సార్ సీపీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు కార్పొరేటర్ కొంగితల లక్ష్మీపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతితో పాటు కన్సొలేషన్ బహుమతులను ఎమ్మెల్యే మల్లాది విష్ణు చేతులమీదుగా అందజేస్తామని పేర్కొన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతిఒక్కర్కికీ బహుమతి ఇస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు పోటీలో పాల్గొనేందుకు తమ పేర్లను కార్పొరేటర్ కార్యాలయంలో స్వయంగా కానీ, 88855 23599, 95020 03788లో నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని డివిజన్ వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా అంకమ్మతల్లి శక్తి పీఠం వార్షికోత్సవం



మధురానగర్(విజయవాడసెంట్రల్): మధురానగర్ నేతాజీ కాలనీలోని అంకమ్మతల్లి శక్తి పీఠం వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావటంతో పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. లోక కల్యాణార్థం లక్ష్మీగణపతి హోమం, పంచామృత అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమాలను పీఠం వ్యవస్థాపకులు అన్నాబత్తుల శరాబంధీరావు పర్యవేక్షించారు.

కారిడార్ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



ఎయిర్‌పోర్టు కారిడార్ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

పటమట(విజయవాడతూర్పు): ఎయిర్‌పోర్టు కారిడార్ పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం రామవరప్పాడు నుంచి గన్నవరం వరకు జాతీయరహదారి వెంబడి నిర్వహిస్తున్న ఎయిర్‌పోర్టు కారిడార్ పనులను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించిన ఆయన పనులను పరిశీలించి మెటీరియల్ త్వరగా ఏర్పాటు చేసుకుని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కారిడార్‌కు టైల్స్ అంచులు పగిలిపోవడం గమనించిన ఆయన అధికారులపై మండిపడ్డారు. నాణ్యతలో రాజీలేకుండా చర్యలు తీసుకోవాలని, టైల్స్ పగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకర్ రావు ఈఈ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కందిపప్పు నాణ్యత పరిశీలన

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ద్వారా కార్డుదారులకు పంపిణీ చేస్తున్న కందిపప్పు నాణ్యతను సంబంధిత శాఖ అధికారులు పరిశీలించారు. నగరంలోని అరండల్‌పేట అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని కార్డుదారులు, అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో శుక్రవారం కందిపప్పు ఉడికించి చూశారు. జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌర సరఫరాల మేనేజరు స్వయంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న కందిపప్పు ప్యాకెట్టును కత్తిరించి, లబ్ధిదారుల సమక్షంలోనే ఉడికించారు. గ్యాస్ స్టౌపైన 12 నిమిషాలలో కందిపప్పు ఉడికిందని అధికారులు తెలిపారు. ఉడికిన పప్పును అక్కడ ఉన్న కార్డుదారులు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పప్పు నాణ్యత బాగుందని, లబ్ధిదారులు స్వయంగా పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలిపారు. జిల్లాలోని కార్డుదారులందరూ ఎండీయూ వాహనాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న కందిపప్పును వినియోగించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం సరఫరా చేసే సరుకుల్లో నాణ్యత లోపిస్తే తక్షణమే పౌర సరఫరాల అధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

కస్తూరి పూర్ణచంద్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయం



అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంపీ కేశినేని శ్రీనివాస్

లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరానికి చెందిన వల్లూరు పూర్ణచంద్రరావు, కస్తూరిబాయి దంపతుల జ్ఞాపకార్థం ప్రారంభించిన కస్తూరి పూర్ణచంద్ర ఫౌండేషన్ దశాబ్దకాలంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎంపీ కేశినేని శ్రీనివాస్(నాని) అన్నారు. బృందావనకాలనీలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫకీరుగూడెంలోని మున్సిపల్ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు యూనిఫాం, నోట్‌బుక్స్, షూస్ పంపిణీ చేశారు. ఇటీవల ఫకీరుగూడెంలో మరణించిన వారి నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా కొత్త ఫకీరుగూడెంలో రెండు నెలల కిందట అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన 17 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 5 వేల సాయం, దుస్తులు అందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేశినేని శ్రీనివాస్ మాట్లాడుతూ పదేళ్లగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. కార్యక్రమంలో నగర మాజీ మేయర్ జంధ్యాల శంకర్, సిద్ధార్థ అకాడమీ కోశాధికారి పాలడుగు లక్ష్మణరావు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు వల్లూరు రవీంద్రనాథ్, వల్లూరు అశోక్‌బాబు, చిలకపాటి ఉషారాణి–రాంప్రసాద్ దంపతులు పాల్గొన్నారు.

ముగిసిన నాబార్డ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా



హస్తకళల ప్రదర్శనకారులకు జ్ఞాపికలను అందిస్తున్న గంగాధర్

పటమట(విజయవాడతూర్పు): గ్రామీణ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రదర్శనతో కూడిన మార్కెట్, కొనుగోలు మద్దతు అందించి సహకరించిన నాబార్డ్ వారి సాయం ఎంతో సంతృప్తి కలిగించిందని శిల్ప గురు జాతీయ అవార్డు గ్రహీత కె. గంగాధర్ అన్నారు. శుక్రవారం పటమట పంట కాల్వ రోడ్డులోని స్టెల్లా కాలేజ్ ఆడిటోరియంలో జరిగిన నాబార్డ్ హ్యాండీ క్రాఫ్ట్ మేళా ప్రదర్శన ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తకళ, చేనేత వస్త్ర పరిశ్రమ, నైపుణ్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు నాబార్డ్ వంటి సంస్థల సహకారం అద్భుతమని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే పోచంపల్లి, పొందూరు, వెంకటగిరి, మంగళగిరి, మహేశ్వరీ, కలంకారీ, కొండపల్లి, ఏటికొప్పాక, తిరుపతిలో కొనసాగుతున్న చేనేత వస్త్రాల తయారీకి తోడు చెక్కబొమ్మలు, గాజు, లెదర్, జూట్ వంటి ముడిసరుకుతో స్టాళ్లలోనే పలు వస్తువులను తయారు చేయడంతో కొనుగోలుదారులు సంతృప్తి వ్యక్తం చేయడం ఈ ప్రదర్శనలో మరో ప్రత్యేకతని ఆయన అన్నారు. నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ బి. ఉదయభాస్కర్ మాట్లాడుతూ మహిళా సంస్థల ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు నాబార్డు సంస్థ సహకారంతో ప్రదర్శనతో కూడిన అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.ఎస్. రెడ్డి, నాబార్డ్ డీజీఎం కేవీఎస్. ప్రసాద్ ఎం.ఎస్.ఆర్. చంద్రమూర్తి, మిలింద్ చౌసల్కర్, మేరాలాల్, మహంతి, హరీష్, స్థానిక బ్యాంకు కాలనీ, టీచర్స్ కాలనీ, పోస్టల్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

శ్రావ్యంగా సాగిన కచేరీలు



త్యాగరాజ స్వామి కృతులను గానం చేస్తున్న సాయికృష్ణ కౌశిక్

విజయవాడ కల్చరల్: సంగీత సన్మండలి ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో శుక్రవారం నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరీలు శ్రావ్యంగా సాగాయి. వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన సంగీత విద్వాంసులు, కళాకారులు త్యాగరాజ స్వామి కృతులను మధురంగా ఆలపించారు. గండూరి సాయి కృష్ణ కౌశిక్, లోల్లా జయరాం, ఎస్‌పీ ఆదిసుందరి, పీ నాగపూజిత, కుందుర్తి మాధవి, మొక్కపాటి హేమసుందర్, రాగంపూడి అమూల్య, కరియామిని, పారుపల్లి ప్రభానస్, పారుపల్లి ఇభానస్, శ్రీలయశ్రీనివాస్, శ్రీజ శ్రీనివాస్, ధూళిపాళ శ్రీరంజని, కే.సుధీర్ శర్మ(ఆస్ట్రేలియా), వేమూరి విశ్వనాథ్, చిట్టా కార్తీక్, పోపూరి గౌరీనాథ్, త్యాగరాజ స్వామి రచించిన స్వరపరచిన కీర్తనలను ఆలపించారు.

15న పంచరత్న కృతుల గోష్టిగానం

త్యాగరాజ స్వామి సంగీతోత్సవాల ముగింపు సందర్భంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాలలో ఉదయం 9 గంటలకు పంచరత్న కృతుల గోష్టిగానం ఉంటుందని, రెండువందలమంది సంగీత కళాకారులు ఉత్సవంలో పాల్గొంటారని సన్మండలి అధ్యక్షుడు మోదుమూడి సుధాకర్ తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం



సీతారామపురంలో డ్రైడే ఫ్రైడేలో పాల్గొన్న కార్పొరేటర్ అనిత

లబ్బీపేట(విజయవాడతూర్పు): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పలు రకాల వ్యాధులు సోకకుండా చూడవచ్చని 24వ డివిజన్ కార్పొరేటర్ కుక్కల అనిత అన్నారు. డివిజన్‌లోని 91వ సచివాలయం పరిధిలో సీతారామపురంలో నిర్వహించిన డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ శానిటరీ, హెల్త్ సెక్రటరీతో కలిసి ఇంటింటికీ పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలు ఇళ్లలో డబ్బాలు, కుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారపోయించారు.

పండగలతో బంధాలు పటిష్టం

మధురానగర్(విజయవాడసెంట్రల్): పండగలతో బంధాలు పటిష్టం అవుతాయని 27వ డివిజన్ కార్పొరేటర్ కొండాయగుంట మల్లీశ్వరి అన్నారు. స్థానిక దుర్గాపురంలో డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సరీ్వస్ సొసైటీ ఆధ్వర్యంలో వార్డు సచివాలయం సిబ్బందికి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మల్లీశ్వరి పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న వార్డు సచివాలయం సిబ్బందికి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయటం అభినందనీయమన్నారు. సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ బ్రహ్మదేశం వసంతకుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంటా ప్రభుత్వ పథకాలను అందిస్తూ సంక్రాంతి సంబరాలు నింపుతున్న వార్డు సచివాలయం సిబ్బంది తాము పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తున్నామన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా వైఎస్సార్ సీపీ నాయకురాలు శీలం భవానీ రెడ్డి వ్యవహరించారు, కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి కె రాము, జీ ఏడు కొండలు, గోకర్ణేశ్వరరావు, బీ ఆంజనేయరాజు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

మధురానగర్(విజయవాడసెంట్రల్): 31వ డివిజన్ పారిశుద్ధ్య కార్మికులకు శుక్రవారం కార్పొరేటర్ పెనుమత్స శిరీష వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పెనుమత్స శిరీష మాట్లాడుతూ నగర అభివృద్ధి, పరిశుభ్రతకు అహర్నిశలు శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు తమ వంతు బాధ్యతగా నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ టీ జయరాజ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం వీరవల్లిలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గన్నవరం నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం ఉత్సాహంగా జరిగాయి. గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన పోటీల్లో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన 38 జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన పోటీల్లో సినియర్స్ విభాగంలో ఆత్కూరు జట్టు విజేతగా నిలవగా, నరసన్నపాలెం, వీరవల్లి గ్రామాల జట్లు ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి. జూనియర్స్ విభాగంలో వీరవల్లి జట్టు ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, వేలేరు, బల్లిపర్రు జట్లు ద్వితీయ, తృతీయ స్థానాలు పొందాయి. విజేతలకు బాపులపాడు పీఏసీఎస్ చైర్మన్ యర్రంశెట్టి రామాంజనేయులు, వీరవల్లి సర్పంచ్ పిల్లా అనిత, వైఎస్సార్ సీపీ నాయకుడు కొడెబోయిన బాబి చేతుల మీదగా ట్రోఫీ, జ్ఞాపికలను అందజేశారు. మూడేళ్లుగా కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న యునైటెడ్ ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బొల్లెద్దు భాగ్యరాజు, ఎన్ఆర్ఐ కసుకుర్తి రాజాను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఫిజికల్ డైరెక్టర్ ఆర్.అశోక్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు అమృతపల్లి సూర్యనారాయణ, వైఎస్సార్ సీపీ నేత గూడవల్లి రత్నసుధాకర్ పాల్గొన్నారు.

సాక్షి బిజినెస్
శనివారం
14-1-2023

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▲	303	60,261
నిఫ్టీ ▲	98	17,957

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ఫ్లస్' చూడండి

విదేశీ సూచీలు (శుక్రవారం రాత్రి 11.30 ముగింపు)			
నాస్‌డాక్	10,978	▽	23
డోజోన్స్	34,193	▲	3
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,844	▲	50
డాక్స్	15,087	▲	28
షాంఘై	3,195	▲	31
నికాయ్	26,120	▽	330

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ (రూ.లలో) ముంబై

బంగారం (99.9 స్వచ్ఛత)	56,462	▲	352
బంగారం (99.5 స్వచ్ఛత)	56,236	▲	351
వెండి (కిలో)	68,115	▲	90

ఫారెక్స్ రేట్లు (రూ.లలో)

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ధామస్‌కుక్	79.50	83.18
£	బ్రిటన్ పౌండ్	ధామస్‌కుక్	96.84	101.69
€	యూరో	ధామస్‌కుక్	85.71	90.23
¥	జపాన్ ఎన్ (100)	ధామస్‌కుక్	50.00	76.00
AU$	ఆస్ట్రేలియా డాలర్	ధామస్‌కుక్	54.20	59.09
S$	సింగపూర్ డాలర్	ధామస్‌కుక్	59.21	63.76
SAR	సౌదీ రియాల్	ధామస్‌కుక్	20.69	22.36
UAE D	యూఏఈ దిర్హామ్	ధామస్‌కుక్	21.25	23.04
¥	చైనా యువాన్	ధామస్‌కుక్	10.98	13.01

డిజిటల్ వినియోగానికి ఎదురుదెబ్బ: గూగుల్



న్యూఢిల్లీ: గుత్తాధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందంటూ కాంపిటీషన్ కమిషన్ (సీసీఐ) తమకు జరిమానా విధించడంపై టెక్ దిగ్గజం గూగుల్ స్పందించింది. కనెక్టివిటీకి అడ్డంకులను తొలగించే దిశగా సురక్షితమైన స్మార్ట్‌ఫోన్లను అందుబాటులోకి తేవాల్సిన దశలో ఇలాంటి ఆదేశాలు ఇవ్వడం వల్ల దేశీయంగా డిజిటల్ వినియోగం వేగవంతం కాకుండా విఘాతం కలుగుతుందని వ్యాఖ్యానించింది. గూగుల్ ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టం విషయంలో గుత్తాధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందంటూ రూ. 1,338 కోట్లు, ప్లే స్టోర్‌కి సంబంధించి అనుచిత విధానాలపై మరో రూ. 936 కోట్ల మొత్తాన్ని సీసీఐ జరిమానా విధించిన సంగతి తెలిసిందే.

క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ నుంచి వరి సంరక్షణా పురుగు మందు

హైదరాబాద్: వరి పంట రక్షణ, రైతులకు లాభదాయకత పెంపు లక్ష్యంగా క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ సంస్థ మార్కెట్లోకి సరికొత్త పురుగుమందును ఆవిష్కరించింది. పంట సమయంలో చీడపీడలను నియంత్రించడమే కాకుండా, వరి పంట మొత్తాన్ని సురక్షితంగా ఉంచడానికి, దిగుబడిని పెంచడానికి, నాణ్యమైన ఉత్పత్తికి 'మెంటార్' పేరుతో విడుదలైన ఈ ప్రొడక్ట్ దోహదపడుతుందని ఈ మేరకు వెలువడిన ఒక ప్రకటన వివరించింది. దేశవ్యాప్తంగా వివిధ అగ్రి విశ్వవిద్యాలయాలలో మెంటర్‌ను పరీక్షించడం జరిగిందని ప్రకటన తెలిపింది. వరి పంట విషయంలో చీడపీడలను అరికట్టడంలో ఇది ప్రభావవంతంగా పనిచేస్తున్నట్లు పేర్కొంది.



కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

14-1-2023	
విశాఖ	572-00
చిత్తూరు	568-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	563-00
విజయవాడ	563-00
రిటైల్ ధర (డజను)	84.00
13-1-2023 ఫామ్ ధర...	
హైదరాబాద్	563-00
వరంగల్	565-00
రిటైల్ ధర	6.20

విప్రో లాభం రూ. 3,053 కోట్లు

- క్యూ3 ఫలితాల విడుదల
- ఆదాయం రూ. 23,229 కోట్లు
- 4.3 బిలియన్ డాలర్ల ఆర్డర్లు
- 2,58,744కు మొత్తం సిబ్బంది

న్యూఢిల్లీ: ఐటీ సేవల దిగ్గజం విప్రో లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2022-23) మూడో త్రైమాసిక ఫలితాలు విడుదల చేసింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో నికర లాభం 2.8 శాతం బలపడి రూ. 3,053 కోట్లను తాకింది. గతేడాది(2021-22) ఇదే కాలంలో రూ. 2,969 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 14 శాతం ఎగసి రూ. 23,229 కోట్లకు చేరింది. మార్చితో ముగియనున్న పూర్తి ఏడాదికి ఐటీ సర్వీసుల ఆదాయం 11.5-12 శాతం మధ్య పుంజుకోనున్నట్లు తాజాగా అంచనా(గైడెన్స్) ప్రకటించింది. వాటాదారులకు షేరుకి రూ. 1 చొప్పున మధ్యంతర డివిడెండును ప్రకటించింది. ఈ ఏడాది క్యూ2(జూలై-సెప్టెంబర్)తో పోలిస్తే నికర లాభం 15 శాతం, ఆదాయం 3 శాతం వృద్ధి చూపాయి.



ఫలితాలను ప్రకటిస్తున్న విప్రో సీఈవో, ఎండీ థియరీ డెలాపోర్ట్

డీల్స్ రికార్డ్..

ప్రపంచ అనిశ్చితుల్లోనూ క్యూ3లో రికార్డ్ నెలకొల్పుతూ మొత్తం 4.3 బిలియన్ డాలర్ల విలువైన కాంట్రాక్టులు కుదుర్చుకున్నట్లు విప్రో సీఈవో, ఎండీ థియరీ డెలాపోర్ట్ పేర్కొన్నారు. ఇది 26 శాతం వృద్ధికాగా.. వీటిలో బిలియన్ డాలర్ల విలువకు మించిన భారీ ఆర్డర్లను సైతం పొందినట్లు తెలియజేశారు. క్యూ4(జనవరి-మార్చి)లోనూ ఇదే స్థాయి ఆర్డర్లు పొందే వీలున్నట్లు అంచనా వేశారు. క్లయింట్లతో లోతైన సంబంధాల ద్వారా అత్యధిక స్థాయిలో డీల్స్ కుదుర్చుకోగలుగుతున్నట్లు వివరించారు. ట్రాన్స్‌ఫార్మేషన్ లక్ష్యాలు, వ్యయ క్రమబద్ధీకరణ తదితర అంశాలలో క్లయింట్లకు అందిస్తున్న సమర్థవంత సేవలు ఇందుకు దోహదపడుతున్నట్లు తెలియజేశారు. పూర్తిస్థాయి క్లౌడ్ సర్వీసులు, ఇంజనీరింగ్ సర్వీసులు ఆర్డర్‌బుక్‌కు దన్నుగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇతర హైలైట్స్

- క్యూ2తో పోలిస్తే విప్రో ఉద్యోగుల సంఖ్య నికరంగా 435 తగ్గి 2,58,744ను తాకింది.
- ఉద్యోగ వలసల(అట్రిషన్) రేటు 1.8 శాతం తగ్గి 21.2 శాతానికి చేరింది.
- ఐటీ సర్వీసుల నిర్వహణ మార్జిన్లు 1.2 శాతం బలపడి 16.3 శాతానికి చేరాయి.
- ఐటీ సర్వీసుల ఆదాయం 6.2 శాతం వృద్ధితో 280.35 కోట్ల డాలర్లను తాకింది.
- ఐటీ ప్రొడక్టుల ఆదాయం 2.08 కోట్ల డాలర్లు(రూ. 170 కోట్లు)గా నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో విప్రో షేరు యథాతథంగా రూ. 396 వద్ద ముగిసింది.

3 రోజుల నష్టాలకు చెక్

ముంబై: ద్రవ్యోల్బణ ఆందోళనలు ఉపశమించిన నేపథ్యంలో మూడు రోజుల వరుస నష్టాలకు చెక్ పడింది. మెటల్, ఫైనాన్షియల్స్, ఐటీలో కొనుగోళ్లు దేశీ స్టాక్ మార్కెట్లు జోష్‌నిచ్చాయి. వెరసి సెన్సెక్స్ ట్రిపుల్ సెంచరీ చేసి 60,000 మార్క్‌ను అధిగమించింది. 303 పాయింట్లు జమ చేసుకుని 60,261 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 98 పాయింట్లు ఎగసి 17,957 వద్ద నిలిచింది. ఒక దశలో సెన్సెక్స్ 460 పాయింట్లు జంప్‌చేయగా.. నిఫ్టీ 18,000 స్థాయికి చేరువైంది. అయితే తొలుత మార్కెట్లు నష్టాలతో ప్రారంభమయ్యాయి. తదుపరి ట్రేడర్లు షార్ట్ కవరింగ్ చేపట్టడంతో మిడ్ సెషన్ నుంచీ జోరందుకున్నట్లు విశ్లేషకులు తెలియజేశారు.

కన్జూమర్ డ్యూరబుల్స్ వీక్

ఎన్ఎస్ఈలో ప్రధానంగా మెటల్, బ్యాంకింగ్, ఐటీ, ఆటో రంగాలు 1.3-0.6 శాతం మధ్య పుంజుకోగా... కన్జూమర్ డ్యూరబుల్స్ 1 శాతం నీరసించింది. నిఫ్టీ దిగ్గజాలలో అదానీ ఎంటర్, ఇండస్ఇండ్, ఐషర్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, దివీస్, హీరో మోటో, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్, బీపీసీఎల్, ఐసీఐసీఐ, హెచ్‌యూఎల్, టీసీఎస్, ఎయిర్‌టెల్, మారుతీ, ఎస్‌బీఐ 2-1 శాతం మధ్య బలపడ్డాయి. అయితే టైటన్, ఎస్‌బీఐ లైఫ్, అపోలో హాస్పిటల్స్, నెస్లే, ఎల్అండ్‌టీ 1-0.5 శాతం మధ్య క్షీణించాయి.



స్టాక్ హైలైట్స్

- క్యూ3లో కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ. 716 కోట్ల అమ్మకాలు సాధించినట్లు వెల్లడించడంతో రియల్టీ కంపెనీ కోల్టేపాటిల్ డెవలపర్స్ 16% దూసుకెళ్లింది. రూ. 303 వద్ద ముగిసింది. తొలుత రూ. 312ను సైతం అధిగమించింది.
- చెన్నై మెట్రో రైల్ ప్రాజెక్టు నుంచి తాజాగా రూ. 1,134 కోట్ల విలువైన ఆర్డర్ పొందడంతో రైల్ వికాస్ నిగమ్(ఆర్‌వీఎన్ఎల్) కౌంటర్ 5 శాతం ఎగసి రూ. 80 వద్ద ముగిసింది.
- కొద్ది రోజులుగా ర్యాలీ బాటలో సాగుతున్న ఆర్కియన్ కెమికల్స్ షేరు మరోసారి 8 శాతం జంప్‌చేసి రూ.617 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో రూ.629 వద్ద కొత్త గరిష్టాన్ని తాకింది.

ప్రభుత్వ, ప్రైవేటు రంగం కలసి పనిచేయాలి

- అవకాశాలను సొంతం చేసుకోవాలి
- ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు
- బడ్జెట్‌కు ముందు ఆర్థికవేత్తలతో చర్చలు

న్యూఢిల్లీ: ప్రభుత్వ, ప్రైవేటు రంగం కలసికట్టుగా పనిచేయాలని, అంతర్జాతీయంగా ఉన్న పరిణామాల నేపథ్యంలో తమ పరిధి దాటి విశాల దృక్పథంతో ఆలోచించి అవకాశాలను సొంతం చేసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్‌కు ముందు ప్రముఖ ఆర్థికవేత్తలతో శుక్రవారం ప్రధాని సమావేశమయ్యారు. వారి అభిప్రాయాలు, సూచనలను తెలుసుకున్నారు. డిజిటల్ కార్యకలాపాల విషయంలో, ఫిన్‌టెక్ విస్తరణలో దేశం సాధించిన విజయాన్ని ప్రధాని ఈ సందర్భంగా ప్రశంసించినట్టు అధికారికంగా ఓ ప్రకటన విడుదలైంది. సమ్మిళిత వృద్ధికి ఇది కీలకమని ప్రధాని అభిప్రాయపడ్డారు. భారత్ వృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పేర్కొంటూ, ఉత్పాదకతలో మహిళలను మరింతగా భాగస్వాములను చేయాలని కోరారు. రిస్కులు ఉన్నప్పటికీ అంతర్జాతీయంగా డిజిటైజేషన్, ఇంధనం, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం రంగాల్లో విస్తతమైన అవకాశాలున్నట్టు ప్రధాని పేర్కొన్నారు. ఈ అవకాశాలను సొంతం చేసుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. భారత్ తన వృద్ధిని స్థిరంగా కొనసాగించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ఆర్థికవేత్తలు ఈ సమావేశంలో ప్రధానికి సూచించినట్టు ప్రభుత్వ ప్రకటన తెలిపింది. అంతర్జాతీయంగా ప్రస్తుతం నెలకొన్న సమస్యలు కొనసాగుతాయంటూ, భారత్ మరింత బలమైన వృద్ధిని నమోదు చేసేందుకు చర్యలను ప్రతిపాదించినట్టు పేర్కొంది. ఈ సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెరీ, ఉన్నతాధికారులతోపాటు.. ఆర్థికవేత్తలు శంకర్ ఆచార్య, అశోక్ గులాటీ, షమిక రవి తదితరులు పాల్గొన్నారు.



ఇతర రంగాలకూ పీఎల్ఐ స్కీమ్

- రానున్న సంవత్సరాల్లో వచ్చే చాన్స్
- బడ్జెట్‌లో డిమాండ్ బలోపేతానికి చర్యలు
- పరిశ్రమ వర్గాల ఆశాభావం

న్యూఢిల్లీ: ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం ఎంతో ప్రయోజనకరమని మెజారిటీ వ్యాపారవేత్తలు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో పీఎల్ఐ కింద ఇతర రంగాలకూ ప్రోత్సాహకాలు లభిస్తాయన్న ఆశాభావం వారి నుంచి వ్యక్తమైంది. డిమాండ్ బలోపేతానికి వీలుగా బడ్జెట్‌లో ప్రకటించే చర్యలు అన్ని రంగాల్లో వృద్ధికి ఊతంగా నిలుస్తాయన్న అభిప్రాయం కంపెనీల ప్రతినిధుల్లో వ్యక్తమైంది. మూలధన వ్యయాలపైనా బడ్జెట్ దృష్టి సారిస్తుందని అంచనా వేస్తున్నారు. డెలాయిట్ సర్వే వివిధ రంగాల్లోని పారిశ్రామికవేత్తల అభిప్రాయాలను తెలుసుకుంది. మూలధన వ్యయాలు, మౌలిక సదుపాయాలకు రుణాలను అందించడం వృద్ధికి కీలకమన్న అభిప్రాయం వ్యక్తమైంది. భారత ప్రభుత్వ బాండ్ల ద్వారా నిధులు సమీకరించాలని సర్వేలో 60 శాతం మంది సూచించారు. రానున్న బడ్జెట్ నుంచి పరిశ్రమ ఏమి ఆశిస్తుందో తెలుసుకునే ప్రయత్నం సర్వేలో భాగంగా డెలాయిట్ చేసింది. 10 రంగాల నుంచి 181 మంది ప్రతినిధులు సర్వేలో పాల్గొని అభిప్రాయాలు తెలియజేశారు.



పారిశ్రామికవేత్తల అభిప్రాయాలు

- 70 శాతానికి పైగా పరిశ్రమల ప్రతినిధులు పీఎల్ఐ పథకం తమ రంగం వృద్ధికి మేలు చేస్తుందని చెప్పారు.
- 60% మంది పీఎల్ఐ ప్రోత్సాహకాలను మరిన్ని రంగాలకు ప్రకటిస్తారని ఆశిస్తున్నారు.
- పన్నుల్లో మార్పులు తెస్తే అది పరిశ్రమల వృద్ధికి ప్రయోజనం కలిగిస్తుందన్న అభిప్రాయం వ్యక్తమైంది. రానున్న బడ్జెట్‌లో ఎక్కువ మంది బలంగా దీన్ని కోరుకుంటున్నారు.
- ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు పెట్టుబడుల వృద్ధికి దోహదం చేస్తాయని భావిస్తున్నారు.
- ఎంఎస్ఎంఈలను జీవీసీ కిందకు తీసుకొస్తే పరిశ్రమల వృద్ధి స్థిరత్వానికి సాయపడుతుందని, వాణిజ్య లావాదేవీలు పెరుగుతాయని చెప్పారు.
- 45 శాతం మంది పన్ను బాధ్యతలను ప్రభుత్వం తగ్గిస్తుందని అంచనా వేస్తుంటే, 44 శాతం మంది టీడీఎస్‌కు సంబంధించి స్పష్టత కోరుకుంటున్నారు.
- మూలధన లాభాల పన్ను నిర్మాణాన్ని మరింత సులభతరంగా మార్చాలని పరిశ్రమ కోరుతోంది.
- కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 14 రంగాలకు పీఎల్ఐ కింద రూ. 2 లక్షల కోట్ల ప్రోత్సాహకాలను ప్రకటించింది. తోలు, సైకిల్, టీకాల తయారీ, టెలికం ఉత్పత్తులకు పీఎల్ఐ విస్తరణ ప్రతిపాదన పరిశీలనలో ఉంది.

సాక్షి స్పోర్ట్స్



నేటి నుంచి అండర్-19 మహిళల టి20 ప్రపంచకప్ టోర్నీ

దక్షిణాఫ్రికా వేదికగా నేటి నుంచి అండర్-19 మహిళల టి20 ప్రపంచకప్ జరగనుంది. 16 జట్లు తలపడుతున్న ఈ టోర్నీ ఈనెల 29న జరిగే ఫైనల్‌తో ముగుస్తుంది. గ్రూప్ 'ఎ'లో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక, అమెరికా; గ్రూప్ 'బి'లో ఇంగ్లండ్, పాకిస్తాన్, జింబాబ్వే, రువాండా; గ్రూప్ 'సి'లో ఇండోనేసియా, ఐర్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్; గ్రూప్ 'డి'లో భారత్, దక్షిణాఫ్రికా, స్కాట్లాండ్, యూఏఈ జట్లున్నాయి. నేడు జరిగే తమ తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో భారత్ ఆడుతుంది. భారత జట్టులో హైదరాబాద్ అమ్మాయి గొంగడి త్రిష, వైజాగ్‌కు చెందిన షబ్నమ్ సభ్యులుగా ఉన్నారు.

టెన్నిస్‌కు సానియా గుడ్‌బై

వచ్చే నెలలో రిటైర్ కానున్న భారత స్టార్

మెల్‌బోర్న్: భారత వెటరన్ టెన్నిస్ స్టార్ సానియా మీర్జా ఫిబ్రవరిలో జరిగే దుబాయ్ ఓపెన్ తర్వాత రిటైర్ అవుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆమె ట్విట్టర్‌లో భావోద్వేగపు లేఖను 'లైఫ్ అప్‌డేట్' అనే క్యాప్షన్‌తో పంచుకుంది. మూడు పేజీల ఈ లేఖలో తన 30 ఏళ్ల రాకెట్ పయనాన్ని, చివరి గమ్యాన్ని వివరించింది. 'నా గ్రాండ్‌స్లామ్ ప్రయాణం 2005లో ఆస్ట్రేలియన్ ఓపెన్‌తోనే మొదలైంది. ఇప్పుడు గ్రాండ్‌స్లామ్ ఆట కూడా అక్కడే ముగించేందుకు సరైన వేదిక అనుకుంటున్నా. 18 ఏళ్ల క్రితం ఎక్కడైతే ఆరంభించానో అక్కడే ఆపేయబోతున్నా. ఇక కెరీర్‌లో చివరి టోర్నీ మాత్రం దుబాయ్ ఓపెన్. ఫిబ్రవరిలో ఈ టోర్నీతో సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతాను. ఇన్నేళ్ల పయనంలో ఎన్నో ఆటుపోట్లే కాదు మరెన్నో మధురస్మృతులూ ఉన్నాయి' అని అందులో పేర్కొంది. నాసర్ స్కూల్‌కు చెందిన ఆరేళ్ల బాలిక ఎలా టెన్నిస్ నేర్చుకుంది... తన కలలకు ఎక్కడ బీజం పడింది... అన్నింటికీ మించి దేశానికి ప్రాతినిధ్యం ఎలాంటి స్ఫూర్తినిచ్చిందో ఆ లేఖలో చెప్పుకొచ్చింది. అర్ధ సెంచరీని దాటిన తన గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో గెలిచిన కొన్ని టైటిళ్లు దేవుడిచ్చిన వరమంది. 'నా సుదీర్ఘ కెరీర్‌లో దేశానికి పతకాలు తేవడమే అతిపెద్ద గౌరవంగా భావిస్తాను. పతకం నా మెడలో పడినపుడు జాతీయ పతాకం రెపరెపలాడినపుడు కలిగే ఆనందం అన్నింటికి మించి ఉంటుంది. ఇప్పుడు దీన్ని తలచుకొని రిటైర్మెంట్ సందేశం రాస్తున్నప్పుడు చెరిగిపోని ఆ అనుభూతి నా కళ్లను చెమరుస్తోంది' అని 36 ఏళ్ల సానియా పేర్కొంది.




భారత్ శుభారంభం

నాలుగోసారి ప్రపంచకప్ పురుషుల హాకీ టోర్నీకి ఆతిథ్యమిస్తున్న భారత జట్టు ఆనవాయితీని కొనసాగించింది. స్వదేశంలో జరిగిన గత మూడు ప్రపంచకప్‌లలో భారత జట్టు తాము ఆడిన తొలి మ్యాచ్‌లో విజేతగా నిలిచింది. నాలుగోసారీ ఈ ఫలితంలో మార్పు లేకుండా చూసుకున్న టీమిండియా ఈ మెగా ఈవెంట్‌లో శుభారంభం చేసింది. 48 ఏళ్లుగా ఊరిస్తున్న ప్రపంచకప్ టైటిల్ వేటను విజయంతో మొదలుపెట్టింది.

- తొలి మ్యాచ్‌లో స్పెయిన్‌పై 2-0తో విజయం
- ప్రపంచకప్ హాకీ టోర్నీ

రూర్కెలా (ఒడిశా): సొంతగడ్డపై తమ సత్తా చాటుకుంటూ భారత పురుషుల హాకీ జట్టు ప్రపంచకప్ టోర్నీలో బోణీ కొట్టింది. స్పెయిన్ జట్టుతో శుక్రవారం జరిగిన పూల్ 'డి' తొలి లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత జట్టు 2-0 గోల్స్ తేడాతో గెలుపొందింది. ఆట 12వ నిమిషంలో వైస్ కెప్టెన్ అమిత్ రోహిదాస్... 26వ నిమిషంలో హార్దిక్ సింగ్ ఒక్కో గోల్ సాధించి భారత విజయంలో కీలకపాత్ర పోషించారు. ఆద్యంతం భారత్ ఆధిపత్యం చలాయించిన ఈ మ్యాచ్‌లో టీమిండియాకు ఐదు పెనాల్టీ కార్నర్‌లు రాగా... స్పెయిన్ మూడు పెనాల్టీ కార్నర్‌లు సంపాదించింది. భారత్ ఐదు పెనాల్టీ కార్నర్‌లలో ఒక దానిని సద్వినియోగం చేసుకోగా... స్పెయిన్ మూడింటినీ వృథా చేసుకుంది. ఆదివారం జరిగే తమ తదుపరి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో భారత్ ఆడుతుంది.

స్పెయిన్‌తో మ్యాచ్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యాన్ని కనబరిచింది. అవకాశం దొరికినపుడల్లా భారత ఆటగాళ్లు నీలకంఠ శర్మ, మన్‌దీప్ సింగ్, ఆకాశ్‌దీప్ సింగ్, అభిషేక్ గోల్‌పోస్ట్‌పై దాడులు చేసినా స్పెయిన్ అప్రమత్తంగా ఉంటూ వాటిని నిలువరించింది. లేదంటే భారత్ ఖాతాలో మరిన్ని గోల్స్ చేరేవి. 12వ నిమిషంలో లభించిన రెండో పెనాల్టీ కార్నర్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ డ్రాగ్ ఫ్లిక్ చేయగా... బంతి స్పెయిన్ డిఫెండర్‌కు తగిలి వెనక్కి వచ్చింది. అక్కడే ఉన్న అమిత్ రోహిదాస్ బంతిని లక్ష్యానికి చేర్చడంతో భారత్ ఖాతా తెరిచింది. అనంతరం 26వ నిమిషంలో ఎడమ వైపు నుంచి హార్దిక్ సింగ్ దూసుకొస్తూ అదే జోరులో క్రాస్ షాట్‌తో బంతిని స్పెయిన్ గోల్‌పోస్ట్‌లోనికి పంపించాడు. దాంతో భారత ఆధిక్యం 2-0కు పెరిగింది. మూడో క్వార్టర్‌లో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ స్ట్రోక్‌ను వృథా చేయడం గమనార్హం. తొలి రోజు జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో పూల్ 'ఎ'లో అర్జెంటీనా 1-0తో దక్షిణాఫ్రికాపై... మాజీ చాంపియన్ ఆస్ట్రేలియా 8-0తో ఫ్రాన్స్‌పై గెలుపొందగా... పూల్ 'డి'లోని మరో మ్యాచ్‌లో ఇంగ్లండ్ 5-0తో వేల్స్ జట్టును ఓడించింది.



అమిత్ రోహిదాస్

8 ప్రపంచకప్ టోర్నీలలో తాము ఆడిన తొలి మ్యాచ్ లో భారత్ గెలుపొందడం ఇది ఎనిమిదో సారి. 15వసారి ప్రపంచకప్ జరుగుతుండగా... భారత్ రెండుసార్లు తమ తొలి మ్యాచ్‌లను 'డ్రా' చేసుకొని, ఐదుసార్లు తమ తొలి మ్యాచ్‌లో ఓడిపోయింది.

సెమీస్‌లో సాత్విక్-చిరాగ్ జోడీ



కౌలాలంపూర్: మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి (భారత్) జోడీ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఏడో సీడ్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ ద్వయం 17-21, 22-20, 21-9తో లియు యు చెన్-జువాన్ యి ఒయు (చైనా) జోడీపై విజయం సాధించింది. పురుషుల సింగిల్స్‌లో భారత నంబర్‌వన్ ప్రణయ్ 16-21, 21-19, 12-21తో ప్రపంచ ఏడో ర్యాంకర్ కొడాయ్ నరోకా (జపాన్) చేతిలో ఓడిపోయాడు. ప్రణయ్‌కు 6,875 డాలర్ల (రూ. 5 లక్షల 60 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 6,600 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

ఆంధ్ర జట్టుకు నిరాశ

ఢిల్లీకి తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం

న్యూఢిల్లీ: చివరి వికెట్ తీయడంలో విఫలమైన ఆంధ్ర జట్టు బౌలర్లు ఢిల్లీ జట్టుతో జరిగిన రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నీ గ్రూప్ 'బి' లీగ్ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కోల్పోయారు. మ్యాచ్ 'డ్రా'గా ముగిసినా 29 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించినందుకు ఢిల్లీ జట్టుకు మూడు పాయింట్లు లభించగా... ఆంధ్ర ఖాతాలో ఒక పాయింట్ మాత్రమే చేరింది. ఓవర్‌నైట్ స్కోరు 300/4తో ఆట చివరిరోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఢిల్లీ జట్టు 9 వికెట్లకు 488 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఓవర్‌నైట్ బ్యాటర్లలో ధ్రువ్ షోరే మరో 43 పరుగులు జోడించి వ్యక్తిగత స్కోరు 185 వద్ద అవుటవ్వగా... హిమ్మత్ సింగ్ (104; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ పూర్తి చేసుకున్నాడు. హిమ్మత్ సింగ్ అవుటైనపుడు ఢిల్లీ స్కోరు 423/9. చివరి వికెట్ తీసిఉంటే ఆంధ్ర జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతోపాటు మూడు పాయింట్లు లభించేవి. కానీ ఢిల్లీ బ్యాటర్లు హర్షిత్ రాణా (46 బంతుల్లో 33 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్), దివిజ్ మెహ్రా (38 బంతుల్లో 32 నాటౌట్; 6 ఫోర్లు) మొండి పట్టుదలతో ఆడి చివరి వికెట్‌కు అజేయంగా 65 పరుగులు జోడించారు. ఐదు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న ఆంధ్ర గ్రూప్ 'బి' 13 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది.



హిమ్మత్

భారత టెస్టు జట్టులోకి సూర్యకుమార్

- ఇషాన్ కిషన్‌కు తొలిసారి పిలుపు
- ఆసీస్‌తో తొలి రెండు టెస్టులకు జట్టు ప్రకటన

ముంబై: ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై జరిగే 'బోర్డర్-గావస్కర్ ట్రోఫీ'లోని తొలి రెండు టెస్టుల కోసం 17 మంది సభ్యులతో భారత జట్టును సెలక్టర్లు ప్రకటించారు. టి20లో తన విధ్వంసక ఆటతో చెలరేగుతున్న సూర్యకుమార్ యాదవ్ తొలిసారి టెస్టు టీమ్‌లోకి ఎంపికయ్యాడు. ఇప్పటి వరకు టెస్టుల్లో అవకాశం రాకపోయినా ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లోనూ సూర్యకు మంచి రికార్డే ఉంది. 79 మ్యాచ్‌లలో అతను 44.75 సగటుతో 5549 పరుగులు చేయగా, ఇందులో 14 సెంచరీలు ఉన్నాయి. మరోవైపు కారు ప్రమాదానికి గురైన వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఇప్పట్లో కోలుకునే అవకాశం లేకపోవడంతో ప్రత్యామ్నాయ వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్‌ను ఎంపిక చేశారు. ఆంధ్ర ఆటగాడు కోన శ్రీకర్ (కేఎస్) భరత్ ఇప్పటికే టెస్టు టీమ్‌తో ఉండగా (ఇంకా మ్యాచ్ ఆడలేదు), కిషన్‌కు టెస్టుల్లో ఇదే తొలి అవకాశం. బుమ్రాను ఎంపిక చేయకపోవడంతో అతను పూర్తిగా కోలుకోలేదని తేలింది. గాయం నుంచి కోలుకుంటున్న రవీంద్ర జడేజానూ జట్టులోకి తీసుకున్నా... ఫిట్‌నెస్ నిరూపించుకుంటేనే ఆడతాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య ఫిబ్రవరి 9నుంచి నాగపూర్‌లో తొలి టెస్టు జరుగుతుంది.

టెస్టు జట్టు వివరాలు: రోహిత్ శర్మ (కెప్టెన్), రాహుల్, గిల్, పుజారా, కోహ్లి, శ్రేయస్, కేఎస్ భరత్, ఇషాన్ కిషన్, అశ్విన్, అక్షర్, కుల్దీప్, జడేజా, షమీ, సిరాజ్, ఉమేశ్, ఉనాద్కట్, సూర్యకుమార్.



సూర్య, ఇషాన్

న్యూజిలాండ్‌దే సిరీస్

కరాచీ: పాకిస్తాన్ గడ్డపై మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక వన్డే సిరీస్‌ను న్యూజిలాండ్ జట్టు తొలిసారి సొంతం చేసుకుంది. పాకిస్తాన్‌తో శుక్రవారం జరిగిన చివరిదైన మూడో వన్డేలో న్యూజిలాండ్ రెండు వికెట్ల తేడాతో గెలిచింది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను న్యూజిలాండ్ 2-1తో దక్కించుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 280 పరుగులు చేసింది. ఫఖర్ జమాన్ (101; 10 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీ సాధించాడు. మొహమ్మద్ రిజ్వాన్ (77; 6 ఫోర్లు) అర్ధ సెంచరీ చేశాడు. కివీస్ బౌలర్లలో టిమ్ సౌతీ (3/56) ఆకట్టుకున్నాడు. అనంతరం న్యూజిలాండ్ 48.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 281 పరుగులు చేసి విజయం సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' డెవాన్ కాన్వే (52; 5 ఫోర్లు, 1 సిక్స్), విలియమ్సన్ (53; 2 ఫోర్లు), 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' గ్లెన్ ఫిలిప్స్ (42 బంతుల్లో 63 నాటౌట్; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ సెంచరీలు సాధించి న్యూజిలాండ్ విజయంలో కీలకపాత్ర పోషించారు. పాక్‌తో సిరీస్ ముగించుకున్న న్యూజిలాండ్ ఈనెల 18 నుంచి భారత్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది.

టి20లకు పృథ్వీ షా, వన్డేల్లో భరత్

న్యూజిలాండ్‌తో సిరీస్‌లకు భారత జట్లు

ముంబై: ఏడాదిన్నర క్రితం అంతర్జాతీయ టి20ల్లో తాను ఆడిన ఏకైక టి20లో తొలి బంతికే అవుటైన పృథ్వీ షా భారత జట్టులోకి పునరాగమనం చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం సెలక్టర్లు అతడికి అవకాశం కల్పించారు. ఇది మినహా చెప్పుకోదగ్గ మార్పులేమీ లేకుండా ఇటీవల శ్రీలంకతో టి20 సిరీస్ గెలిచిన జట్టునే ఎంపిక చేశారు. కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా కొనసాగనున్నాడు. ఈ సిరీస్‌లో కూడా రోహిత్, కోహ్లిలను ఎంపిక చేయకపోవడంతో అది 'విశ్రాంతి'నా లేక టి20 భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా వారిని పక్కన పెట్టేశారా అనేదానిపై స్పష్టత లేదు. జనవరి 27, 29, ఫిబ్రవరి 1 తేదీల్లో టి20 మ్యాచ్‌లు జరుగుతాయి. వన్డే జట్టులో ఆంధ్ర వికెట్ కీపర్ కేఎస్ భరత్‌కు తొలిసారి అవకాశం లభించింది. శార్దుల్ ఠాకూర్ పునరాగమనం చేయగా, లెఫ్టార్మ్ స్పిన్నర్ షహబాజ్ అహ్మద్‌కు కూడా చోటు కల్పించారు. వన్డేల్లో మాత్రం రోహిత్, కోహ్లి అందుబాటులో ఉంటారు. వ్యక్తిగత కారణాలతో కేఎల్ రాహుల్, అక్షర్‌లను రెండు జట్లలోనూ ఎంపిక చేయలేదని సెలక్టర్లు వెల్లడించారు. ఈ నెల 18, 21, 24 తేదీల్లో వన్డేలు జరుగుతాయి.

వన్డే జట్టు: రోహిత్ (కెప్టెన్), గిల్, ఇషాన్ కిషన్, కోహ్లి, శ్రేయస్, సూర్యకుమార్, భరత్, హార్దిక్, సుందర్, షహబాజ్, శార్దుల్, చహల్, కుల్దీప్, షమీ, సిరాజ్, ఉమ్రాన్. **టి20 జట్టు:** హార్దిక్ (కెప్టెన్), సూర్యకుమార్, ఇషాన్ కిషన్, రుతురాజ్, గిల్, దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, జితేశ్ శర్మ, సుందర్, కుల్దీప్, చహల్, అర్ష్‌దీప్, ఉమ్రాన్, మావి, పృథ్వీ షా, ముకేశ్ కుమార్.



భరత్